




# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 19 | సంచిక : 86 వెల : 4 మంగళవారం 11 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




**ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్లు**
**నేడు నామినేషన్ల పరిశీలన..**
## 13న ఉపసంహరణ

**హైదరాబాద్/అమరావతి,మార్చి10:** రెండు తెలుగు రాష్ట్రాల్లో మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగ నునాన్నయి. ఈ క్రమంలో ఆయా పార్టీలు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు సోమవారం నామినేషన్లు దాఖలు చేశారు. స్వీకరణకు చివరి తేదీ కావడంతో ఆయా పార్టీ అభ్యర్థులు ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అంద జేశారు. దీంతో నామినేషన్ల పక్రియ పూర్తి అయ్యింది. తెలంగాణలోని 5, ఆంధ్రప్రదేశ్‌లోని 5 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.

# ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమిత నిధులు
## మీడయా చిట్‌చట్‌లో సిఎం రేవంత్ వెల్లడి

**అందుకే కేంద్రం సాయం కోరుతున్నాం**
**మోడీ ఇచ్చిన హామీ మేరకు నిధులు అడుగుతన్నం**
**39సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీ వెళతాం**
**అవసరమైతే ఢిల్లీలో ధర్నాకైనా వెనకాడం**
**మూసీకి నిధులు తెలస్తే కిషన్‌రెడ్డికి సన్మానం**

**హైదరాబాద్,మార్చి10:** ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని.. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన హామీ మేరకే నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు సీఎం చెప్పారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు దిల్లీ పోతాం.. తప్పేంటని సీఎం ప్రశ్నించారు. సందర్భం వస్తే నిధుల విషయంలో దిల్లీలోనైనా ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సీఎల్పీలో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ భయపెడతారనే ప్రభుత్వానికి బిజెపి



కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకరించడంలేదని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. మనోహర్ లాల్ ఖట్టర్ వచ్చేది కూడా కిషన్ రెడ్డికి తెలియదా? అని ప్రశ్నించారు. ఆర్‌ఆర్‌ఆర్ ఇచ్చామని మోదీ అన్నారని, అదే ఇవ్వమంటున్నామని రేవంత్ అన్నారు. 'జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కనిపిస్తోంది..కిషన్ రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడనిధ్వజమెత్తారు. ప్రాజెక్టులు ముం దుకెళ్ల కుండా అడ్డుకుంటోంది బిజెపి ఎంపిలేనని మండిపడ్డారు. మూసీకి నిధులు తెస్తే కిషన్ రెడ్డికి సన్మానం చేస్తానని రేవంత్ సవాల్ చేశారు. అఖిలపక్ష సమావేశానికి పిలిస్తే కిషన్ రెడ్డి రాలేదని ఆరోపించారు. తెలంగాణకు కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకుని వచ్చానని, కులగణన ప్రభావం వల్లే అన్ని పార్టీలు బిసిలకు టికెట్లు ఇచ్చాయన్నారు. మెట్రో తెచ్చానన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డినే నిధులు అడుగుతున్నాం. ఎన్‌హెచ్ భూసేకరణకు అడ్డుపడుతున్నది ఈటల రాజేందర్ కాదా? భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది అని అన్నప్పుడు మాతో కదా చర్చించాలి. కేంద్ర మంత్రులు హైదరాబాద్ వచ్చి సమీక్షలు పెడితే కిషన్ రెడ్డి ఎందుకు రాలేదు. కేసీఆర్ బాధపడుతారని కిషన్‌రెడ్డి రాలేదా? పట్టణాభివృద్ధి శాఖ మంత్రి సమీక్ష పెడితే ఎందుకు రాలేదు? ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన ప్రాజెక్టులు తెలంగాణకు ఎందుకు ఇవ్వలేదు. హైదరాబాద్ అభివృద్ధిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలని మేం భావిస్తున్నాం. రాష్ట్రానికి నిధులు రాకూడదని భారాస చూస్తోంది. రాష్ట్రాభివృద్ధి, కేంద్ర నిధులపై చర్చకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సిద్ధం కావాలి. చర్చకు నేను, భట్టి విక్రమార్క రావడానికి సిద్ధంగా ఉన్నాం. అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం అని అన్నారు.

## ఓటర్ల జాబితాల్లో
**అవతకవకలపై చర్చకు పట్టు**

**-లోక్‌సభలో ప్రస్తావించిన విపక్షనేత రాహుల్**



**న్యూఢిల్లీ,మార్చి10:** ఓటర్ల జాబితాల్లో అవతకవకలపై పార్లమెంట్ ఉభయసభల్లో చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. దేశంలో ఆందోళను జరుగుతున్నాయని, దేశ వ్యాప్తంగా ఆందోళనలు రావడమే కాక, ప్రశ్నలు తలెత్తు తున్నా యని దీనిపై లోక్‌సభలో చర్చలు జరగాలని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహు ల్ గాంధీ డిమాండ్ చేశారు. ఈ జాబితాలపై చర్చలు జరిగాలని ప్రతిపక్షాలు కూడా డిమాండ్ చేస్తున్నాయన్నారు. సోమవారం లోక్‌సభలో జీరో అవర్ సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ' ఓటరు జాబితాలను ప్రభుత్వం తయారు చేయడం లేదన్న మీ వ్యాఖ్యలను మేం అంగీకరిస్తాం.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో
# తీర్పు వాయిదా




**హైదరాబాద్,మార్చి10:** ఫోన్ ట్యాపింగ్ కేసుపై తెలంగాణ హైకోర్టులో విచా రణ జరిగింది. ముందస్తు బెయిల్ కోరుతూ రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును కోర్టు వాయిదా వేసింది. గతంలో చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు అయిన విష యం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌పై పంజా గుట్టలో నమోదైన రెండో ఎఫ్‌ఐఆర్‌పై ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని రాధాకిషన్ రావు వేసిన పిటిషన్‌పైన సుదీర్ఘ వాదనల తర్వాత ఈరోజు వాదనలు ముగిశాయి. తీర్పును న్యాయస్థానం వాయిదా వేసింది. చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాధాకిషన్‌రావుతో పాటు మాజీ మంత్రి హరీష్ రావు సహా పలువురిపై కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ రాధాకిషన్ రావు తన వాదనలు వినిపించారు. కానీ ముందస్తు బెయిల్ ఇవ్వొద్దంటూ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదనలు వినిపించారు. ఈ కేసులో విచారణ జరపాలని, చాలా ఆధారాలను సేకరించాల్సి ఉంటుందని, కీలక అంశాలు వెలుగులోకి రావాలని ఈ క్రమంలో రాధాకిషన్‌కు బెయిల్ ఇవ్వొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తన వాదనలు వినిపించారు.

# అసెంబ్లీ సమావేశాలకు కెసిఆర్ హాజరు
## వెల్లడించిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**గవర్నర్ ప్రసంగం**
**రోజు..బడ్జెట్ రోజు వస్తారు**

**హైదరాబాద్,మార్చి10:** ఈ అసె ంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరవుతారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమా వేశాలు జరుగనున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ ప్రసం గిస్తారు. గవర్నర్ ప్రసంగానికి కెసిఆర్ హాజర వుతారని చెప్పారు. బడ్జెట్ ప్రసంగంలోనూ కేసీఆర్ పాల్గొంటారని వెల్లడించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ఇవాళ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేటీఆర్.. మీడి యాతో చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఎల్లుండి జరగబోయే



అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ హాజర

వుతారని తెలిపారు. తర్వాత కొన్ని కార్యక్రమాలకు కూడా కేసీఆర్ వస్తారని పేర్కొన్నారు. కానీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకపోవడమే మంచిదని ఒక కొడుకుగా తన అభిప్రాయమని చెప్పారు. కేసీఆర్ స్థాయికి కాంగ్రెస్‌లో ఎవరూ సరిపోరని అన్నారు. వాళ్ల పిచ్చి మాటలు, పనికిమాలిన దూషణలు, కారుకూతలు వినడానికి కేసీఆర్ రావద్దనేది కొడుకుగా తన అభిప్రాయమని వివరించారు.బీఆర్ఎస్ సభకు వరంగల్ అనువైన ప్రాంతమని కేటీఆర్ తెలిపారు. అన్ని రకాల రవాణా సదుపాయం ఉందని పేర్కొన్నారు. ప్లీనరీ విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. దీనిపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం తీసుకోవచ్చని స్పష్టం చేశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు సభలు పెడితే ఇబ్బంది అని భావించామని తెలిపారు.

**పాసు పుస్తకాలతో పాత లే ఔట్ల కబ్జా**
## ప్రజావాణికి ఫిర్యాదులు



**హైదరాబాద్ :** హైదరాబాద్ తండ్రులు అమ్మారు.. తనయులు వచ్చి పాసు పుస్తకాలు తమ పేరిట సృష్టించుకుని పాత లే ఔట్లను చెరిపేసి పంట పొలాలుగా సాగు చేసేస్తున్నారని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులం దాయి. సోమ వారం హైడ్రా నిర్వహించిన ప్రజావాణికి మొత్తం 63 ఫిర్యాదులందాయి. ఇందులో పాతలేఔట్ల ఆక్రమణలే ఎక్కువగా ఉన్నాయి. ఇందులో రహ దారులు, పార్కులు కూడా ఉన్నాయని.. వీటిని కాపాడాలని పలువురు ఫిర్యాదు లంద జేశారు. లే ఔట్లలో రహదారులను కబ్జాచేయడం, పార్కు లు కలిపేయడం వంటివి జరుగుతున్నాయని అన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుంది
**: విజయశాంతి**

**హైదరాబాద్,మార్చి10:** కాంగ్రెస్ పార్టీలో ఓ పద్ధతి ఉంటుందని, పనిచేసే వారికి ఎప్పుడో ఒకప్పుడు ఎవరికైనా అవకాశం వస్తుం దని నటి విజయశాంతి అన్నారు. ఒక ఆలోచన.. ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని ఎమ్మెల్సీ అభ్యర్థి విజయశాంతి అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా ప్రభుత్వం నెరవేర్చుతుందని అన్నారు.

## 12 నుంచి అసెంబ్లీ సమావేశాలు
# తొలిరోజు గవర్నర్ ప్రసంగం

**అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి**

**హైదరాబాద్,మార్చి10:** ఈ నెల 12 నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది. 14న హోలీ సెలవు కారణంగా అసెంబ్లీకి కూడా సెలవు. 15న గవర్ర్ ప్రసంగానికి సిఎం రేవంత్ సమాధానం ఇస్తారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న సందర్భంగా రాష్ట్ర శాసన సభ, శాసన మండలి సమావేశాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో



సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో అధికారులతో సమీక్షిస్తూ, గౌరవ శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, లేవనెత్తిన అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచారంతో సమాధానాలు పంపాలని, అసెంబ్లీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. బ్జడెట్ సెషన్‌లో సరైన సమాచారం అందించేందుకు సంబంధిత కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని, శాఖల వారీగా నోడల్ అధికారులను కూడా నియమించుకోవాలని సి.ఎస్ అన్నారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనున్నందున, వివిధ శాఖల వారీగా పూర్తి వివరాలతో అధికారులు సన్నద్ధం కావాలని సి.ఎస్ పేర్కొన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, జయేష్ రంజన్, రవి గుప్తా, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, శైలజా రామయ్యర్, సంజయ్ కుమార్, దాన కిషోర్, శ్రీధర్, ఎస్.ఎ.యం. రిజ్వీ, కార్యదర్శులు యోగితా రాణా, లోకేష్ కుమార్, క్రిస్టినా జెడ్ చోంగ్తు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, రఘునందన్ రావు, అనితా రామచంద్రన్, ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.


# ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీల కోసం నామినేషన్
## బిఆర్ఎస్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన దాసోజ్ శ్రవణ్

**నామినేషన్లు వేసిన విజయశాంతి తదితరులు**
**సిపిఐ నుంచి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు**



**హైదరాబాద్,మార్చి10:** ఎమ్మెల్యేల కోటాలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఆ పార్టీ నేతలు విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొ న్నారు. అట్టహాసంగా నామినేషన్ల కార్యక్రమం సాగింది. వీరికి సిఎం సహా మంత్రులు సంతకాలు చేశారు. మరోవైపు సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామపత్రాలు దాఖలు చేశారు. సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తదితర ప్రము ఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని బట్టి కాంగ్రెస్‌కు 4, భారాసకు ఒకటి దక్కను న్నాయి. తమకు వచ్చే నాలుగులో ఒక సీటును పొత్తు ధర్మం ప్రకారం సీపీఐకి హస్తం పార్టీ కేటాయించింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టు కుని కొత్తగూడెం సీటును కేటాయించింది. అప్పుడు తమకు రెండు అసెంబ్లీ సీట్లు ఇవ్వాలని సీపీఐ పట్టుబట్టింది. కానీ కొత్తగూడెం ఒకటే ఇచ్చి భవిష్యత్తులో ఎమ్మెల్సీ సీటు ఇస్తామని కాంగ్రెస్ సీపీఐకి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సీటును కేటాయించింది. ఇకపోతే బిఆర్ఎస్ నుంచి దాసోజ్ శ్రవణ్ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కెటిఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్ తదితరులు వచ్చారు. మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి తదితరులు కూడా హాజర య్యారు. దాసోజు గతంలో గవర్నర్ కోటాలో నియిమితులయినా గవర్నర్ ఆలస్యంతో ఆగిపోయింది.ఐదుసీట్లకు ఐదుగురే నామినేషన్లు వేయడంతో ఏకగ్రీవం కానున్నాయి. ఎన్నికలు నిర్వ హించే అవకాశం రాకపోవచ్చు. ఇదిలావుంటే అసెంబ్లీలో ప్రస్తు తమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది.

**పీజీ మెడికల్ రిజర్వేషన్లపై దాఖలైన**
## పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు



**హైదరాబాద్,మార్చి10:** మెడికల్ విద్యకు సంబంధించి పోస్టు గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సుల్లో ప్రవేశాల కోసం తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తెలంగాణ మెడికల్ కాలేజెస్ (అడ్మిషన్ ఇన్‌టు పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులు) రూల్స్ 2017లోని కొన్ని నిబంధనలను సవాల్‌చేస్తూ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వి ఈశ్వరయ్య దాఖలుచేసిన పిల్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ పిల్‌ను విచారించిన జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మసీహ్‌లతోకూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా ధర్మాసనం వ్యాఖ్యానిస్తూ.. 'పిటిషనర్ ఉద్దేశం మంచిదే అనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొంది. అయితే కోర్టు నిర్ణయాలతో తీవ్రంగా ప్రభావితమయ్యే ఇతర అభ్యర్థుల వాదనలు వినకుండా ఇలాంటి విషయాలపై నిర్ణయం తీసుకోలేమని స్పష్టం చేసింది. ఆల్ ఇండియా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్ అధ్యక్షుడి హోదాలో జస్టిస్ ఈశ్వరయ్య ఈ పిల్ వేసినట్లు సమాచారం. పీజీ మెడికల్ అడ్మిషన్లలో మెరిట్ ఆధారంగా సీట్లు పొందిన రిజర్వ్‌డ్ కేటగిరీ అభ్యర్థులను ఓపెన్ కేటగిరీలో సీట్లు పొందడానికి అనుమతించకుండా రిజర్వ్‌డ్ కేటగిరీలో ఎంచుకోవాలని నిబంధన విధించారు.

# ప్రజావాణితో సమస్యలు పరిష్కారం

**రాజన్న సిరిసిల్ల జిల్లాకలెక్టర్ సందీప్ కుమార్ ఝా మొత్తం 153 దరఖాస్తుల స్వీకరణ**

**వేములవాడ** ప్రజావాణిలో వచ్చే సమస్యలు పరిష్కరిస్తున్నామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి కలెక్టర్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. పెండింగ్లో పెట్టవద్దని స్పష్టం చేశారు. మొత్తం 153 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 62, సిరిసిల్ల మున్సిపల్ 22, సెస్ 3, ఉపాధి కల్పన శాఖకు 11, మైన్స్ 5, జిల్లా వైద్యాధికారి 3, వ్యవసాయ శాఖకు 2, ఎల్ డీ ఎం 1, ఈఓ వేములవాడ 1, జిల్లా పౌర సరఫరాల అధికారి 2, జిల్లా సంక్షేమ అధికారి కి 8, డీపీఆర్ఈ 2, ఎస్డిసీ 3, విద్యా శాఖకు 5, ఎంపీడీవో గంభీ రావు పేటకు 3, ఎల్లారెడ్డిపేట, కోనరావుపేట, చందుర్తికి 2,, ఎస్ సీ కార్పొరేషన్ కు 3, మున్సిపల్ కమిషనర్ వేములవాడ 2, ఎంపీడీవో వేములవాడ రూరల్, బోయినపల్లి, తంగల్ల పల్లి, ముస్తాబాద్ కు 1, ఎస్పీ ఆఫీస్, సీ పీ ఓ,



హాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్, నీటి పారుదల శాఖకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ప్రజావాణిలో సిరిసిల్ల ఇన్చార్జి ఆర్డీవో రాధా భాయ్, డీఆర్డీ ఓ శేషాద్రి, వివిధ శాఖల జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్

**వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీ అధికారిగా షర్ఫుద్దీన్ ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు జిల్లా పంచాయతీ అధికా రులను బదిలీ, అలాగే డివిజనల్ పంచాయతీ అధికా రులకు జిల్లా పంచాయతీ అధికారిగా తిరిగి నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో హన్మకొండ జిల్లా పర కాల డివిజనల్ పంచాయతీ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న షర్ఫుద్దీన్ రాజన్న సిరిసిల్ల జిల్లా పంచాయతీఅధికారిగా తిరిగి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌సందీప్‌కుమార్‌ఝానుకలిసివిధుల్లో చేరారు.



# 33 జిల్లాల్లో భారీ రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను ఆవిష్కరించిన శాతవాహన యూనివర్సిటీ విసి ఉమేష్ కుమార్.

**కరీంనగర్** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు , యువ వీరకిశోరాల బలిదాన దినోత్సవం సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిఫా ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈనెల 16 నుండి 23వ తేదీ వరకు చేపట్టనున్న రక్తదాన శిబిరాల నిర్వహణ పోస్టర్ ను సోమవారం రోజున శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఆనాడు దేశం కోసం, బ్రిటిష్ పాలన కబంధహస్తాల నుండి దేశాన్ని రక్షించుకోవడానికి ప్రాణాలర్పించి , త్యాగధనులైన ఎందరో మహానుభావులు ఉన్నారని , వారు దేశం కోసం చేసిన త్యాగాలు మరవలేవన్నారు. వారి స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అలాగే దేశ సమైక్యత , సమగ్రతను కాపాడుతూ సాంస్కృతి క సాంప్రదాయాలను రక్షించుకోవాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. నిఫా అధ్యక్ష, కార్యదర్శులు కే యాదవ రాజు, కోలగని శ్రీనివాస్ లు స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ , రాజ్ గురు , సుఖ దేవ్ ల 94వ వర్ధంతినిపురస్కరించుకొని అంతర్జాతీయ స్థాయిలో 20 దేశాలలో , భారతదేశంలో 28 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు,800 జిల్లాలలో మార్చి 16 నుండి 23



వరకు అంతర్జాతీయ రక్తదాన శిబిరాల నిర్వాహనకు ఏర్పాట్లుజరుగుతున్నాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ యూత్ ప్రాజెక్ట్ , నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్ అండ్ ఆక్టివిటీస్ ,వివిధ కళాశాలల జాతీయ సేవా పథక బాధ్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్స్, వివిధ స్వచ్ఛంద సంఘాలు, యువజన సంఘాల సహకారంతో 150 రక్తదాన శిబిరాలను తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలలో భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ జె రవికుమార్, ఓ ఎస్ డి . డి ఆర్ హరికాంత్ , ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ గోపికృష్ణ, నిఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మూలన పడిన చెత్త బండిలు

**ముగిసిన మున్సిపల్ పాలన కార్యవర్గం పట్టించుకోని అధికార యంత్రాంగం.**

**వేములవాడ :**
వేములవాడ మున్సిపల్ స్వచ్ఛభారత్ లో ఏర్పాటు చేసిన చెత్త బండి లు ప్రస్తుతం మూల న పడింది. వేములవాడ పట్టణాన్ని శుభ్రపం చేందుకు చెత్త బండిలను తెప్పించి డ్రైవర్లను నియమించి పారిశుధ్యం కార్మికులతో ప్రతిని త్యం శుభ్రపరిచారు. వేములవాడ మున్సిపల్ పాలన వర్గం పదవీకాలం మున్సిపల్ అధికార యంత్రాంగం పారిశుధ్యం పనులను బాధ్యత వహిస్తుంది.వేములవాడ టౌన్ మున్సిపల్ చెత్త బండి లను నడుపడానికే కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ లో 2020 లో 15 మంది డ్రైవర్లను నియమించారు.ఈ చెత్తబండ్లు మా త్రమే నడపాలి. కానీ ఆ చెత్తబండ్లు నంది కమాన్ మారుతీ షోరూంలో నాలుగు చెత్త బండ్లు చెడిపోయి రిపేర్ లో ఉన్నాయి. అలాగే మున్సిపల్ కార్యాలయంలో ఇంకో మూడు చెత్త బండ్లు టైర్లు కూడా లేక బాడీ పార్ట్స్ లేక





మొత్తం చెడిపోయి ఇనుప సామాన్లకు అమ్మే పరిస్థితిలో ఉన్నాయి. ప్రభుత్వ నిధులను వృధా చేయకుండా ప్రజలకు ఉపయోగించేలా చూడాలని కోరుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చెడిపోయి మూలన పడిన చెత్త బండిలను నడిపించేలా చర్యలు చేపట్టాలని పట్టణవాసులు కోరుతున్నారు

# రాజన్న సేవలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**వేములవాడ :**
వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని సోమవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి దర్శనం తర్వాత అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేను ఆలయ అధికారులు అర్చకులు ఘన స్వాగతం పలికారు.అందర్నీ చల్లంగా చూడు స్వామి అంటూ స్వామివారిని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వెంట ఫోటోకాల్ ఏఈఓ జి అశోక్,




ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ లు ఉన్నారు

# పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు

**జిల్లా ఎస్పీ శ్రీ కంచి శ్రీనివాస రావు .**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 106 ఫిర్యాదులు అందాయి.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి ఫిర్యాదుదారుని సమస్య పట్ల శ్రద్ధ వహించి, నిర్ణీత గడువులోగా సదరు ఫిర్యాదులను పరిష్కరించడానికి కృషి చేయాలని శ్రీ ఎస్పీ గారు సూచించారు.బెల్లంకొండ మండలం గంగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన ఆసుల జగన్ అను అతనికి 3 1/2 సంవత్సరాల క్రితం విజయవాడ నందు కడప జిల్లాకు చెందిన జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను పరిచయమైనట్లు, జబ్బిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అను అతను సెక్రెటెరియట్ నందు ఉద్యోగం చేస్తున్నట్లు చెప్పగా ఫిర్యాదు అయిన ఆసుల జగన్ తన అన్న కొడుకు అయిన ఆసుల నాగరాజు అను అతను చదువుకుని ఖాళీగా ఉన్నట్లు, ఏదైనా ఉద్యోగం ఇప్పించమని అడగగా ప్రభాకర్ రెడ్డి ఉద్యోగం ఇప్పించాలంటే ఐదు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెప్పగా ఫిర్యాదు అయిన జగన్ 16.07.2021 వ తేదీన సత్తెనపల్లి యాక్సిస్ బ్యాంకు నుండి 2,50,000/-రూపాయలు ప్రభాకర్ రెడ్డి కి ట్రాన్స్ఫర్ చేసినట్లు, ఆ తరువాత ప్రభాకర్ రెడ్డిని ఎన్నిసార్లు ఉద్యోగం గురించి అడగగా అదిగో ఇదిగో అని ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు అడిగితే చంపుతానని బెదిరిస్తున్నందుకు గాను తగిన న్యాయం కొరకు శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. నరసరావుపేట ఎల్ టి నగర్ నందు నివాసం ఉంటున్న కాటు మాల సంగీతరావు అను అతను చిలకలూరిపేట రోడ్డు ఓవర్ బ్రిడ్జి పక్కన గల లూథరన్ హై స్కూల్ మెయిన్ గేటు పక్కన స్థలమును కొనుగోలు చేసినట్లు, ఆ సమయంలో విక్రయించిన లూథరన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ 14 మంది సంతకాలు చేసి పాస్టర్ గారు స్టాంపు వేసి సంతకం చేసి సదరు స్థలమును ఫిర్యాదుకు స్వాధీన పరిచినట్లు, అయితే నాకు విక్రయించిన స్థలమునందు కొండమూడి ప్రీతి కుమార్ మరియు రత్నకుమార్ అనువారు అక్రమంగా గోడలు కడుతుండగా ది.06.03.2025 వ తేదీ సాయంత్రం ఆరు గంటల సమయంలో ఈ స్థలం వద్దకు వెళ్లగా ఫిర్యాదుని పెట్టి కొట్టినట్లు మరియు ఒరిజినల్ డాక్యుమెంట్ వారికే అప్పగించమని బెదిరిస్తున్నందుకుగాను తమ న్యాయం కొరకు శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది.నరసరావుపేట పోస్టల్ కాలనీకి చెందిన తుమ్మా రామాంజనేయులు అనువారు తన చిన్ననాటి స్నేహితుడు అయిన తన్నీరు రవికుమార్ కు వ్యాపారం నిమిత్తం ఫిర్యాదు ద్వారా మిత్రుల వద్ద నుండి మొత్తంగా 1,25,00,000/-రూపాయలు తీసుకుని నాలుగు సంవత్సరాలుగా డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నట్లు



డబ్బులు అడిగినప్పటి నుండి రవికుమార్ తన భార్య చేత కేసు పెట్టిస్తానని మరియు ఐపి దాఖలు చేస్తానని బెదిరిస్తున్నందుకు గాను తగు న్యాయం కొరకు శ్రీ ఎస్పీ గారిని కలిసి ఇవ్వడం జరిగింది. చిలకలూరిపేట గ్రామ నివాసి అయిన కీర్తి లక్ష్మణ కు చిలకలూరిపేట గడియార స్తంభం సెంటర్ నందు గల షాపును చుండూరు నరేంద్ర అను వ్యక్తికి నెలకు 19 వేల రూపాయల చొప్పున అద్దెకు ఇవ్వగా ది.07.07.2024 వ తేదీ నుండి అద్దె చెల్లించకుండా షాపు తెరవకుండా, కనబడకుండా వెళ్ళిపోయినట్లు అనేక సార్లు ఫోన్ చేసిననూ ఫోన్ లో ఫిర్యాదుని అసభ్యకరంగా బూతులు తిడుతూ షాపు ఖాళీ చేయను, నీకు దిక్కున చోట చెప్పుకో అని బెదిరిస్తున్నట్లు, తనకు తెలియకుండా షాపు తాళాలు తీస్తే షాపులోని సామాను పోయాయని ఫిర్యాదు మీద కేసు పెడతానని బెదిరిస్తున్నందుకు గాను ఈరోజు శ్రీ ఎస్పీ గారిని కలిసి అర్జీ ఇవ్వడం జరిగింది.అచ్చంపేట గ్రామానికి చెందిన వలేరు హనుమా అను అతని వద్దనుండి విజయవాడకు చెందిన నాగరాజు మరియు అతని దగ్గర పని చేసే లతా అనువారు ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి ఫిర్యాదు వద్ద నుండి అక్షరాల రెండున్నర లక్షల రూపాయలు తీసుకొని మోసం చేసినటువంటి డబ్బులు అడుగుతుంటే ఎటువంటి రెస్పాన్స్ లేకుండా రెండు నెలలో ఇస్తామని మభ్యపెడుతున్నందుకు గాను శ్రీ ఎస్పి గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. గురజాల మండలం పల్లెగుంత గ్రామానికి చెందిన నార్ల ఆదిలక్ష్మి రెండవ కుమారుడు అయిన నార్ల లక్ష్మణరావు 10 లక్షల రూపాయలు పోటు రామ్మూర్తి వద్ద అప్పుగా తీసుకొని అప్పు చెల్లించినందుకుగాను ఫిర్యాదు ఇంటిని మరియు భూమిని ఆక్రమించుకున్నట్లు తన జీవిత ఆధారమైన భూమిని వారి వద్ద నుండి తిరిగి ఇప్పించవలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. సత్తెనపల్లి పట్టణం వెంగల్ రెడ్డి నగర్ కు చెందిన జడ సురేష్ అను అతను బజాజ్ ఫైనాన్స్ నందు పర్సనల్ లోను 90, 046/- రూపాయలు తీసుకున్నట్లు దానికిగాను వారికి 1,13,132/-రూపాయలు చెల్లించిన తర్వాత ఐదు లక్షల లోన్ ఇప్పించుట కొరకు 30 వేల రూపాయలు వెంకటేశ్వర్లు అదనంగా అడుగగా ఫిర్యాదు ఆ డబ్బులు ఇవ్వకపోవడంతో బాధలోనూ రద్దు చేయకుండా ఇంకా రెండు లక్షల రూపాయలు చెల్లించాలని బెదిరిస్తున్నందుకుగాను సదరు బజాజ్ ఫైనాన్స్ కంపెనీ వెంకటేశ్వర్లు మీద తగు చర్య తీసుకుని వలసిందిగా శ్రీ ఎస్పీ గారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన వారి ఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.

# భక్తులతో పోటెత్తిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం



**వేములవాడ :**
దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం సోమవారం భక్తులతో క్యూలైన్లు పోటె త్తాయి. వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన భక్తులు తొలుత ధర్మ గుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం ధర్మద ర్శనం, ప్రత్యేక దర్శనం, కోడెమొక్కు క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం శ్రీస్వామి, అమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా ఆదివారం సాయంత్రం వరకు అధిక సంఖ్యలో భక్తులు వేములవాడకు చేరుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సోమవారం సోమవారం సాయంత్రం వరకు 50351 మంది భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆదే అధికారులు తగు ఏర్పాట్లు చేశారు

# వేములవాడ తిప్పాపూర్ బ్రిడ్జి పై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**వేములవాడ :**
మద్యం సేవించి వాహనాలు నడపరాదని వేములవాడ పట్టణ ప్రొహిబిషనరీ ఎస్సై వినీత రెడ్డి అన్నారు. సోమవారం తిప్పాపూర్ బ్రిడ్జిపై ట్రాఫిక్ పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. రోడ్డుపై వచ్చిపోయే వాహనాల డ్రైవర్లకు బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీలు నిర్వహించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అలా చేస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయిన, వాహన అనుమతి పత్రాలు లేకపోయినా, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# పోసాని కృష్ణమురళి కి బెయిల్ మంజూరు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
సినీ నటుడు,నిర్మాత పోసాని కృష్ణమురళి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో పల్నాడు జిల్లా టిడిపి నేత కొట్టా కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నరసరావుపేట 2వ పట్టణ పోలీసులు కేసు నమోదుచేసి కోర్టు కు హాజరు పరచిన విషయం అందరికీ తెలిసిందే.వైసీపీ లీగల్ టీమ్



న్యాయవాది రాప్రోలు శ్రీనివాసరావు పోసాని తరపునజిల్లా టిడిపి నేత కొట్టా కిరణ్ పట్టణ పోలీసులు కేసు నమోదుచేసి వాదనలు విని పించగా ఈ రోజు నరస రావుపేట కోర్టు మేజిస్ట్రేట్ వారు బెయిల్ మంజూరు చేశారు.

# జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో

### సీనియర్ జర్నలిస్టు బందెల రాజశేఖర్ కు ఆర్థిక సహాయం అందజేత

**పెద్దపల్లి జిల్లా** అధికారుల సంఘం ఆధ్వర్యంలో ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్ట్ బందెల రాజశేఖర్ ను సోమవారం తన స్వగ్రామమైన కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్న రాత్ పల్లి గ్రామంలో పరామర్శించారు. రాజశేఖర్ జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తన కుడికాలు కోల్పోవడం జరిగింది. జిల్లా అధికారులు రాజశేఖర్ ప్రమాదం గురించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. రాజశేఖర్ కుటుంబానికి ఆర్థికంగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. జిల్లా అధికారులు రాజశేఖర్ ప్రమాదం గురించి, ఆరోగ్య పరిస్థితి గురించి మనో ధైర్యాన్ని కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా రూ. 50వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు, జిల్లా మార్కెటింగ్ అధికారి పడిగల ప్రవీణ్ రెడ్డి, పెద్దపల్లి జిల్లా వ్యవసాయ అధికారి



దోమ ఆదిరెడ్డి లు అందజేశారు.

# బొల్లాపల్లి మండలంలో సివిల్ సప్లై అధికారులు విస్తృత తనిఖీలు

### డిప్యూటీ తాసిల్దార్ మురళి ఆకస్మిక తనిఖీలు

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలోని బోల్లపల్లి మండలం పలు గ్రామాల్లో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ మురళి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినుకొండ నియోజకవర్గం లో కొందరు రేషన్ డీలర్లు బియ్యం బదులు డబ్బులు ఇస్తున్నారని కార్డు దారుల ఫిర్యాదు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రెండు రోజులుగా సివిల్ సప్లై అధికారులు ఈపూరు , బొల్లాపల్లి మండలాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. బియ్యం వ్యత్యాసాలను గుర్తించి 6 ఏ కేసులో నమోదు చేస్తున్నారు.ఈపూరు, బొల్లాపల్లి మండలాల్లో ఎవరైనా రేషన్ షాప్ దగ్గరికి వెళ్లి రేషన్ తీసుకుంటున్న సమయంలో ఎవరైనా బియ్యము ఇవ్వము డబ్బులు ఇస్తున్నాము. అని అంటే ఉన్నత అధికారులకు సమాచారం



ఇవ్వాలని సివిల్ సప్లై అధికారి తాసిల్దార్ మురళి మీడియాకు వివరించారు. ఎవరైనా పేదలకు అందవలసిన బియ్యాన్ని డీలర్ లు డబ్బులు ఇచ్చినట్టు తెలిస్తే వారి మీద సిక్స్ ఏ కేసులు కూడా నమోదు చేస్తామని వారు అన్నారు. బోల్లపల్లి ఈపూరు మండలాల్లో పేదలకు అందవలసిన రేషన్ బియ్యాన్ని అందించకుండా డబ్బులకి కొనుగోలు చేస్తే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని మొదటిగా ఉన్నతాధికారులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన తెలియపరిచారు. బియ్యం బదులు డబ్బులు ఇస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే రెండు రోజుల నుంచి సివిల్ సప్లై అధికారులు రెండు మండలాలలో విస్తృతంగా పర్యటిస్తున్నారని వారి సందర్భంగా అన్నారు.

# జాతియ్య కరాటే పోటీలలో అర్మాన్ ఖాన్ గ్రాండ్ షాంపెన్

**పెద్దపెల్లి** తేది మార్చి 9.తొమ్మి థి ఆదివారం రోజు నా పెద్దపెల్లి. బీ.న్.గడాన్స్ లో జరిగిన జాతియ్య స్టేయి కరాటే పోటీల లో వివి దా జిల్లాల నుండి 800 వందల మంది పాలు గొనగ కరీంనగర్ జిల్లాకు చందినా ఇంటర్నేషనల్ గొజిరాయ కరాటే లో శిక్షణ పొందుచున్నా అర్మాన్ ఖాన్ సత్తా చటి బంగారు పతకం థో పటు గ్రాండ్ ఛాంపియన్‌షిప్ సాదించారు అని ఇంటర్నేషనల్ గొజిరాయి కరాటే అకాడమీ చిఫ్ ఇన్‌స్ట్రెక్ టెర్ అన్వర్ ఖాన్ ఒక ప్రకటనలో తెల్పియారు. ఆల్ కాలర్స్ బెల్ట్ అండార్ 19. లో.అర్మాన్ ఖాన్ నాల్గో. సారి గ్రాండ్ ఛాంపియన్ గా నిలచాడో అని



అన్నారు.. టోర్నమెంట్ అర్గనైసర్ యాదగిరి సంతోష్ సదానందం మూర్తి చేతుల మీదగా అందుకొన్నట్లు చెప్పారు . అర్మాన్ ఖాన్ ను మాస్టర్ అక్బర్ ఖాన్ ఫహ్మిదా ఖాతూన్ కోటేశ్వర్ . జవేరియా పి జయందర్ సమీనా తదితరులు అభినందించారు.

# యువత పోరు విజయవంతం చేయండి: వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు.

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు విద్యా వ్యవస్థకు, అలాగే యువతకు ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి ఇవ్వడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందిందని వారు తెలిపారు.బొల్లా బ్రహ్మనాయుడు రీయింబర్స్ మీడియాతో మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన కింద రూ. 3,900 కోట్లు వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తుంది ఇంతవరకు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోవడం కారణంగా. ఫీజు రీయింబర్స్ మెంట్ రాకపోడంతో విద్యార్థులు చదువులు కొనసాగించలేక, పనులకు వెళ్తున్నారు, కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అన్యాయం చేస్తుంటే దీన్ని వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏ మాత్రం సహించబోదు, పోరాడుతుందని తెలిపారు



.విద్యార్థుల పక్షాన అండగా నిలుస్తూ చంద్రబాబు సర్కార్ పై నిరసనగా " మర్చి 12 " విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి జిల్లా వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుండి కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి పల్నాడు జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రతి విద్యార్థి మరియు విద్యార్థి తల్లిదండ్రులు మరియు వైయస్ ఆర్ సీపీ నాయకులు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

# మహిళ లోకానికి దిక్సూచిసావిత్రిబాయి పూలే: నీలం మధు ముదిరాజ్

### సావిత్రిబాయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన నీలం

**పటాన్ చేరు :** విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి మహిళల్లో చైతన్యం తీసుకుని వచ్చి చదువుకునేలాగా ప్రోత్సహించిన సావిత్రిబాయి పూలే మహిళా లోకానికి దిక్సూచి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా చిట్కుల్ లోని ఎంఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల హక్కుల సాధనలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. మహిళలు చదువుకోవాలని వారికి చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళల




ఆర్థికాభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ మహనీయురాలు చేసిన కృషి తోనే సాధ్యమైందన్నారు.ఆ మహనీయురాలి జయంతిని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజాప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాల నందు పి యం ఎస్ యం ఏ కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**
పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతినెల పి యం యస్ యం ఏ.కార్యక్రమానికి వచ్చే గర్భిణీ స్త్రీలకు అన్నప్రసాద భోజనాల పంపిణీకి దాతలగా ఆశ%శీ% నరసింహారెడ్డి ధర్మపత్ని లీలావతి, జడ్డు లక్ష్మారెడ్డి ధర్మపత్ని పద్మ, భవిరిశెట్టి రామారావు ధర్మపత్ని సీతామహాలక్ష్మి సహకారం అందించడం జరిగినది. అన్న ప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ ఎం .రమ్య, డాక్టర్ కె. లక్ష్మీ మౌనిక వీరి చేతులు మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిహెచ్ఓ. కే. మల్లయ్య, హెచ్ వి వెంకటమణి, హెల్త్ అసిస్టెంట్. ఎం. లాలు నాయక్, ఏ ఎన్ ఎస్,



ఎం.ఎల్ హెచ్ పి ఎస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు, అన్నప్రసాద నారాయణ సేవా కార్యక్రమంలో చిన్ని లక్ష్మి, కందుకూరి దేవి, బొగ్గారపు పార్వతి, చిన్ని అనంతలక్ష్మి, భవనారి అనంతలక్ష్మి, గుండా ప్రసన్న, పల్లా పద్మ, భాను తేజ, గుండా గురువర్ధని తదితరులు పాల్గొన్నారు

# శ్రీచైతన్యలో ఐటీ అధికారుల సోదాలు..?

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో ప్రసిద్ధి చెందిన విద్యా సంస్థ శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యాలయాల్లో ఆదాయం పన్నుశాఖ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. విద్యా సంస్థలకు వస్తున్న ఆదాయం, ఆ ఆదాయంపై చెల్లిస్తున్న పన్నులు, విద్యా సంస్థల



నిర్వహణకు వ్యయంపై ఆరా తీస్తున్నట్లు సమాచారం. శ్రీ చైతన్య విద్యా సంస్థల యాజమాన్యం భారీగా పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆదాయం పన్నుశాఖ పరిశీలనలో తేలింది. దీంతో హైదరాబాద్, విజయవాడ సహా రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో గల శ్రీచైతన్య విద్యా సంస్థల కార్యాలయాల్లో సోమవారం ఉదయం నుంచి తనిఖీలు చేస్తున్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల శ్రీ చైతన్య విద్యా సంస్థల కార్పొరేట్ కార్యాలయం సహా అన్ని కళాశాలల్లోనూ తనిఖీలు కొనసాగుతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో ప్రప్రథమంగా చొప్పదండి సొసైటీలో జనరిక్ మందుల దుకాణం ప్రారంభం






### సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి

**చొప్పదండి :** 70% చౌక ధరతో అన్ని రకాల మెడిసిన్స్ లభిస్తాయి.ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలి సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి జనరిక్ మందుల షాపు ఏర్పాటుకు తోడ్పాటు అందించిన ఎంపీటీసీ సింగిరెడ్డి కృష్ణారెడ్డిని సొసైటీ పాలక వర్గం సత్కరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్ట మొదటి సారిగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో నడిచే జనరిక్ మెడికల్ షాపు ను సోమవారం రోజున చొప్పదండి సొసైటీ అధ్యక్షులు వెలమ మల్లారెడ్డి ప్రారంభించారు. చొప్పదండి పరిసర ప్రజలకు అత్యంత తక్కువ ధరకు నాణ్యమైన ఔషధాలు అందించడానికి లాభాపేక్ష లేకుండా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కట్టుబడి ఉందని, కేవలం చొప్పదండి మండలం వారే కాక చుట్టుపక్కల ఉన్న ప్రజలందరూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రోడ్డులో ఉన్న సంగం మెడికల్ షాపును వినియోగించుకొని , తక్కువ ధరకు మెడిసిన్స్ పొందవచ్చని వెల్మ మల్లారెడ్డి అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం గా ఉన్న చొప్పదండి వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాలలో మొట్టమొదటిగా తమ పాలకవర్గం ఆధ్వర్యంలో చవక ధరల నాణ్యమైన మందుల దుకాణం ప్రారంభించడం ఆన ందకరంగా ఉందని, ఇందుకు అనుమతులు రావడా నికి అన్ని విధాలుగా సహక ారించి సమన్వయం చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి చొప్పదండి మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు, బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డికి ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కేంద్ర మోడీ ప్రభుత్వ జనరిక్ మెడికల్ షాపును మొట్ట మొదటి సారిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రారంభించిన చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, వైస్ చైర్మన్ ముద్దం మహేష్ గౌడ్ , సింగిల్ విండో డైరెక్టర్ లందరికీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి నాయకులు, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం భూంరెడ్డి, గుంటి మల్లయ్య, క్యాతం పురుషోత్తం. మాజీ జడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాజీ ఎంపీటీసీ లు బత్తుల లక్ష్మీనారాయణ, తోట కోటేశ్,మాజీ సర్పంచ్ లు వెల్మ నాగిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రమణారెడ్డి, అర్నకొండ సింగిల్ విండో చైర్మన్ మినుపాల తిరుపతి రావు, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి, కోస్న తిరుపతి రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి,నాంపల్లి మల్లయ్య, దుర్గం పద్మ, మంగళారపు మల్లారెడ్డి, సత్తూ నర్సయ్య, లంబు రాజిరెడ్డి, రెవెల్లి బాలయ్య,మాజీ కౌన్సిలర్ లు, దండే కృష్ణ, మాడూరి శ్రీనివాస్ నలు మాచు రామకృష్ణ, రైతులు గుర్రం నంది రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, రాములు మల్లయ్య ,శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు. జనరిక్ మెడికల్ షాపు ప్రారంభానికి తోడ్పడ్డ మండల మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి న చొప్పదండి సొసైటీ చైర్మన్, పాలక వర్గం సత్కరించింది. చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటులో తోడ్పాటు అందించిన బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, చొప్పదండి మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ని సొసైటీ చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించి, శా లువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియ చేశారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గ్రామ సచివాలయ పరిధిలో సమస్యలకు పరిష్కారం

**మండల గ్రీవెన్స్ లో అర్జీదారుడు కి రసీదు అందచేసిన తహ సిల్దార్**



**నన్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** కారంపూడి ప్రజా సమస్యలను గ్రామ సచివాలయ పరిధిలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక తహసిల్దార్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను గ్రామ సచివాలయ పరిధిలోనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తహసిల్దార్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. అదేవిధంగా మండల గ్రీవెన్స్ లో అందజేసిన అర్జీలకు రసీదులను కూడా ఇస్తున్నామని తహసిల్దార్ తెలిపారు. మండల ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించబడతాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం మండల స్థాయిని వదిలి జిల్లాకు, రాష్ట్రానికి వెళ్లడం వలన ఎంతో వ్యయ ప్రయాసలు పడుతున్నారన్నారు. అందువలన మండల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తహసిల్దార్ తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చు అని ఆయన తెలిపారు. గ్రీవెన్స్ లో అందజేసిన అర్జీలకు రసీదులు కూడా అందిస్తున్నామన్నారు. కావున ప్రజలకు సమస్యలు ఉంటే మండల స్థాయిలోనే పరిష్కారం చూపుతున్నామని తహసిల్దార్ తెలిపారు.

# యువత పోరు బ్రోచర్ను ఆవిష్కరించిన సమన్వయకర్త డాక్టర్ గజ్జల



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** సత్తెనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఈనెల 12వ తారీఖున వైయస్సార్సీపి ఆధ్వం ్యంలో జరిగే యువత పోరు కార్యక్రమ బ్రోచర్ను ఆవిష్కరించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి, ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు వైయ స్ఆర్సీపీ అనుబంధ విభాగాల బాధ్యులు నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీ వాదం వినిపిస్తేనే అన్ని రాజకీయ పార్టీలు బీసీ బహుజనులకు ఎమ్మెల్సీ స్థానాలు కేటాయించారు.

**ఇదే స్ఫూర్తితో బీసీ బహుజనులంతా కలసి రాజ్యాధికారం సాధించుకుంటే మనమే ఎవరి వాటాలు వాళ్లకి ఇద్దాం-కోల సైదులు.మన హక్కుల కొరకు వాళ్లను అడుక్కునేదేంది...? తమ్ముడబోయిన అర్జున్. బీసీ బహుజనుల ఐక్యత కోసం ఇలాంటి వేదికలను ఉపయోగించుకోవాలి - బీసీ జేఏసీ కో- కన్వీనర్ దాసరాజు జయరాజు**



**మిర్యాలగూడ 10 మార్చి,( న్యూస్ 9 )** బీసీ జేఏసీ పిలుపు మేరకు నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవనంలో సోమవారం సావిత్రిబాయి పూలే 128వ,వర్ధంతి పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా బీసీ నాయకుడు తమ్మడ బోయిన అర్జున్,కోల సైదులు మాట్లాడుతూ బీసీలలో చైతన్యం వచ్చిందని బీసీలు ఇలాంటి సదస్సుల నిర్వహణ ద్వారా ఐక్యత పెరుగుతుందని ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ హాజరై బీసీ బహుజన రాజ్యాధికారం కొరకు వారి వంతుగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని తెలియజేస్తూ... రానున్నది బీసీ బహుజనుల రాజ్యమేనని అందుకు ఉదాహరణ మొన్నటి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ నాయకుడు గెలవడం అదేవిధంగా ఈరోజు వివిధ రాజకీయ పార్టీలు ప్రకటించినటువంటి ఎమ్మెల్యేల ఎమ్మెల్సీల్లో బీసీ అభ్యర్థులను నియమించడం అందుకు నిదర్శనమని ఈ అంశాలను అందరూ గమనించాల్సిన విషయని తెలియజేస్తూ... నియమితులైన అభ్యర్థులకు అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే ఈ మధ్యకాలంలో బీసీ బహుజనుల హక్కుల కొరకు పోరాడే ఉద్యమ నాయకులపై బురదజల్లే కార్యక్రమాలు చేస్తూ వారిని అణిచివేయాలని చూస్తున్నారని ఈ పరిణామాలను బీసీ బహుజన బిడ్డలందరూ గమనిస్తున్నారని భవిష్యత్తులో బీసీల పట్ల వ్యతిరేకంగా ప్రవర్తించిన వారు ఖచ్చితంగా తగిన రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని తీవ్రంగా హెచ్చరించడం జరిగింది. భారత రాజ్యాంగం అమలై 75 సంవత్సరాలు పురస్కరించుకున్న కూడా ఇంకా బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందకపోవడం వారి పరిపాలనకు సిగ్గుచేటని కాబట్టి మన బీసీ బహుజనులు ఆత్మగౌరవం కొరకు ఖచ్చితంగా బీసీ బహుజన రాజ్యం సాధించాల్సిందేనని తెలియజేస్తూ ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు భయపడే ప్రసక్తే లేదని ఎంత అణిచివేతకు గురి చేస్తే అంత బలంగా బీసీ బహుజన ఉద్యమాలను భవిష్యత్తులో తీవ్రతరం చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కో-కన్వీనర్ దాసరాజు జయరాజు,కోల సైదులు,ఈశ్వర చారి,తిరుమలగిరి అశోక్,మహేష్ గౌడ్,పున్న రాములతో పాటుగా తదితర బీసీ నాయకులు పాల్గొనడం జరిగింది.

# మాచర్ల చంద్రయ్య కేసు ను సీఐడీ కు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం





**వెంటనే ఫైల్ పంపాలని ఆదేశాలు**

**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** చంద్రయ్య కేసు ను రీ ఓపెన్ చేయాలని తొలుత నిర్ణయించిన ప్రభుత్వం.2022 జనవరి 13 న మాచర్ల నియోజకవర్గం లో చంద్రయ్య ను హత్య చేసిన వైసిపి నేతలు.వెల్దుర్తి మండలం గుండ్లపాడు లో జనవరి 13 న పట్టపగలు చంద్రయ్య ను పీక కోసి హత్య చేసిన వైసిపి వర్గీయులు.హత్య కు ముందు జై జగన్ అనమని బెదిరించిన వైసిపి నేతలు. జై చంద్రబాబు అన్న చంద్రయ్య. అంతకుముందు మాచెర్ల ఇంచార్జి గా నియమించిన జూలకంటి బ్రహ్మ రెడ్డి ర్యాలీ కి వెళ్లి వచ్చిన చంద్రయ

# కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేసేది ఒక్క తెలుగుదేశం పార్టీ మాత్రమే : ఎమ్మెల్యే జూలకంటి



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-**తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమం పూర్తైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలకు సభ్యత్వం కార్డులు అందజేసిన మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి. కార్యకర్తలు పార్టీకి బాలమని జులకంటి బ్రహ్మానంద రెడ్డి అన్నారు. పార్టీ సభ్యత్వం వల్ల సభ్య త్వం ఉన్న ప్రతి ఒక్కరిలో ఎవరికైనా ప్రమా దవశాత్తు మరణిస్తే అండగా ఉంటుందని చెప్పారు.య.

# నేతాజీ మెమోరియల్ పాఠశాలలో సావిత్రి భాయ్ పూలే 128వ,వర్ధంతి వేడుకలు

**ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు బంటు కవిత, బీసీ కో- కన్వీనర్ చేగొండి మురళి యాదవ్.**



**మిర్యాలగూడ 10 మార్చి,( న్యూస్ 9 )** నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలానిలో నేతాజీ మెమోరియల్ హైస్కూల్లో సావిత్రి భాయ్ పూలే 128 వ, వర్ధంతి కార్యక్రమంను ఘణంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం మహిళా కార్యదర్శి బంటు కవిత,ఎస్.సి జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా,బీసీ సంఘం జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారీ సేవలను గుర్తు చేసుకోవాలని వారి ఆశయ సాధన తో సమాజాభివృద్ధికి తోడ్పడాలని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిమ్లా నాయక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అలివేలు,నూరి,సునీత కళ్యాణి,జబీన్,శామ్యూల్, వసంత,శోభ,సత్యం,సైదమ్మ మరియు విద్యార్థిని, విద్యార్థుల తోపాటుగా తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**గార్ల: మార్చి 10 :**ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం గార్ల మండల స్థానిక రైతు వేదికలో ఏర్పాటుచేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 26 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గార్ల మండల అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు, జిల్లా నాయకులు గుండా వెంకట్ రెడ్డి, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య నాగేశ్వరరావు, గార్ల మండల తాసిల్దార్ కృష్ణవేణి, ఎంపీడీవో మంగమ్మ, వ్యవసాయ మండలాధికారి రామారావు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాను,రామ్ సింగ్, వెంకట్ లాల్, రవి,హతిరాం నాయక్, మోతిలాల్ నాయక్, పాషా, బాబులల్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి రథం మహోత్సవంలో పాల్గొన్న బూసి రెడ్డి పాండురంగారెడ్డి

**గుర్రంపోడు: మార్చి 10,** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండలం పోచంపల్లి గ్రామ కమిటీ వారి ఆహ్వానం మేరకు శ్రీ స్తంభాల లక్ష్మీ నరసింహ స్వామి వారి జాతర సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి. తదనంతరం బుసిరెడ్డి పాండురంగారెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. పోచంపల్లి గ్రామంలో, గ్రామస్తులు పూజారులతో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జాతర చేయడం జరిగింది.తదనంతరం సోమ వారం స్వామి వారి దివ్య రథోత్సవ కార్యక్రమం అట్టహాసంగా చేశారు.తదుపరి వచ్చిన భక్తులకు గ్రామ కమిటీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

# టిడిపి నాయకురాలు పుల్లమ్మ ఆశయ సాధన కొరకు కృషి చేయాలి : టిడిపి

**హుజుర్నగర్: మార్చి 10,** తెలుగుదేశం పార్టీ పట్టణ మహిళా నాయకురాలు గుండెబోయిన పుల్లమ్మ (77) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయం పై టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పుల్లమ్మ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి , మఠంపల్లి మండల అధ్యక్షుడు బానోతు నాగేశ్వరరావు నాయక్, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భూక్య రవి నాయక్, మృతురాలి కుమారుడు టి ఎన్ టి యు సి రైస్ మిల్లు డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్ , గుండెబోయిన బాలాజీ, గుండెబోయిన శ్రీనివాస్ , కుమార్తె లక్ష్మి ,బంధువులు తదితరులు పాల్గొన్నారు

# ఆగి ఉన్న ట్రాక్టర్ టక్కును ఢీకొట్టిన ద్విచక్ర వాహనం

**అక్కడికక్కడే మృతి చెందిన తండ్రి, కూతురు**



**న్యూస్ 9 పల్నాడు జిల్లా ప్రతినిధి:-** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని వెల్దుర్తి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన వెల్దుర్తి లో చోటు చేసుకుంది. మృతి చెందిన కోలా శ్రీనివాసరావు తండ్రి చిన్న హనుమయ్య 28 సంవత్సరాలు అదే ద్విచక్ర వాహనంలో మూడేళ్ల చిన్నారి కోలా రూప తండ్రి శ్రీనివాసరావు అక్కడికక్కడే మృతి చెందారు. మాచర్ల నుండి శ్రీగిరిపాడు గ్రామానికి బయలుదేరిన మార్గమధ్యలో వెల్దుర్తి గ్రామ శివారులో ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న ట్రాక్టర్ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందిన శ్రీనివాస్ రావు మరియు కుమార్తె రూప ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. విష తెలుసుకున్న వెల్దుర్తి ఎస్సై ఘ ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న వెల్దుర్తి ఎస్ఐ పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థిని మృతిపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట ఆనంద రావు**

**ఆసిఫాబాద్: మార్చి10,డిస్టిక్ స్టాఫ్ రిపోర్టర్ కబీర్:**ఆదిలాబాద్ జిల్లా,ఇచ్చోడ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి లాలిత్య మరణా నికి అధికారులే భాధ్యత వహించాలని ప్రొగ్రెస్సివ్ స్టూడెంట్స్ యూనియన్ (పి.ఎస్.యు) పక్షాణ డిమాండ్ చేశారు. పత్రిక ప్రకటనలో ప్రోగ్రెస్ స్టూడెం ట్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట ఆనందరావు మాట్లాడు తూ!ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి లలిత్యా మృతిపై జిల్లా సిట్టింగ్ జడ్జి చేత దర్యాప్తు జరపాలని కోరారు. విద్యార్థి మృతి చెందిన వార్త విని వసతి గృహానికి వచ్చిన ఆమె తండ్రిని అక్కడ నుండి గెంటివేసిన ఘటన అమానుష మై నది.ఈ ఘటనకు బాధ్యు లైన అధికారులపై చర్యలు చేపట్టాలని విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కరువైంద ని అన్నారు.

# గాల్లో విమానం.. బాంబు బెదిరింపు.. పైలెట్ ఏం చేశాడంటే?





**రష్యా :**గాల్లో విమానం.. రష్యా పక్క దేశంలో ప్రయాణం.. అసలే ఉక్రెయిన్-రష్యా వార్. ఇలాంటి సమయంలో బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఆగమేఘాలపై ఎయిర్ ఇండియా విమానం అక్కడ నుంచి వెనక్కి వచ్చేసింది. ఈ బాంబు బెదిరింపు కలకలం రేపింది.ముంబయి నుంచి న్యూయార్క్ వెళ్లే ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు రావడంతో ముంబయికి తిరిగి మళ్లించారు. బోయింగ్ 777 విమానం నాలుగు గంటల ప్రయాణం అనంతరం అజర్‌బైజన్ గగనతలంలో ఉన్న సమయంలో ఈ హెచ్చరిక వచ్చింది. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది పైలట్లకు సమాచారం అందించడంతో, వారు ముంబయి వైపు విమానాన్ని మళ్లించారు.విమానాశ్రయంలో ల్యాండ్ అయిన వెంటనే బాంబ్ డిటెక్షన్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టింది. పరిశీలన అనంతరం ఇది నకిలీ హెచ్చరికగా తేలింది. మొత్తం 322 మంది ప్రయాణికులతో విమానం ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిర్ధారణ అనంతరం విమానం మంగళవారం తెల్లవారుజామున తిరిగి న్యూయార్క్‌కు బయల్దేరుతుందని ఎయిరిండియా ప్రకటించింది.ఇదిలా ఉండగా, గతేడాది డిసెంబర్‌లో అజర్‌బైజన్ ఎయిర్‌లైన్స్ కు చెందిన జె2-8243 విమానం ప్రమాదానికి గురై 38 మంది మరణించిన ఘటన మరవక ముందే తాజా ఘటన ఆందోళన కలిగించింది. రష్యా క్షిపణి దాడి కారణంగా విమానం కూలిందన్న ఆరోపణలూ వచ్చాయి.ఇటీవల ఎయిరిండియా తరచూ వివాదాల్లో నిలుస్తోంది. విమానా శ్రయంలో ఓ వృద్ధురాలికి వీల్‌ఛైర్ సదుపాయం అందించకపోవడంతో ఆమె నడుచుకుంటూ వెళ్లి పడిపోవడం, షికాగో-దిల్లీ విమానంలో టాయిలెట్లు పనిచేయకపోవడంతో 10 గంటల ప్రయాణం అనంతరం వెనక్కి తిరిగి వెళ్లడం వంటి సంఘటనలు విమానయాన సంస్థపై విమర్శలు తెచ్చిపెట్టాయి.

# మాంచి జోరు మీదున్న ర్యాపిడో.. టార్గెట్ 500 సిటీస్!




**కర్ణాటక :**బైక్.. ఆటో.. కారు.. వాహనం ఏదైనా కానీ బుక్ చేసిన కాసేపటికే ముంగిట్లోకి వచ్చి వాలే వాహనాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలిచే రైడ్ సేవల సంస్థల్లో ఒకటి ర్యాపిడో. మిగిలిన వాటికి దీనికి ఉన్న తేడా ఏమంటే.. ర్యాపిడో అసలుసిసలు తెలుగోళ్ల కంపెనీ. అతి తక్కువ సమయంలో ఈ సంస్థ వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే తెలంగాణ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 50పైచిలుకు పట్టణాల్లో సేవలు అందిస్తున్న ఈ సంస్థ ఏడాదిలో 500 పట్టణాల్లో విస్తరించాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో తమ సత్తా చాటిన ర్యాపిడో తర్వాత టార్గెట్ తమిళనాడు.. కర్ణాటక.. ఆ తర్వాత ఉత్తరాది రాష్ట్రాల మీద ఫోకస్ చేయనుంది. ప్రస్తుతం రోజూ 33 లక్షల రైడ్ లు నమోదు అవుతున్నాయి. ఈ మొత్తం రైడ్లలో టూవీలర్ల విభాగం వాటానే ఎక్కువ. రోజుకు 15 లక్షల ట్రిప్పులు టూవీలర్ల విభాగంలో.. 13 లక్షల ట్రిప్పులు త్రీవీలర్ సెగ్మెంట్ లో.. 5 లక్షల ట్రిప్పులు కార్ల విభాగంలో ఉంటున్నాయని కంపెనీ చెబుతోంది.ఏడాది క్రితం ఫోర్ వీలర్ల విభాగంలోకి ఎంట్రీ ఇచ్చినప్పటికి గణనీయమైన వృద్ధిని నమోదు చేయటం విశేషం. అయితే.. మిగిలిన సంస్థల మాదిరి డ్రైవర్ల నుంచి కమీషన్ ప్రాతిపదికన కాకుండా ఫ్లాట్ ఫాం యాక్సెస్ ఫీజు విధానాన్ని అమలు చేయటం ద్వారా డ్రైవర్లకు ఆదాయం అదనంగా వస్తోంది. ఇది కూడా ర్యాపిడో వృద్ధికి కారణంగా చెబుతారు. మరి.. సంస్థ పబ్లిక్ ఇష్యూకు వస్తుందా? అంటే మాత్రం నో అంటే నో చెబుతున్నారు. కారణం.. ఇప్పటికే తమ వద్ద గణనీయమైన నిధులు ఉన్న నేపథ్యంలో ర్యాపిడో సేవల్ని విస్తరించటమే తప్పించి.. పబ్లిక్ ఇష్యూకు వెళ్లాల్సిన అవసరం లేదంటున్నారు. మిగిలిన సంస్థలకు కాస్త భిన్నమైన ఫార్మాట్ లో ర్యాపిడో వెళుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# ప్రణయ్ హత్య కేసులో ఏ2కు ఉరి.. కోర్టు సంచలన తీర్పు



**నల్లగొండ :**తెలుగు రాష్ట్రాల్లో ఏడేళ్ల కిందట తీవ్ర సంచలనం రేపింది ప్రణయ్ హత్య కేసు. అప్పటివరకు ఇలాంటి ఉదంతాలు జరిగినట్లు ఎక్కడా వెలుగులోకి రాలేదు. వచ్చినా అవేమంత సంచలనం కాలేదు. తన కుమార్తెను ప్రేమ వివాహం చేసుకున్న యువకుడిని భారీమొత్తంలో సుపారీ ఇచ్చి మరీ హత్య చేయించిన ఉదంతం పెను దుమారం రేపింది.ప్రణయ్ హత్య కేసులో తాజాగా నల్లగొండ ఎస్సీ, ఎస్టీ కోర్టు సంచలనం తీర్పు వెల్లడించింది. ఈ కేసులో రెండో నిందితుడికి ఉరి శిక్ష విధించింది. మొదటి నిందుతుడు చనిపోగా.. మిగిలినవారికి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించింది.ఇదీ అసలు కేసు..ఉమ్మడి నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన మారుతీరావు పెద్ద వ్యాపారి. సంపన్నుడైన ఆయనకు ఏకైక కుమార్తె అమృత. అగ్ర వర్ణానికి చెందిన ఈ యువతి దళిత యువకుడైన ప్రణయ్ ను ప్రేమించి పెళ్లాడింది. ఈ వివాహం మారుతీరావుకు అసలు ఇష్టం లేదు. దీంతో 2018 సెప్టెంబరు 14న సుపారీ గ్యాంగ్‌తో ప్రణయ్ ను హత్య చేయించాడు.భార్య, తల్లితో కలిసి ఆస్పత్రికి వెళ్లివస్తున్న ప్రణయ్ ను సుపారీ గ్యాంగ్ సభ్యుడు సుభాష్ కుమార్ శర్మ కత్తితో దారుణంగా నరికి చంపాడు. అక్కడికక్కడే ప్రణయ్ ప్రాణాలు కోల్పోయాడు. ఈ కేసును అప్పట్లో నల్లగొండ ఎస్పీగా ఉన్న ఏవీ రంగనాథ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. ఎనిమిది మందిని నిందితులుగా పేర్కొంటూ 2019లో ఛార్జిషీటు దాఖలు చేసింది.ఐదేళ్లకు పైగా కోర్టులో విచారణ సాగింది. కొన్నాళ్ల కిందట వాదనలు ముగిశాయి. సోమవారం నల్లగొండ కోర్టు తీర్పు ఇస్తూ ప్రణయ్ ను కత్తితో నరికి చంపిన ఏ2 సుభాష్‌కుమార్‌శర్మకు ఉరి శిక్ష విధించింది. ఏ3 అస్గర్ అలీ, ఏ4 బారీ, ఏ5 కరీం, ఏ6 శ్రవణ్‌కుమార్, ఏ7 శివ, ఏ8 నిజాం. సుభాష్ గతంలో బెయిల్ కు ప్రయత్నించినా దొరకలేదు. అలీ వేరే కేసులో జైలులో ఉన్నాడు. మిగిలినవారికి బెయిల్ వచ్చింది.శ్రవణ్ కుమార్ అమృతకు సొంత బాబాయి.ఇక ఈ కేసులో ఏ1 మారుతీరావు. ఈయన 2020లో ఆత్మహత్యకు పాల్పడ్డారు.పెళ్లయిన 9 నెలలకే..ప్రణయ్, అమృత 2018 జనవరిలో ప్రేమ వివాహం చేసుకున్నారు. అదే ఏడాది సెప్టెంబరులో ప్రణయ్ హత్యకు గురయ్యాడు. కాగా, భర్త హత్య సమయానికి కే అమృతకు ఏడు నెలలు. ఆ తర్వాత ఆమెకు కుమారుడు పుట్టాడు.

# కరేబియన్ దేశంలో భారత సంతతి విద్యార్థిని మిస్సింగ్.. అసలేమైంది?



**అమెరికా :**అమెరికాలోని పిట్స్‌బర్గ్ యూనివర్సిటీలో చదువుతున్న భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి (20) కరేబియన్ దేశమైన డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యవ య్యారు.వర్జీనియాలో నివాసం ఉండే సుదీక్ష మార్చి 6న మరో ఐదు గురు స్నేహితులతో కలిసి వెకేషన్ కోసం డొమి నికన్ రిపబ్లిక్‌లోని ప్యూంటా కానా ప్రాంతానికి వెళ్లారు. అక్కడ రియూ రిపబ్లికా రిసార్ట్ సమీపంలోని బీచ్ వద్ద నడుచుకుంటూ కనిపించిన ఆమె, ఆ తరువాత అదృశ్యమైంది.ఆమె కనిపించకపోవడంతో స్నేహితులు పోలీసులకు సమాచారం అందించగా, అధికారులు వెంటనే గాలింపు చర్యలు ప్రారంభించారు. గత నాలుగు రోజులుగా డ్రోన్లు, హెలికాప్టర్ల సాయంతో ఆమె కోసం శోధిస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఆమె ఆచూకీ లభించలేదు. సముద్రంలో కొట్టుకుపోయి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# క్యాడర్ కి పిఠాపురం వర్మ సంచలనాత్మక పిలుపు!

**పిఠాపురం :**పిఠాపురం వర్మ ఇపుడు ఏపీలో హాట్ టాపిక్ గా మారారు. ఎమ్మెల్సీ సీటు ఆయనకు తప్పకుండా ఇస్తారని అంతా అనుకుంటున్న నేపథ్యంలో భారీ షాక్ తగిలింది. మంగళగిరిలోనే గత కొన్ని రోజుల నుంచి వర్మ ఉన్నారు. ఎపుడైతే ఆయనకు సీటు రాలేదని తెలిసిందే వెంటనే వెనక్కి తిరిగి వచ్చేశారు. అయితే వర్మ రగిలిపోతున్నారని వార్తలు వచ్చాయి.కానీ ఆయనను టీడీపీ అధినాయకత్వం బుజ్జగించింది. అనేక సమీకరణల వల్లనే ఎమ్మెల్సీ సీటు ఈ సారి ఇవ్వలేకపోతున్నామని 2027లో కచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చింది. దీంతో మెత్తబడిన వర్మ తన అనుచరులకు టీడీపీ క్యాడర్ కి పిలుపు ఇచ్చారు.పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని ఆయన కోరడం విశేషం. ముఖ్యమంత్రి టీడీపీ అధినేత చంద్రబాబు తగిన న్యాయం చేస్తారు అని కూడా వర్మ చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో తన రాజకీయ ప్రయాణం 23 ఏళ్ళుగా కొనసాగుతోందని ఆయన చెప్పారు.పదవి రానంత మాత్రాన తాను బాధ పడేది లేదని అన్నారు. తనకు న్యాయం చేసేందుకు చంద్రబాబు ఎపుడూ ఆలోచిస్తారని వర్మ అన్నారు. కొన్ని సమీకరణల వల్లనే చంద్రబాబు తనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేకపోవచ్చు అని వర్మ అన్నారు. ఇక తాను పిఠాపురం ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ వస్తున్నాను అని చెప్పుకున్నారు. అందువల్ల తనకు ఇదే పెద్ద



పదవి అని కూడా వర్మ అనడం విశేషం.ఎన్నికల వేళ తానూ తన కుటుంబం మొత్తం పార్టీ ఆదేశాలను పాటించి పనిచేశామని వర్మ వివరించారు. ఏపీలో చంద్రబాబుకు కూటమి ప్రభుత్వానికి పూర్తిగా సహకరిస్తామని ఆయన అన్నారు. తనకు పదవి రాలేదని క్యాడర్ దిగులు చెందవద్దని, అంతా పార్టీ నిర్ణయానికి కట్టుబడాలని సహనంతో ముందుకు సాగాలని వర్మ కోరారు.ఇదిలా ఉంటే వర్మకు పదవి దక్కక పోవడం పట్ల చర్చ అయితే సాగుతోంది. క్యాడర్ విషయానికి వస్తే వారు పార్టీని వీడమంటున్నారు. పిఠాపురం వర్మ 2002 నుంచి తెలుగుదేశంలో ఉంటూ వచ్చారు. ఆయనకు 2014లో చంద్రబాబు పార్టీ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా గెలిచి మళ్ళీ టీడీపీలో చేరిపోయారు.

అలా చంద్రబాబు పట్ల వర్మ పూర్తి విశ్వాసంతో ఉంటూ వస్తున్నారు ఆయన మాట మీదనే అయిదేళ్ల పాటు కష్టపడి నియోజకవర్గంలో టీడీపీని అన్ని విధాలుగా బలోపేతం చేసుకున్నా కూడా చివరి నిముషంలో పొత్తులలో భాగంగా జనసేనకు ఈ సీటు అప్పగించారని అంటున్నారు. అంతే కాకుండా తన పోటీగానే భావించి మరీ కూటమి విజయానికి వర్మ కృషి చేశారని అంటున్నారు.ఇక ఇప్పటికి ఏడు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయ్యాయి. మొదట రెండు పదవులు గత ఏడాది ఖాళీ అయితే ఒక దానిని జనసేనకు ఇచ్చారు. మరొకటి టీడీపీ తీసుకుంది. ఇక ఈ మధ్యలో అయిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ వర్మ పేరుని తీసుకోలేదు. లేటెస్ట్ గా అయిదు ఎమ్మెల్సీ పదవులు ఖాళీ అయితే టీడీపీకి మూడే దక్కాయి. అందులో తొలి ప్రయార్టీ వర్మకే ఇస్తారని అనుకున్నారు. కానీ దక్కలేదు. మరో రెండేళ్ళ పాటు వర్మ నిరీక్షించాలని అంటున్నారు.అయితే ఈ లోగానే వర్మకు రాష్ట్ర స్థాయి పదవిని ఇస్తారని అంటున్నారు. టీడీపీకి బలమైన నేతగా ఉన్న వర్మను పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోదని అంటున్నారు. పైగా వర్మ కూడా పార్టీ పట్ల వీర విధేయుడిగా ఉంటున్నారని అంటున్నారు. మొత్తానికి వర్మ క్యాడర్ కి ఇచ్చిన పిలుపుతో ఆయన అసంతృప్తి అంటున్నారు.

# అక్కడ నచ్చిన అమ్మాయితో వెళ్లిపోవచ్చు

**గుజరాత్ :**భారతదేశంలోని గిరిజన తెగలు వారి ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ, ఆధునిక సమాజానికి భిన్నంగా జీవిస్తున్నారు. అడవుల్లో నివసించే ఈ తెగలు, ప్రాచీన జీవన విధానాన్ని పాటిస్తూ, వారి సాంస్కృతిక మూలాలను భద్రంగా ఉంచుకుంటున్నారు. గిరిజనుల వివాహ వ్యవస్థ, పండుగలు, పూజాపద్ధతులు ఇతర సమాజాల కంటే విభిన్నంగా ఉంటాయి. కొంతమంది తెగల్లో బహుభార్యత్వం అమలులో ఉండగా, మరికొందరు స్వేచ్ఛాయుత వివాహ విధానాలను అనుసరిస్తుంటారు.- భగోరియా ఆచారం.. ప్రేమకు స్వేచ్ఛ ఇచ్చిన గిరిజన సంప్రదాయంభారతదేశంలోని అతిపెద్ద గిరిజన సమూహాల్లో భిల్, భిలాలా తెగలు ప్రముఖమైనవి. గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల్లో నివసించే ఈ తెగల్లో హోలీ పండుగకు ముందుగా జరిగే భగోరియా ఉత్సవం ఎంతో విశిష్టమైనది. ఈ ఆచారం పంటల సీజన్ ముగింపు సందర్భంగా జరుపుకునే ఉత్సవాల్లో భాగంగా నిర్వహించబడుతుంది. ఈ వేడుకలలో యువతీ, యువకులు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం



పొందుతారు. యువకులు తమకు నచ్చిన యువతికి గులాల్ (ఎరుపు రంగు) రాస్తారు. యువతికి అతను నచ్చితే, ఆమె కూడా గులాల్ రాసి అంగీకారం తెలియజేస్తుంది. నచ్చకపోతే, ఆమె రంగును తుడిచేయడంతో ఆ ప్రతిపాదన తిరస్కరించబడినట్లు భావిస్తారు.-స్వేచ్ఛాయుత వివాహ విధానంఈ సంప్రదాయం ప్రకారం.. పరస్పర అంగీకారం కుదిరిన జంటలు కొన్ని రోజుల పాటు కలిసి వెళ్లిపోతారు (ఎలోప్‌మెంట్). అనంతరం వారి కుటుంబ సభ్యులు, తెగ పెద్దలు జాతి పంచాయతీల ద్వారా ఈ వివాహాన్ని అంగీకరిస్తారు. భగోరియా పద్ధతి ద్వారా వివాహం చేసుకున్న దంపతులను సమాజం అంగీకరించడం గమనార్హం.- భగోరియా.. పేరుకు వెనుక ఉన్న కథనాలుఈ ఆచారం పేరుకు సంబంధించి విభిన్న అభిప్రాయాలు ఉన్నాయి. కొందరి ప్రకారం, 'భగోరియా' అనే పేరు 'భాగ్' (పరుగు) పదం నుండి వచ్చినది, ఎందుకంటే ఈ విధానం ఎలోప్‌మెంట్ పై ఆధారపడి ఉంటుంది. మరికొందరు దీనిని భగోర్ గ్రామం, లేదా భగ్, గౌరి (శివపార్వతులు) తత్వంతో ముడిపడి ఉన్న సంప్రదాయంగా పేర్కొంటారు.

- ఆధునిక ప్రభావంకాలక్రమేణా విద్య, ఆధునిక జీవన శైలులు ఈ సంప్రదాయంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, మధ్యప్రదేశ్‌లోని జహాబువా, ధార్, ఖర్గోన్ ప్రాంతాల్లో ఈ ఆచారం ఇప్పటికీ కొనసాగుతోంది. ఇది భిల్, భిలాలా తెగల సంస్కృతిలో వ్యక్తిగత స్వేచ్ఛను, ప్రేమ వివాహాల ప్రాధాన్యతను సూచించే ఒక ప్రత్యేకమైన ఆచారంగా నిలిచింది.భగోరియా ఆచారం గిరిజన తెగల సాంప్రదాయాలలో ప్రేమ, స్వేచ్ఛ, ప్రతీకగా నిలుస్తోంది.

# ఈ దెబ్బతో దాసోజు శ్రవణ్ సుడి తిరగనుందంతే



**సికింద్రాబాద్ :**ఏం ఉన్నా లేకున్నా రాజకీయాల్లో అదృష్టం మాత్రం పక్కాగా ఉండాలి. అదే కానీ లేకుండా పదవి చేతికి వచ్చి కూడా చేజారిపోతుంది. ఇందుకు చాలామంది రాజకీయ నేతలు కనిపించినా.. సమకాలీన రాజకీయాల్లో రెండు దశాబ్దాలుగా అలుపెరగని పోరు చేస్తున్న దాసోజు శ్రవణ్ కు ఒక్కటంటే ఒక్కసారి కూడా ప్రజాప్రతినిధిగా అవకాశం వచ్చింది లేదు. ఇదే ఆయన్ను ఐరెన్ లెగ్ అంటూ కొందరు గేలి చేస్తున్నా.. ఆ బాధను గుండెల్లో దాచుకొని మరీ.. పట్టువదలని విక్రమార్కుడి మాదిరి ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చూస్తుంటే.. తాజాగా ఆయన మీద ఉన్న సెంటిమెంట్ మరక తీరిపోనుందనే చెప్పాలి. తాజాగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫు అభ్యర్థిగా దాసోజు శ్రవణ్ ను ఎంపిక చేస్తూ గులాబీ బాస్ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. విషయాల మీద పట్టుతో పాటు.. ఎలాంటి అంశం మీదనైనా సరే.. తన వాదనతో కన్వీన్స్ చేసే సత్తా అతడి సొంతం. విద్యార్థి నాయకుడిగా.. ఉద్యమ నేతగా.. బీసీ నేతగా తెలంగాణ వ్యాప్తంగా సుపరిచితుడైనప్పటికీ.. పదవి విషయంలో మాత్రం ఆయనకు కొరత ఉంది.ఐటీ ఉద్యోగిగా మంచి పొజిషన్ లో ఉండి.. రాజకీయాల మీద ఉన్న ఫ్యాషన్ తో ఎంట్రీ ఇచ్చిన దాసోజు శ్రవణ్.. ఉమ్మడి రాష్ట్రంలో మొదటిసారి ప్రజారాజ్యం పార్టీ తరఫున సికింద్రాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేశారు. ఓటమి పాలయ్యారు. అప్పట్లో పవన్ కల్యాణ్ కు అత్యంత సన్నిహితంగా ఉన్న ఆయన.. ఆ తర్వాత ఆయన ఇప్పటి బీఆర్ఎస్ అప్పటి టీఆర్ఎస్ లో చేరారు. అయినా ఎక్కువ కాలం ఆ పార్టీలో ఉండలేకపోయారు.

ఆ తర్వాత కాంగ్రెస్ లో జాయిన్ కావటమే కాదు.. రాహుల్ గాంధీ కోటరీలో చోటు దక్కించుకున్నాడు. ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసినా సానుకూల ఫలితం రాలేదు. మళ్లీ కొంతకాలానికి బీఆర్ఎస్ లో చేరారు. ఈ మధ్యలో ఎన్నో అంశాల మీద తన వాదనలతో అందరి చూపు తన మీద పడేలా చేశారు. పలు పార్టీ మేనిఫెస్టో తయారీలోనూ కీలక పాత్ర పోషించినా.. ఆయనకు రాజ్యాంగ పదవిమాత్రం దక్కలేదు.ఆయన సుడి ఎంత దారుణంగా ఉంటుందంటే.. బీఆర్ఎస్ లో చేరిన తర్వాత 2023లో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారు. సాధారణంగా ఇలాంటివి ఇట్టే అయిపోతుంటాయి. కానీ.. అప్పటి గవర్నర్ తమిళ సై ఆయన అభ్యర్థిత్వాన్ని రిజెక్టు చేశారు. దీంతో హైకోర్టును ఆశ్రయించారు. ఆ కేసు ఒక కొలిక్కి రాలేదు. తాజాగా ఎమ్మెల్సీ స్థానానికి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక చేశారు. ఉన్న ఐదు స్థానాలకు కాంగ్రెస్ - సీపీఐలు నాలుగు స్థానాల్లోనే పోటీ చేయటంతో.. ఉన్న ఒక్క స్థానం బీఆర్ఎస్ కు ఉన్న ఎమ్మెల్యేల సంఖ్య సరిపోతుంది కాబట్టి.. ఆయన ఈసారి రాజ్యాంగ పదవిని సొంతం చేసుకోవటానికి ఎలాంటి ఇబ్బందులు ఉండవనే చెప్పాలి. ఈ దెబ్బతో ఆయన్ను ఉద్దేశించి చేసే వ్యాఖ్యలకు చెక్ పడుతుందని చెప్పాలి.ఏళ్లకు ఏళ్లుగా ఊరిస్తున్న రాజ్యాంగ పదవి ఆయన చేతికి వచ్చేలా చేయటంతో కేసీఆర్ కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పక తప్పదు.

# నాయకులు లేరు.. సలహాదారుడే సర్వం.. వైసీపీ కీలక నిర్ణయం!

**అమరావతి:**సాధారణంగా.. ఏ పార్టీ అయినా కీలక కార్యక్రమాలు చేపట్టినప్పుడు నాయకులను రంగంలోకి దింపుతుం ది. ఎంత మంది సలహాదారులు ఉన్నా.. వారిని తెరచాటునే ఉంచేయడం పార్టీలు చేసే పని. వాస్తవానికి టీడీపీకి, జనసేనకు కూడా.. అనేక మంది సలహాదారులు ఉన్నారు. కానీ.. వారు ఎప్పుడు తెరమీదకు వచ్చి నాయకులతో నేరుగా సంప్రదింపులు చేసిన పరిస్థితి లేదు. అంతేకాదు, కీలక కార్యక్రమాలను భుజాన వేసుకున్నది కూడా లేదు.కానీ, చిత్రంగా వైసీపీలో మాత్రం కీలక సలదారుడు, ప్రస్తుతం అందరి నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా మరోసారి తెరమీదికి వచ్చారు. అన్నీ ఆయనే అయినా.. ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని భావిస్తున్న యువత పోరు నిరసన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి



సంబంధించిన సంపూర్ణ బాధ్యతలను వైసీపీ అధినేత జగన్.. సలహాదారు సజ్జలకు అప్పగించినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఆయన యువతను సమాయత్తం చేయడంతోపాటు.. ఈ నిరసనను విజయవంతం చేసేందుకు పని చేస్తున్నారు.ఎందుకీ నిరసన..రాష్ట్రంలో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటు నిధులను కూటమి సర్కారు విడుదల చేయాల్సి ఉంది . ఇవి 3900 కోట్ల రూపాయల వరకు ఉన్నాయని వైసీపీ చెబుతోంది. అయితే.. కూటమి సర్కారు తాజాగా ప్రవేశ పెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్లో 2600 కోట్లను ఫీజు రీయింబర్స్‌మెంటు నిధుల కింద చూపించింది. దీనిని వైసీపీ తప్పుబడుతోంది. ఇవ్వాల్సిన మొత్తం.. 3900 కోట్లు అయితే.. కూటమి ప్రభుత్వం 2600 కోట్లు మాత్రమే కేటాయించడాన్ని విమర్శిస్తోంది.ఈ నేపథ్యంలో పూర్తిస్థాయిలో విద్యార్థులకు రీయింబర్స్‌మెంటు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. ఈ నెల 12న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనకు యువత పోరు పేరుతో వైసీపీ శ్రీకారం చుట్టింది.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బోరుగడ్డ ఎపిసోడ్ లోనూ బాబు సర్కారుపై తమ్ముళ్ల ఆగ్రహం!



**బోరుగడ్డ :**అధికారంలో లేనప్పుడు జరిగే తప్పుల్ని.. సర్ది చెప్పుకోవచ్చు. చేతిలో తిరుగులేని రాజ్యాధికారం ఉన్నప్పుడు.. పార్టీ ఇమేజ్ ను.. పార్టీ అధినేత మొదలు ముఖ్యనేతల వరకు ఇష్టారాజ్యంగా మాట్లాడిన అరాచకవాదులను శిక్షించే వేళలోనూ నిర్లక్ష్యం.. తప్పులు జరగటమా? అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సాధారణంగా తాము అభిమానించే.. ఆరాధించే పార్టీ అధికారంలో ఉన్న వేళలో.. పాలనలో చోటు చేసుకునే తప్పుల్ని.. వారి అభిమానులు.. కార్యకర్తలు కవర్ చేయటం.. పార్టీకి.. ప్రభుత్వానికి దన్నుగా నిలుస్తూ.. అధినేతను కవర్ చేయటం కనిపిస్తూ ఉంటుంది. కానీ.. తెలుగు తమ్ముళ్లు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.బాబు ప్రభుత్వంలో జరుగుతున్న తప్పుల్ని.. రాజకీయ ప్రత్యర్థుల కంటే బలంగా ప్రశ్నిస్తూ.. జరుగుతున్న పొరపాట్లను కడిగి పారేస్తున్న వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. మొన్నటికి మొన్న ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ గా వ్యవహరించిన జీవీ రెడ్డి చేత రాజీనామా చేయించటం.. అతడి విషయంలో పార్టీ అధినేత.. ముఖ్యమంత్రిచంద్రబాబు వ్యవహరించిన తీరును తెలుగుతమ్ముళ్లు సోషల్ మీడియాలో ప్రదర్శించిన ఆగ్రహం.. జీవీ రెడ్డికి దన్నుగా నిలిచిన తీరును చూసిన చాలామంది విస్మయానికి గురయ్యారు.వైసీపీ నేతలు.. కార్యకర్తలు.. అభిమానులు అయితే.. పండుగ చేసుకున్నారు. తాము చేయలేని డ్యామేజ్ ను తెలుగు తమ్ముళ్లే చేస్తున్నారంటూ మాట్లాడేసుకోవటం కనిపించింది. ఈ తీరును కొన్ని మీడియా సంస్థలు సైతం తప్పు పట్టాయి. అయితే.. తెలుగు తమ్ముళ్ల వాదన మరోలా ఉంది. తాము పార్టీకి.. ప్రభుత్వానికి విజిల్ బ్లోయర్లుగా ఉంటామని.. గతంలో పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు చేసిన తప్పుల్ని చూడనట్లుగా వ్యవహరించటం వల్లే భారీ డ్యామేజ్ జరిగి.. పాలనా పగ్గాలు సైతం చేజారాయని.. అందుకే ఈసారి అందుకు భిన్నంగా బాబు చేసే తప్పుల్ని ఎవరో కాదు.. తామే ముందు స్పందిస్తామని చెబుతున్నారు. ఒక రకంగా చంద్రబాబుకు విషయం నేరుగా అర్థమయ్యేందుకే తామిలా వ్యవహరిస్తున్నట్లుగా చెబుతున్నారు.

తప్పులు జరిగినప్పుడు చూడనట్లుగా వ్యవహరిస్తూ.. ఆ తప్పుల్ని పెంచి పెద్ద చేయటం నిజమైన అభిమాని చేసే పని కాదు. చంద్రబాబు మీద అభిమానం.. ఆయన చేసే తప్పుల మీద ఎందుకు ఉండాలి? ఆయనకు అసలు విషయం తెలిసేలా చేయటం మా కనీస కర్తవ్యం కదా? బాబు చేతిలో అధికారం లేనప్పుడు..ఆయన్ను జైల్లో పెట్టినప్పుడు రోడ్ల మీదకు వచ్చి పని చేసింది.. పోరాడింది టీడీపీ నేతలు కాదు. తామేనన్న విషయాన్ని మర్చిపోకూడదని చరిత్రను సైతం తవ్వి మరీ తమ వాదనను వినిపిస్తున్నారు తెలుగుతమ్ముళ్లు. ప్రభుత్వాలు చేసే తప్పులను కళ్లు మూసికొని ఏపీ జరగనట్లుగా ఉండమని.. న్యాయం వైపే ఉంటామన్న వాదన తెలుగు తమ్ముళ్లది. జీవీ రెడ్డి విషయంలో జరిగిన తప్పును సైతం అందుకు ఓపెన్ గా చంద్రబాబును విమర్శలతో ఉక్కిరిబిక్కిరి చేసినట్లుగా చెబుతున్నారు. పార్టీకి విధేయుడిగాఉండే జీవీ రెడ్డి ఒకవేళ నిజంగానే తప్పు చేస్తే.. పిలిపించుకొని పర్సనల్ గా కౌన్సెలింగ్ ఇవ్వాలి. పార్టీకి.. ప్రభుత్వానికి జరిగే ఇబ్బందిని అర్థమయ్యేలా చెప్పాలే తప్పించి.. రాజీనామా చేయిస్తారా? అన్న ప్రశ్నను సంధిస్తున్నారు.జీవీ రెడ్డి ఎపిసోడ్ ముగియక ముందే.. జైల్లో ఉన్న బోరుగడ్డ అనిల్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుంటే.. అధికారంలో ఉండి కూడా కంట్రోల్ చేయకపోవటం ఏమిటి? తప్పుడు వ్యాఖ్యలు చేయటమే కాదు.. నోటికి వచ్చినట్లుగా మాట్లాడిన బోరుగడ్డ జైల్లో ఉండి కూడా తన హవా నడిపించటం బాబు సర్కారు ఫెయిల్యూర్ కాకుండా ఇంకేం అవుతుంది? అని ప్రశ్నిస్తున్నారు. బోరుగడ్డ లాంటోళ్లు జైలుకు వెళ్లినప్పుడు.. చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటున్న వేళ.. ఏమేం జరుగుతున్నాయి? బోరుగడ్డ లాంటోళ్లు జైల్లో ఉన్నప్పుడు ఏమేం చేస్తున్నారన్న నిఘా పార్టీ తరఫు కానీ ప్రభుత్వం తరఫు కానీ లేకపోవటాన్ని తెలుగు తమ్ముళ్లు ప్రశ్నిస్తున్నారు.మొత్తంగా జీవీ రెడ్డి ఎపిసోడ్ లో ఏ తీరును తెలుగు తమ్ముళ్లు ప్రదర్శించారో... అలాంటి తీరునే బోరుగడ్డ ఎపిసోడ్ లోనూ తెలుగుతమ్ముళ్లు స్పందిస్తున్నారు. జైల్లో ఉన్నప్పుడు తనకు కావాల్సిన వారితో ఫోన్ లో స్వేచ్ఛగా ఎలా మాట్లాడారన్న ప్రశ్నతో పాటు.. ఇంత జరుగుతున్నా సీఎం చంద్రబాబుకు సమాచారం లేకపోవటం ఏమిటి? మీడియాలో కథనాలు వచ్చిన తర్వాత ఉలిక్కిపడటం ఏమిటి? ఈ నిర్లక్ష్యం? అలక్ష్యంపై సీరియస్ అవుతున్నారు తెలుగు తమ్ముళ్లు.

# స్టాక్ మార్కెట్ ను తీవ్రంగా దెబ్బ తీసిన టాప్ 4 అంశాలివే!




**అమెరికా :**ప్రపంచ మార్కెట్లు ప్రతికూలంగా ఉన్న వేళలోనూ రాణించిన భారత స్టాక్ మార్కెట్.. ఇటీవల కాలంలో తీవ్ర ఒడిదు డుకులకు లోను కావటమే కాదు.. నష్టాల సూచీ రికార్డు స్థాయిలో సాగటం తెలిసిందే. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది రోజులు నేలచూపులు చూసిన సూచీల దెబ్బకు స్టాక్ మార్కెట్ లో మదుపులరు సొమ్ము లక్షల కోట్లు రూపాయిలు ఆవిరి కావటం.. తోపు స్టాకులు సైతం షాక్ తిన్న దుస్థితి. ఇంతకూ ఇలాంటి పరిస్థితికి దారి తీసిన టాప్ 4 అంశాలేంటి? విదేశీ మదుపరులు అమ్మకాలు గడిచిన నాలుగేళ్లలో ఏ విధంగా ఉన్నాయి? లాంటి అంశాల్ని చూస్తే..స్టాక్ మార్కెట్ నేలచూపులు చూడటానికి దారి తీసిన 4 కీలక అంశాల్ని చూస్తే.. 1. బారత్ సహా పలు దేశాల ఉత్పత్తులపై టారిఫ్ లను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటిస్తున్న నేపథ్యంలో వాణిజ్య ఉద్రిక్తతలు అంతకంతకూ ఎక్కువ అవుతున్నాయి. ఇది ప్రధానంగా మదుపరుల ఆందోళనకు కారణం. 2.. దేశీయంగా నిరుత్సాహకరంగా వెలువడిన కార్పొరేట్ ఫలితాలు సెంటిమెంట్ ను మరింత దారుణంగా దెబ్బ తీశాయి. దీంతో.. పరిస్థితులు మరింత క్లిష్టమైన పరిస్థితికి తెర తీస్తున్నాయి. 3. డాలర్ తో పోలిస్తే రూపాయి మారక విలువ క్షీణిస్తున్న నేపథ్యంలో ఇక్కడ అమ్మకాలు జరుపుతున్న ఎఫ్ పీఐలకు లభించే ప్రతిఫలం తగ్గుతోంది. మూలధన లాభాల పన్ను కూడా విదేశీ మదుపర్లను నిరుత్సాహానికి గురి చేస్తోంది. ఈ కారణంతోనే ఇక్కడ స్టాక్స్ అమ్మేసి.. పన్నుభారం లేని మార్కెట్లకు తమ పెట్టుబడులను తరలిస్తున్నారు. 4. పెద్ద వ్యాపారాలకు అండగా చైనా సర్కారు తీసుకుంటున్న నిర్ణయాలు.. అక్కడి స్టాక్స్ విలువలు అందుబాటులో ఉన్నాయన్న అంచనాలు విదేశీ మదుపరులను.. మన దగ్గర పెట్టుబడులు పెట్టే వారిని డ్రాగన్ దేశం ఆకర్షిస్తోంది. దీంతో.. విదేశీ పెట్టుబడులు ఇక్కడి నుంచి అక్కడకు తరలి వెళుతున్నాయి. ఏడాది క్రితంతో పోలిస్తే హాంగ్ సెంచ్ సూచీ 23.48 శాతం రాణిస్తే.. దేశీయ నిఫ్టీ 5 శాతం నష్టపోవటమే దీనికి నిదర్శనం.మరి.. ఎంతకాలం ఇలాంటి పరిస్థితి ఉంటుంది? అన్నది ప్రధాన ప్రశ్న. మార్కెట్ వర్గాలు.. నిపుణుల అంచనాల్ని చూస్తే.. ఇదేమీ దీర్ఘకాలం సాగదని చెబుతున్నారు. ఎందుకంటే.. చైనా కార్పొరేట్ సంస్థల ఫలితాలు 2008 నుంచి అంతగా రాణించకపోవటమే దీనికి కారణంగా చెబుతున్నారు. డాలర్ ఇండెక్స్ క్షీణత నేపథ్యంలో మన స్టాక్ మార్కెట్లో విదేశీ మదుపరుల అమ్మకాలు తగ్గుతాయన్న అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే.. దీనికి ఎంత కాలం పడుతుందన్న దానిపై మాత్రం స్పష్టత ఇవ్వట్లేదు.మరోవైపు విదేశీ మదుపరులు పెడుతున్న పెట్టుబడులు.. అమ్మకాల్ని చూస్తే.. 2022లో నికర విక్రయాలు రూ.1.21లక్షల కోట్లు ఉంటే.. 2023లో నికర కొనుగోళ్లు రూ.1.71 లక్షల కోట్లు ఉన్నాయి. 2024లో నికర పెట్టుబడులు భారీగా తగ్గాయి. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది కేవలం రూ.427 కోట్లకు పరిమితం కావటం గమనార్హం. ఈ ఏడాది విషయానికి వస్తే.. ఇప్పటివరకు అంటే.. రెండు నెలల పది రోజుల కాలానికి (సుమారుగా 70 రోజులు వేసుకోండి) విదేశీ మదుపరులు అమ్మేసిన స్టాకుల విలువ రూ.1.37 లక్షల కోట్లు. ఇదే.. మార్కెట్ సెంటిమెంట్ ను దారుణంగా దెబ్బ తీసి.. సూచీలు నేలచూపులు చూసేలా చేశాయి. స్టాక్ మార్కెట్ బేర్ మనే పరిస్థితులకు కారణమయ్యాయి.

# కాంగ్రెస్ అభ్యర్థులు ముగ్గురు ఆణిముత్యాలేనా?



**నల్గొండ జిల్లా :**ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల వేళ దెబ్బ పడిన తెలంగాణ అధికారపక్షం.. అపకీర్తిని మూటకట్టుకుంది. అధికారం చేతిలో ఉన్న వేళలోనూ సిట్టింగ్ సీటును చేజార్చుకోవటం వెనుక పక్కా కసరత్తు జరగలేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. దీనికి అగ్రనాయకత్వం మొదలు రాష్ట్ర నాయకత్వం వైఫల్యాలే ఓటమికి కారణాలుగా భావిస్తున్న పరిస్థితి. ఇలాంటి వేళ.. తాజాగా జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల(ఎమ్మెల్యేల కోటా)కు అభ్యర్థుల ఎంపిక ఎలా సాగుతుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. సంఖ్యా బలాన్ని పరిగణలోకి తీసుకుంటే నాలుగు స్థానాల్లో పోటీ చేసే వీలున్నా.. మిత్రధర్మాన్ని పాటిస్తూ మూడు స్థానాలకు పరిమితం కావటం తెలిసిందే. తాజాగా ప్రకటించిన అభ్యర్థులు ముగ్గురు ముగ్గురే అన్న మాట వినిపిస్తోంది. పార్టీని నమ్ముకొన్న వారు.. పార్టీకి సుదీర్ఘకాలంగా విధేయతతో వ్యవహరించిన వారికే కేటాయింపులు జరిపారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ ముగ్గురు అభ్యర్థుల బ్యాక్ గ్రౌండ్ ను.. పార్టీ విషయంలో వారు వ్యవహరించిన తీరును చూస్తే ఈ విషయం అర్థమవుతుందని చెప్పాలి.

కొందరు రాజకీయ నేతలు ఎంత కష్టపడినా.. లక్ మాత్రం ఉండదు. ప్రతికూల పరిస్థితుల్లో టికెట్ వచ్చి ఓడిపోవటం.. పార్టీకి అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడు పార్టీ టికెట్ ఇవ్వకపోవటం లాంటివి జరుగుతాయి అలాంటి కోవలోకే వస్తారు అద్దంకి దయాకర్. తాజాగా జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ వర్గానికి చెందిన అద్దంకి దయాకర్ కు టికెట్ కేటాయింపు విషయం వెల్లడైనంతనే.. పార్టీలోని అన్ని వర్గాల నుంచి వచ్చిన మాట.. ఎట్టకేలకు న్యాయం జరిగిందని. ఎందుకంటే.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో తుంగతుర్తి అసెంబ్లీ టికెట్ ఆయనకే కేటాయిస్తారన్న ప్రచారం సాగింది.అనూహ్య పరిణామాలతో అద్దంకి దయాకర్ కు కాకుండా సామేల్ కు టికెట్ దక్కింది. కట్ చేస్తే.. 2024 లోక్ సభ ఎన్నికల్లో వరంగల్ టికెట్ ఇస్తామని పార్టీ మాట ఇచ్చినా అది కూడా నెరవేరలేదు. చివర్లో హ్యాండ్ ఇచ్చిన పరిస్థితి. దీంతో.. పని చేసి.. పార్టీకి వినయవిధేయతలతో వ్యవహరించే వారికి టికెట్లు ఇవ్వరా? అన్న ప్రశ్న తలెత్తింది.ఈ విమర్శలకు తాజాగా అభ్యర్థిగా ఎంపిక చేస్తూ ఫుల్ స్టాప్ పెట్టేసింది కాంగ్రెస్ అధినాయకత్వం. 1971 ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నెమ్మికల్ గ్రామంలో పుట్టిన అద్దంకి ఉన్నత విద్యావంతుడు. పీహెచ్ డీ పూర్తిచేసిన ఆయన 2014, 2018లో తుంగుర్తి అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడారు. పీసీసీ అధికార ప్రతినిధిగా పని చేసిన ఆయన ఎట్టకేలకు ఈ ఎన్నికలతో ప్రజాప్రతినిధి కానున్నారని చెప్పాలి.

ఎస్టీ వర్గానికి చెందిన శంకర్ నాయక్ 1972లో ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కేతావత్ తండాలో పుట్టారు. వ్యవసాయం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చిన ఆయన 1998 - 2001 వరకు దామెరచర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేశారు. 2001, 2014 స్థానిక ఎన్నికల్లో దామెరచర్ల జనరల్ సీటు నుంచి జెడ్పీటీసీ సభ్యుడిగా ఎన్నికైన ఎస్టీగా ఆయనదో హిస్టరీ. 2006-11 వరకూ దామెరచర్ల మండల పరిషత్ అధ్యక్షుడిగా.. 2011-14 వరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా.. 2016-19 వరకు మిర్యాలగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా.. 2019 నుంచి నల్గొండ డీసీసీ అధ్యక్షుడిగా పని చేస్తున్నారు.ప్రజల్లో పేరుతో పాటు.. అగ్రనాయకురాలిగా గ్లామర్ ఉన్నప్పటికీ రాజకీయంగా సరైన స్థానానికి ఎదిగే విషయంలో విజయశాంతి ఎదురుదెబ్బలు తగులుతూనే ఉన్నాయి. సొంతంగా పార్టీ పెట్టినప్పటి నుంచి వివిధ పార్టీల్లో పని చేసినప్పటికి ఆమెకు సరైన పదవులు దక్కలేదు. ఎన్నికల్లో గెలిచినా.. ఆమె తీసుకున్న నిర్ణయాల కారణంగా ఆమెకు దక్కాల్సిన పదవులు దక్కలేదని చెప్పాలి. బీఆర్ఎస్.. బీజేపీలో పని చేసిన ఆమె.. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కాస్త ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె..చెబుతారు.

# వైసీపీ ఎమ్మెల్యే '11 ప్లేయర్స్' ట్వీట్..




**అమరావతి:**టీమ్ ఇండియా గత రాత్రి ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుత విజయాన్ని సాధించింది, 12 సంవత్సరాల తర్వాత ఆ ప్రతిష్టాత్మక ట్రోఫీని ముద్దాడింది. దీంతో దేశమంతా ఈ చారిత్రాత్మక విజయాన్ని సంబరాలు చేసుకు ంటుండగా, వైఎస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా ఈ అవకాశాన్ని తమకు అను కూలంగా మలచుకోవడానికి ప్రయ త్నిం చారు.వైసీపీ యెర్రగొండపాలెం ఎమ్మెల్యే టి. చంద్రశేఖర్ భారత జట్టు 11 మంది ఆటగాళ్లతో ఎలాంటి కూటములు లేకుండా గెలిచిందని 100 కోట్ల మంది భారతీయులకు గర్వకారణమైందని పేర్కొన్నారు. "ఎవరి పొతులేకుండా ఇండియా 11 మెంబర్స్ తో నిజాయితీగా కప్ గెలిచింది. 4 సంవత్సరాల తర్వాత ఏపీలో ఇదే రిపీట్ అవుతుంది," అని ఎమ్మెల్యే తన ట్వీట్‌లో రాశారు.ఇక్కడ ఎమ్మెల్యే అర్థం చెప్పాలనుకున్నది.. భారత జట్టు ఎలాంటి కూటములు లేకుండా గెలిచిందని, '11' సంఖ్య తాము కలిగిన ఎమ్మెల్యే సీట్ల సంఖ్యకు సంకేతమని.. అయితే ఆయన పార్టీ కార్యకర్తల్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చేసిన ఈ ప్రయత్నం, అందుకు విరుద్ధంగా ట్రోలింగ్‌కు గురైంది.ఎన్డీయే కూటమి మద్దతుదారులు సరదాగా స్పందిస్తూ, "టీమ్ ఇండియా 'వై నాట్ 175' అనలేదు కదా.. చివరికి 11 ఆటగాళ్లతోనే గెలిచింది," అని వ్యంగ్యంగా కామెంట్ చేశారు. మరొకరు "క్రికెట్‌కి, రాజకీయాలకి పోలిక తెలియని ఈ ఎమ్మెల్యే, స్పోర్ట్స్‌లో కూటములు ఉండవని కూడా తెలియదా?" అని చమత్కరించారు.వైసీపీ ఎమ్మెల్యే పార్టీ వైసీపీకి బూస్ట్ ను ఇవ్వాలనే ఉద్దేశంతో చేసిన ఈ ట్వీట్, సాక్షాత్తూ ఆయనకే ఎదురుదెబ్బ తగిలినట్టైంది.. టీమ్ ఇండియా అందరి ప్రశంసలు అందుకుంటుండగా ఈ ఎమ్మెల్యే ట్వీట్ మాత్రం సోషల్ మీడియాలో ట్రోలింగ్‌కు గురవుతోంది.అందుకే అంటారు.. ఏదైనా కానీ సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా దాని పూర్వపరాలు తెలుసుకొని పోస్టులు పెట్టాలి.. లేదంటే ఇలానే ఎదురుదెబ్బలు తగిలే అవకాశాలు ఉంటాయి.

# శంషాబాద్ లో త్రుటిలో ఘోర ప్రమాదం తప్పింది



**శంషాబాద్ :**పైలెట్ చాకచక్యంతో పాటు..చివరి నిమిషంలో అధికారుల అలెరు ్టతో ఘోర విషాదం త్రుటిలో తప్పింది. విన్నంతనే ఒళ్లు గగుర్పాటుకు గురి చేసే ఈ ఉదంతంలో ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇప్పటివరకు శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరకల్లేవు. ఇంతకూ అసలేం జరిగిందంటే..ఆదివారం ఉదయం గోవా నుంచి ఇండిగో ఎయిర్ లైన్స్ 6ఈ-6973 విమాన సర్వీస్ 150 మంది ప్రయాణికులతో శంషాబాద్ మీదుగా వైజాగ్ బయలుదేరి వెళ్లాలి. ఈ క్రమంలో శంషాబాద్ ఎయిర్ పోర్టులో ల్యాండింగ్ చేయటానికి ఏటీసీ అధికారులు అనుమతించారు. పైలెట్ సైతం విమానం హైడ్రాలిక్ గేర్ ను సిద్ధం చేశారు.విమాన సర్వీస్ ను డౌన్ చేసిన పైలట్ అప్పటికే రన్ వే మీద టేకాఫ్ తీసుకోవటానికి సిద్ధంగా ఉన్న మరో విమానాన్ని గుర్తించారు. ముంచుకొస్తున్న అపాయాన్ని గుర్తించిన పైలట్..క్షణంలో వెయ్యో వంతు అన్నంత వేగంగా అప్రమత్తమయ్యాడు. వెంటనే తన ఫ్లైట్ ను గాల్లోకి లేపాడు.దీంతో.. పెను ప్రమాదం త్రుటిలో తప్పించి.. పది నిమిషాలు గాల్లో చక్కర్లు కొట్టిన విమానం.. ఆ తర్వాత మరోసారి గ్రౌండ్ క్లియరెన్సు తీసుకొని సేఫ్ గా ల్యాండ్ చేశాడు. అసలేం జరిగిందో అర్థం కాని ప్రయాణికులు కంగారు పడ్డారు. అయితే.. ఎలాంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా దిగటంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ తర్వాత షెడ్యూల్ లో భాగంగా శంషాబాద్ నుంచి వైజాగ్ కు బయలుదేరి వెళ్లింది. ఈ మొత్తం ఎపిసోడ్ లో పైలట్ ను అభినందించాలి. అతగాడు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా.. చేసుకునేది.

# తెలంగాణాలో భానుడి ప్రతాపం.. వారంరోజుల్లో భగభగలే!

**నల్గొండ జిల్లా :**తెలుగు రాష్ట్రాలలో ప్రచండ భానుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ ఏడాది జనవరి చివరివారం నుండి ఎండలు ప్రారంభమయ్యాయి .ప్రస్తుతం మార్చి నెల మొదటి వారంలో రోజురోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతూ వచ్చాయి.ఉక్కపోతతో అల్లాడుతున్న జనంఇప్పుడు 11 దాటితే రోడ్డుమీదకు వెళ్లాలంటేనే జనం భయపడే పరిస్థితి వచ్చింది. భానుడి ప్రతాపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉదయం 9 గంటల నుండి ఎండలు మండుతున్నాయి. తీవ్రమైన ఎండలతో పాటుగా, వేడి గాలులు కూడా వీస్తున్నాయి. జనం ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. ఇప్పుడే ఉష్ణోగ్రతలు ఇలా ఉంటే రానున్న ఐదు రోజుల్లో మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.రానున్న ఐదు రోజుల్లో సగటు ఉష్ణోగ్రతలు 36 డిగ్రీల నుండి 40 డిగ్రీల మధ్య నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే నిన్న తెలంగాణ రాష్ట్రంలోని అనేక జిల్లాలలో ఎండలు దంచికొట్టాయి. నిన్న అత్యధి కంగా నల్గొండ జిల్లా చిట్యాల లో 39.8 డిగ్రీల సెల్సియస్ గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఈ వారం ఎండల తీవ్రత పెరుగుతుందని అంచ నామ రోవైపు హనుమకొండ, భూపాలపల్లి, కరీంనగర్, ఆసిఫాబాద్, మేడ్చల్, నారాయణపేట, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సూర్యాపేట, వనపర్తి, మహబూబాబాద్ జిల్లాలలో గరిష్ట ఉష్ణోగ్రత 39.7ీ గా నమోదైనట్టు వెల్లడించారు. ఇదిలా ఉంటే హైదరాబాద్ నగరంలోని 37ీ ఉష్ణోగ్రత నమోదైనట్టు సమాచారం. ఇక రాష్ట్రంలో ముందు ముందు మరింత ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.ఎండలలో జాగ్రత్తముఖ్యంగా ఎండాకాలంలో జాగ్రత్తలు తీసుకోకపోతే వడదెబ్బ తగిలే అవకాశం ఉందని వైద్యులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల మధ్య బయటకు వెళ్లకుండా ఉంటేనే మంచిదని సూచిస్తున్నారు. ఎండాకాలంలో డిహైడ్రేషన్ కు గురికాకుండా మజ్జిగ, కొబ్బరి నీళ్లు, జ్యూస్ తాగాలని చెబుతున్నారు.



# ఎంత సింపులో.. పెళ్లితోనే సింప్లిసిటీ చాటిన ఆ బీజేపీ యువ ఎంపీ



**బెంగళూరు :**పెళ్లంటే ఇప్పుడు పెద్ద ఆర్భాటం.. ఆకాశమంత పందిరి.. భూదేవి అంత విస్తరి వేసి అంగరంగ వైభవంగా చేస్తారు. అంబానీ ఇంటా అయితే ముందస్తు వేడుకల నుంచి పెళ్లి వేడుకల వరకూ కోట్లలో ఖర్చు. చార్టెడ్ ఫ్లైట్ లు.. భారీ భోజనాల, డెకరేషన్లు, విందులు వినోదాలు.. అబ్బో ఆ పెళ్లిళ్లు నభూతో నభవిష్యతి అన్నట్టుగా చేసుకుంటారు. కానీ ఓ యువ ఎంపీ మాత్రం అందరినీ ఆశ్చర్యపరిచాడు. తన పెళ్లిని సాదాసీదాగా చేసుకున్నాడు. అంతే కాదు.. అనవసరంగా ఖర్చు పెట్టుకోవద్దని తన పెళ్లికి వచ్చేవారికి ఓ పిలుపునిచ్చాడు.భారతీయ జనతా పార్టీ యువ ఎంపీ తేజస్వి సూర్య ఇటీవల చెన్నైకు చెందిన ప్రముఖ గాయని, శాస్త్రీయ సంగీత, భరతనాట్య కళాకారిణి శివశ్రీ స్కంద ప్రసాద్‌ను వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. వీరి రిసెప్షన్ ఆదివారం బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకకు ముందుగా తేజస్వి సూర్య ఒక కీలక విజ్ఞప్తి చేశారు. అదే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.తమ వివాహ సమయంలో అతిథులు భారీగా పూల బొకేలు తీసుకురావడంతో, పెళ్లి జరిగిన 24 గంటల్లోనే వాటిలో 85% పూలను పారవేయాల్సి వచ్చిందని తేజస్వి తెలిపారు.

# రిజల్ట్స్ టైం.. ఎదురు చూస్తున్న గ్రూప్-1 అభ్యర్థులు.. ఏ టైంకి అంటే ?




**హైదరాబాద్** :తెలంగాణలో గ్రూప్ 1 పరీక్షలు రాసి ఫలితాల కోసం ఎదురు చూస్తున్న అభ్య ర్థులకు టీజీపీఎస్సీ గుడ్ న్యూస్ ప్రకటి ంచింది. ఈరోజు ఫలితాలను విడుదల చేయనున్నట్లు వెల్లడించింది. గత ఏడాది అక్టోబర్ 21 నుంచి 27 వరకూ గ్రూప్-1 మెయిన్ పరీక్షలు జరిగాయి. మొత్తం 563 పోస్టులకు గానూ, 31,403 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలకు అర్హత సాధించారు. అభ్యర్థులు పొందిన ప్రాథమిక మార్కుల వివరాలను టీజీపీఎస్సీ వెల్లడించనుంది.ఫలితాల వెల్లడిలో భాగంగా తొలుత ప్రధాన పరీక్షల మార్కుల ప్రకటనతో గ్రూప్-1 తుది నియామక ప్రక్రియ ప్రారంభం కానుంది. ఆ తరువాత అభ్యర్థుల నుంచి రీకౌంటింగ్ ఆప్షన్లు స్వీకరించి, ఆ ప్రక్రియ ముగిసిన అనంతరం 1:2 నిష్పత్తిలో జాబితా వెల్లడించనుంది. అభ్యర్థులు సాధించిన మార్కుల వివరాలను టీజీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరచనున్నారు. అలానే మంగళవారం నాడు గ్రూప్-2 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్, 14న గ్రూప్-3 పరీక్షల జనరల్ ర్యాంకింగ్స్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించనుంది." పూజలు, యజ్ఞయాగాదులు షురూ"తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తరువాత మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలు ఇవే కావడం విశేషం. గ్రూప్-1 ఫలితాల విడుదలలో సమస్యలు ఎదురవ్వగా.. నెల క్రితం దాఖలైన రెండు పిటిషన్లను సుప్రీం కోర్టు కొట్టివేయడంతో ఫలితాల విడుదలకు మార్గం సుగుమమైంది.

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్ వద్ద కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్.. మరో ఇద్దరు ఆనవాళ్లు !


**శ్రీశైలం** :శ్రీశైలం ఎడమ కాలువ ప్రాజెక్టులో చోటు చేసుకున్న విషాద ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. గత నెల 22న జరిగిన ప్రమాదం కారణంగా ఎనిమిది మంది టన్నెల్లోనే చిక్కుకుపోయారు. వారంతా మృతి చెందగా వారి మృతిదేహాలను వెలికితీసేందుకు 17 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. సొరంగంలో చిక్కుకున్న వారిని ఒక్కొక్కరికిగా గుర్తిస్తున్నారు. ఆదివారం నాడు ఒక మృతదేహాన్ని గుర్తించి వెలికితీశారు.మృతదేహం ఎత్తు, చేతి కడియం సహా పలు ఆనవాళ్లను బట్టి పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్‌ప్రీత్‌సింగ్ గా గుర్తించారు. దాదాపు 12 గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని జాగ్రత్తగా వెలికితీశారు. అయితే ఇప్పుడు గురుప్రీత్ సింగ్ మృతదేహం లభ్యమైన చోటే మరో ఇద్దరి ఆనవాళ్లు గుర్తించినట్టు తెలుస్తోంది. నేడు ఇద్దరి మృతదేహాలను వెలికి తీసే అవకాశం ఉందని సమాచారం.గుర్‌ప్రీత్‌సింగ్ స్వస్థలం పంజాబ్ రాష్ట్రంలోని తరన్‌తరాన్. ఆయన రాబిన్స్



సంస్థలో 2022 నుంచి టీబీఎం ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. గుర్ ప్రీత్ కు భార్య రాజేందర్ కౌర్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వారంతా స్వస్థలంలో ఉండగా గుర్‌ప్రీత్ మాత్రం మూడేళ్లుగా దోమలపెంటలోని రాబిన్స్ క్యాంపులో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు.ప్రస్తుతం టన్నెల్‌లో గౌరావ్ పెనిట్రేటింగ్ రాడార్, క్యాడవర్ డాగ్స్ సాయంతో తవ్వకాలు కొనసాగుతున్నాయి. రాడార్, శునకాలు గుర్తించిన ప్రదేశాలను డీ1, డీ2, డీ3 ప్రాంతాలుగా విభజించి అధికారులు తవ్వకాలు చేపడుతున్నారు. గుర్ ప్రీత్ మృతదేహాన్ని డీ2 ప్రాంతంలోనే గుర్తించారు. గుర్‌ప్రీత్‌సింగ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.25 లక్షల పరిహారం అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. మృతదేహాన్ని స్వస్థలానికి తరలించనున్నట్లు తెలిపారు.ఇక డీ1, డీ3 ప్రాంతాల్లో 8 అడుగుల లోతు వరకు తవ్వకాలు కొనసాగుతున్నాయి. ఇనుప ప్లేట్లు, రాడ్స్ అడ్డుగా ఉండటంతో ప్లాస్మా కట్టర్ల సాయంతో వాటిని కత్తిరిస్తున్నారు. అలాగే రెస్క్యూ ఆపరేషన్ కు అడ్డుపడుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ కట్టింగ్, డీ వాటరింగ్ పనులు కూడా నిరంతరం జరుగుతున్నాయి. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రావడంతో.. దాని ద్వారా శిథిలాలను ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు.

# రైతుల ఖాతాల్లో రూ 20 వేలు అర్హతలు, ముహూర్తం పై తాజా ప్రకటన

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం మరో కీలక ప్రకటన చేసింది. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం అమలు పైన స్పష్టత ఇచ్చింది. ఇప్పటికే 2025-26 వార్షిక బడ్జెట్ లో ఈ పథకం అమలు కోసం ప్రభుత్వం నిధులు కేటాయించింది. అసెంబ్లీ వేదికగా ఈ పథకం అమలు ముమూర్తంతో పాటుగా అర్హతల పైన క్లారిటీ వచ్చింది. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగానే పథకం అమలు చేస్తామని ప్రభుత్వం తేల్చి చెప్పింది. అదే సమయంలో కౌలు రైతులకు అమలు విషయంలోనూ తమ వైఖరి స్పష్టం చేసింది.అన్నదాత సుఖీభవవ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నదాత సుఖీభవ పథకంపై కీలక ప్రకటన చేశారు. అసెంబ్లీ వేదికగా పథకం అమలు పైన స్పష్టత ఇచ్చారు. ఇప్పటికే ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం 2025-26 వార్షిక బడ్జెట్ లో రూ 9,400 కోట్లు కేటాయించింది. ఈ పథకం వచ్చే ఆర్ధిక సంవత్సరం మే నెలలో అమలు చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారు. ప్రతీ రైతుకు రూ 20 వేలు




అందిస్తామని చెప్పారు. కేంద్రం అమలు చేస్తున్న పీఎం కిసాన్ పథకం కింద రూ 6 వేలు రైతులకు అందుతున్నాయని వివరిం చారు. ఆ రూ 6 వేలు మినహాయించి... రూ 14వేల చొప్పున అర్హత ఉన్న ప్రతీ రైతు ఖాతాలో జమ చేస్తామని వెల్లడించారు. దాదాపు ఆరు లక్షల మంది రైతులు వెబ్ ల్యాండ్ లో పేర్లు నమోదు చేసుకోలేద న్నారు. ఈ పథకం అమలులో వారికి అమలు అయ్యేలా నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసారు. భూములు లేని వ్యవసాయ రైతులకు పథకం అమలు చేస్తామని వివరించారు. కౌలు రైతుల విషయంలో ప్రభుత్వం కసరత్తు చేస్తుందని చెప్పారు. నిరుపేద కౌలు రైతులకు ఈ పథకం అందుతుందని మంత్రి క్లారిటీ ఇచ్చారు. పీఎం కిసాన్ తరహాలోనే మూడు విడతల్లో అమలు చేయాలనేది ఏపీ ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. అందులో భాగంగా మే లో అమలు చేస్తామని మంత్రి అచ్చెన్న అసెంబ్లీలో స్పష్టం చేసారు. రాష్ట్రంలో దాదాపు 55 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా లబ్ధి జరుగుతుందని ప్రభుత్వం లెక్కలు వేస్తోంది.మార్గదర్శకాలుజిఅన్నదాత సుఖీభవ పథకం అర్హత ఉన్న అందరికీ అందిస్తామని మంత్రి అచ్చెన్న స్పష్టం చేసారు. పథకం విధి విధానాల పైన కసరత్తు జరుగుతోంది. అదే విధంగా వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. పంటలకు భీమా సౌకర్యంతో పాటుగా భూసార పరీక్షలు నిర్వహించి రైతులకు మద్దతుగా నిలుస్తామన్నారు. ఇక, ఇటు వైసీపీ అన్నదాత సుఖీభవ పథకం కింద బడ్జెట్ లో ప్రతిపాదించిన నిధుల పైన విమర్శలు చేస్తోంది. వైసీపీ హయాంలో కైలు రైతుల్లో అందరికీ ఈ పథకం అమలు కాలేదు. కూటమి ప్రభుత్వం ఈ పథకం అమలు కోసం ప్రకటించే మార్గదర్శకాల కోసం రైతులు వేచి చూస్తున్నారు.

# మంగళగిరికి లోకేష్ గుడ్ న్యూస్-ఫ్రీగా ఎలక్ట్రిక్ బస్సులో ప్రయాణం..!



**మంగళగిరి:**ఏపీ ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఇవాళ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పారు. నియోజకవర్గంలోని రెండు కీలక ప్రాంతాలకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ బస్సుల్లో ఇలా నియోజకవర్గం ప్రజలు ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పించారు. దీంతో మంగళగిరి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.0ఈరోజు మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను ప్రారంభించాను. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయి. నా విజ్ఞప్తి మేరకు మెగా ఇంజనీరింగ్ సంస్థ సిఎస్ఆర్‌మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రికల్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉండవల్లి నివాసంలో ఇవాళ జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో మంత్రి లోకేష్.. మెగా ఇంజనీరింగ్ సంస్థను ఒప్పించి నిధుల నుంచి బస్సులను సమకూరేలా చేశారు. దీంతో మెగా సంస్థ 2.4కోట్ల విలువైన రెండు అత్యాధునిక ఒలెక్ట్రా 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను ఇచ్చింది.ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డిజిపి ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు, పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7నుంచి రాత్రి 8గంటల వరకు ప్రయాణికులకు ఉచితంగా సేవలందిస్తుంది.కూటమిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కుంపటి రాజేస్తున్నాయా ? అసలేం జరుగుతోంది ? ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో ఒకసారి ఛార్జీ తో 150 కిలోమీటర్ల వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ , రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్, రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో కలిగి ఉంటాయి.

# కూటమిలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు కుంపటి రాజేస్తున్నాయా ? అసలేం జరుగుతోంది ?

**పిఠాపురం** :ఆంధ్రప్రదేశ్ లో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాలకు ఇటీవలే నోటిఫికేషన్ వచ్చింది. ఈ క్రమంలోనే కూటమి పార్టీలు అభ్యర్థులను కూడా ప్రకటించాయి. మొత్తం ఐదు స్థానాల్లో మూడు టీడీపీకి, ఒకటి జనసేనకు, మరొకటి బీజేపీ దక్కించుకున్నాయి. ముందుగా ఎమ్మెల్యే కోటా ఐదింటిలో జనసేన పార్టీ తరఫున కొణిదెల నాగబాబు దక్కించుకున్నారు. టీడీపీ తరఫున బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడుకు ఛాన్స్ ఇచ్చారు. చివరి నిమిషంలో భాజపా పెద్దల నుంచి ఒత్తిడి రావడంతో ఆ పార్టీకి ఒక సీటు కేటాయించారు. సోము వీర్రాజుకు బీజేపీ పెద్దలు అవకాశం ఇచ్చారు.ఇప్పటికే నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్లకు ఈరోజు చివరి రోజు కావడంతో కూటమికి చెందిన మిగిలి నలుగురు అభ్యర్థులు నామినేషన్లు వేశారు. టీడీపీ అభ్యర్థులు బీదా రవిచంద్ర, కావలి గ్రీష్మ, బీటీ నాయుడు, బీజేపీ అభ్యర్థి సోము వీర్రాజు అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తమ నామినేషన్ పత్రాలు సమర్పించారు. మార్చి 20న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనుండగా.. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు."ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను అనౌన్స్.. ఎవరికి ఛాన్స్ దక్కిందంటే ?"అయితే మరోవైపు ఎమ్మెల్సీ స్థానం కోసం ఆశపెట్టుకున్న నేతలు కొంత మేర అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. ఎమ్మెల్సీ స్థానం ఆశించిన వారిలో సుమారు 25 మంది ఉన్నారు. వారిలో దాదాపు 10 మంది మాత్రం సీరియస్‌గా ప్రయత్నాలు చేయగా..




పలువురు మాత్రం ఏకంగా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను సైతం తమ మద్దతుదారులతో కలిసి అవకాశం ఇవ్వాలని కోరారు. అయితే ఛాన్స్ దక్కించుకొని నేతల్లో ముఖ్యంగా హర్ట్ అయిన వారిలో పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ, మాజీ మంత్రి జవహర్, దువ్వారపు రామారావు, టీడీ జనార్ధన్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.సదరు నేతలను ఇప్పటికే పార్టీ పెద్దలు సైతం ఫోన్ లో మాట్లాడి సర్దిచెప్పారని అంటున్నారు. ఈసారి అవకాశం దక్కని వారికి 2027లో ఏడు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ అవుతాయని అప్పుడు అవకాశం కల్పిస్తామని ఆశావహులకు పార్టీ పెద్దలు చెబుతున్నారు. ఇక లేటెస్ట్ గా ఈ విషయంపై మాజీ ఎమ్మెల్యే వర్మ స్పందించారు. టీడీపీ అధినేత చంద్రబాబుతో 23 ఏళ్లుగా ప్రయాణం కొనసాగుతోందని.. తనకు పదవి రానంత మాత్రన బాధపడాల్సిన అవసరం లేదన్నారు. రాజకీయ సమీకరణాల కారణంగా పదవి ఇవ్వలేకపోయి ఉండొచ్చన్నారు. చంద్రబాబు తనకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తారని చెప్పారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తున్నానని వ్యాఖ్యానించారు.మరో వైపు ఎమ్మెల్సీ స్థానం ఆశించి భంగపడ్డ దేవినేని ఉమామహేశ్వరరావు సైతం ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై నోరు విప్పారు. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ఎన్నికైన కావలి గ్రీష్మ, బీధ రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడుకు దేవినేని ఉమా అభినందనలు తెలియజేశారు. శాసనమండలిలో పార్టీ. ప్రజల వాణిని వినిపించడంతో పాటు, ప్రతిపక్ష సభ్యుల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేసి వైసీపీ దుర్మార్గపు నిర్ణయాలను, అవినీతిని ఎండగట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ లుగా ఎన్నికైన కావలి గ్రీష్మ, బీధ రవిచంద్ర యాదవ్, బీటీ నాయుడు గార్లకు నా అభినందనలు?శాసనమండలిలో పార్టీ మరియు ప్రజల వాణిని వినిపించడంతోపాటు.. ప్రతిపక్ష కుటిల విమర్శలను తిప్పికొట్టడంలో సమర్థవంతంగా పనిచేసి వైసీపీ దుర్మార్గపు నిర్ణయాలను అవినీతిని ఎండగట్టడంలో ముందుం డాలనిఅయితే నేతలు బయటికి అంతా బాగానే ఉన్నట్టు చెబుతున్నప్పటికీ.. లోపల మాత్రం అసంతృప్తిగానే ఉన్నారని పొలిటికల్ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ప్రతిసారీ సమీకరణాలను దృష్టిలో పెట్టుకొని సొంత నేతలకు అన్యాయం జరుగుతోందని టీడీపీలోని మరో వర్గం సైతం ఓపెన్ గానే కామెంట్స్ చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. మొత్తానికి ఎమ్మెల్సీ ఎన్నికల వ్యవహారం కూటమి నేతల్లో ఒకింత కుంపటి రాజేసిందని తెలుస్తోంది. చూడాలఈ మరి రానున్న రోజుల్లో అయినా చంద్రబాబు టీడీపీ నేతలను సంతృప్తి పరుస్తారా లేదా అని...

# చట్ట వ్యతిరేక ద చర్యలను ఉపేక్షించం.. రామగుండం సీపీ అంబర్ కిశోర్ ఝా

**గోదావరిఖని:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం 24 గంటలు పని చేస్తామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పేర్కొన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ నూతన సీపీగా నియమితులైన అంబర్ కిషోర్ ఝా మొదటగా సాయుధ పోలీసుల వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయానికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం 24 గంటల పాటు పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. సత్ప్రవర్తన, మంచి నడవడిక కలిగిన వారికీ, ప్రజలకు ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. నూతన -టె-క్నాలజీని నేరాల నియంత్రణకు కృషి చేస్తామని, ల్యాండ్ మాఫియా, డ్రగ్స్, గంజాయి రవాణా పట్ల ఉక్కు పాదం మోపుతామన్నారు. కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌ల ప్రజల సహకారంతో ముందుకెళ్తామన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను త్వరిత గతిన పరిష్కరిస్తూ.. చట్ట పరిధిలో సామాన్య ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే నేరుగా అందుబాటు-లో ఉన్న డీసీపీలతోపాటు- తనను కూడా నెరుగా కలవొచ్చని వారికి అండగా పనిచేస్తామన్నారు.కాగా, 2009 ఐపిఎస్ బ్యాచ్ కు చెందిన అంబర్ కిషోర్ ఝా 2011లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఏఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్‌డీగా, అదనపు ఎస్పీగా పనిచేయడంతో పాటు- 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు- అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు. గతేడాది ఫిబ్రవరిలో డీఐజీగా పదోన్నతి పొంది రాచకొండ జాయింట్ సీపీగా పనిచేశారు. అనంతరం వరంగల్ సీపీగా పనిచేశారు.ప్రస్తుతం రామగుండం పోలీస్ కమీషనర్‌గా నియమించబడ్డారు. అంతకుముందు మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ కర్ణాకర్, పోలీస్ కమిషనరేట్‌కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పాగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# కోడెల చావు వెనుక విజయసాయిరెడ్డి ? పల్నాడులో ఫిర్యాదు..!



**పల్నాడు** :వైసీపీలో ఒకప్పుడు అంతా తానై చక్రం తిప్పిన విజయసాయిరెడ్డి తాజాగా రాజకీయాలకు గుడ్ బై చెప్పేసినా గత తప్పిదాలు మాత్రం ఆయన్ను వీడటం లేదు. ఇప్పటికే కాకినాడ పోర్టు వాటాల బదిలీ సహా పలు కేసుల్లో ఆయన పాత్రపై ఆరోపణలు, కేసులు ఉన్నాయి. ఇప్పుడు పల్నాడులో సాయిరెడ్డితో పాటు నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిపైనా ఇవాళ ఓ కేసు దాఖలైంది. దీంతో సాయిరెడ్డి మరోసారి తెరపైకి వచ్చారు.పల్నాడు ప్రాంతానికి చెందిన మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ లో ఆత్మహత్య చేసుకున్నారు. దీని వెనుక విజయసాయిరెడ్డితో పాటు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉన్నారని ఆరోపిస్తూ టీడీపీ నేతలు నరసరావుపేట పోలీసు స్టేషన్ లో ఇవాళ ఫిర్యాదు చేశారు. మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు, ఆయన కుమారుడు శివరామకృష్ణపై తప్పుడు కేసులు పెట్టించారని వీరిపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు."వైసీపీపై తొడగొట్టి - ఎమ్మెల్సీ సీటు పట్టిన గ్రీష్మ..!!"వీరు పెట్టించిన తప్పుడు కేసుల వల్ల మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆత్మహత్య చేసుకున్నారని ఫిర్యాదులో టీడీపీ నేతలు ఆరోపించారు. 2019లో కోడెలకు లంచం ఇచ్చినట్లు వీరు మాజీ రంజీ క్రికెటర్ నాగరాజుతో తప్పుడు కేసు పెట్టించారని టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. నరసరావుపేట టు టౌన్ పిఎస్ లో ఈ ముగ్గురిపై టీడీపీ నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

న్యూస్-9 తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థిని మరణం పట్ల ఉన్నత అధికారులతో విచారణ జరపించాలి

**ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఆడ నర్సింగ్ రావ్**



**ఆదిలాబాద్:మార్చ్10,**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ పిడి ఎస్యు ఆధ్వర్యంలో కొమురం భీమ్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియ సమావేశం లో ఏవిఎస్పి రాష్ట్ర కన్వీనర్ ఆడ నర్సింగ్ రావ్ మాట్లాడుతూ.. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి బాలిక అనుమానస్పద మృతి. ఇప్పటికి విద్యాశాఖ మంత్రి లేక పోవడం,సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నేలరాలుతున్న పసిప్రాణాలు.భావి భారత పౌరులు ఇప్పటికి గురుకులాల్లో 83 మంది మరణించారని గురుకు లాల్లో, ఆశ్రమ పాఠశాలలో పసిపిల్లలు పిట్టల్లా రాలిపోతున్నా పట్టించుకోని ప్రభుత్వం యంత్రాంగం. ఇప్పటికైనా స్పందించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థిని మృతి చెందడం పట్ల తక్షణమే ఉన్నత అధికారులతో విచారణ జరిపి,బాధ్యులైన వారిపైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక పాఠశాలలో ఇప్పటికి చాలా మంది విద్యార్థులు మర ణించిన, రాష్ట్ర ప్రభుత్వంఎలాంటి చర్యలు చెప్పట్ట కపోవడం విచారకరమని అన్నారు.రాష్ట్రంలోని ఆశ్రమ పాఠశాలలు పైన ప్రభుత్వం ,గిరిజన సంక్షేమ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గిరిజన విద్యార్థుల ప్రాణాలకు విలువ లేదా అని ప్రశ్నించారు..నాణ్యమైన ఆహారం,మౌళిక సౌకార్యా లు,నాణ్యమైన విద్య అందని ద్రాక్షగా మారిందని ఆవేధన వ్యక్తం చేశారు.9వ తరగతి విద్యార్థిని మరణా నికిగల కారణాలను రాష్ట్ర ప్రభుత్వం,ఆధికారయంత్రంగం బహిర్గతం చేయాల న్నారు. విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభు త్వం ఉద్యోగంతో పాటు, 50 లక్షల రూపాయాల ఎక్స్ గ్రేషియా(ఆర్థిక సహాయం అందించాలని) డిమాండ్ చేశారు.రాష్ట్రం లో విధ్యార్థులు చనిపోతున్నా ప్రభుత్వానికి ప్రభు త్వంలోని ప్రజా ప్రతి నిధులకు ఎలాంటి చలనం లేదన్నారు. రాష్ట్ర ప్రభు త్వం స్పందించకుంటే విధ్యార్థుల మరణాల పైన తప్పకుండ ఆందోళన కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని అన్నారు.విధ్యా ర్థుల మరణాలు అనేకం జరుగుతున్నా ప్రభుత్వం మాత్రం తమకు ఎలాంటి సంబంధం లేదు అనుట్లు వ్యవహరించిడం సిగ్గు మాలిన చర్య అని విమ ర్శించారు. మరణించిన 9వ తరగతి విద్యార్థినికి న్యాయం చేయకపోతే ఉట్నూర్ ఐటిడిఏ ముందు ఆందోళన కార్యక్రమం నిర్వ హిస్తామన్నారు.ఈ కార్య క్రమంలో ఆదివాసి విద్యార్థి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కన్వీనర్ ఆడ నర్సింగ్ రావ్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సిడం సాయి కుమార్,జిల్లా నాయకులు తొడసం రాము, మాడవి రవి, కొడప ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఐనం గ్రామంలో గౌతమ బుద్ధునివిగ్రహ ఆవిష్కరణ

**సిర్పూర్ తాలూకా బౌద్ధ మహాసభ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో**



**దహెగాం:మార్చి 10,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం దహెగాం మండలంలోని అయినం గ్రా మంలో తథాగత్ భగవాన్ గౌతమ బు ద్ధుని విగ్రహ ఆవిష్కరణ సిర్పూర్ తాలూక బౌద్ధ మ హాసభ కమిటీ గ్రామస్తుల ఆధ్వర్యం లోఘనంగా ఆవిష్కరణ నిర్వహించారు.అనంతరం పూజ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధమసభ తాలూక అధ్యక్షులు కొండ గుర్ల దేవాజి,
ఉపాధ్యక్షులు చారి గోవిందరావు, సమాత సైనిక్ దళ్ జిల్లా నాయకులు డి, సునీల్., బి ఎస్ ఐ జిల్లానా యకులు మూర్మాడి. నర్స య్య. కొండగుర్ల. మారుతి. దుర్గం. వెంకటేష్, బౌద్ధ బాంధవులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

## బొల్లారం గ్రామంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెల్గపురి కరుణాకర్ రావు జన్మదిన వేడుకలు



**గుర్రంపోడు :మార్చి 10** :నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామంలో వికేఆర్ కన్స్ట్రక్షన్ అధినేత వెలగపూరి కరుణాకర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని,అష్ట - ఐశ్వర్యాల కలగాలని,నిండు నూరేళ్లు జీవించాలని, ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలని బొల్లారం గ్రామంలో సోమవారం నాడు టపాకాయలు పేల్చి, స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బొల్లారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్కెట్ చైర్మన్



**:-తొర్రూర్** :మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోలేపల్లి గ్రామానికి చెందిన పయ్యావుల ప్రవీణ్ వెన్నెల ను తొర్రూర్ మార్కెట్ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి సోమవారం పోలేపల్లి గ్రామంలో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, చర్లపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు నాగిరెడ్డి, వాసురెడ్డి, ఎర్రమల శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎద్దు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన జాహ్నవి నృత్య ప్రదర్శన



**-తొర్రూరు** :తొర్రూరు వాసి జాహ్నవి పేరిణి నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంది. తాజాగా హనుమకొండలో జరిగిన గన్నూరు ప్రసాద్ శిలాక్షర పుస్తకావిష్కరణ కార్యక్రమంలో భాగంగా జాహ్నవి నృత్య ప్రదర్శన చేసింది. కళాభిమానుల నడుమ ప్రదర్శించిన పేరిణి సాంప్రదాయ నృత్య ప్రదర్శన ఆద్యంతం ఆహుతులను ఆకట్టుకుంది. విద్యార్థి నృత్య ప్రదర్శనను తిలకించిన జాతీయ సాహిత్య పరిషత్ పూర్వ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి విద్యార్తిని ప్రత్యేకంగా అభినందించి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. నేటితరం విద్యార్థులు సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు నేర్చుకోవడం అవసరమని, భారతీయ సంస్కృతిలో సాంప్రదాయ నృత్య ప్రదర్శనలకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. జాహ్నవి మాస్టర్ రాజేందర్ వద్ద పేరిణి నృత్య శిక్షణ పొందింది.జాహ్నవి గతంలో రవీంద్ర భారతి, భద్రాచలంలో నృత్య ప్రదర్శనలు ఇచ్చి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సాధించింది. ఎన్ఎస్ఎన్ కళాక్షేత్రం నృత్య పోటీల్లో పాల్గొని నాట్యం మయూరి పురస్కారాన్ని దక్కించుకుంది.

## కాకిరాల దుర్గ భవానికి ఏపీజే అబ్దుల్ కలాం పరిశోధన అవార్డు



**-తొర్రూర్** :మండలంలోని సోమారం గ్రామా నికి చెందిన కాకిరాల దుర్గాభవాని ప్రతిష్టాత్మక తమిళనా డులోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం నుండి ఏపీజే అబ్దుల్ కలాం పరిశోధన అవార్డును అందుకున్నారు. దుర్గ భవాని చేస్తున్న పరిశోధన ప్రయ త్నాల్లో భాగంగా ఈ అవార్డును ప్రధానం చేసినట్లు తెలిపారు. నా పరిశోధనను గుర్తించి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కి కృతజ్ఞతలు తెలిపారు ఈ గుర్తింపు కేవలం ఒక విజయం మాత్రమే కాదు ఎస్ఆర్ఎం లోని నిర్వహణ అధ్యాపకుల మరియు తోటి పరిశోధకులు నుండి ప్రేరణ మరియు మద్దతు ప్రోత్సానికి నిదర్శనమని అన్నారు. యూనివర్సిటీ అధ్యాపక బృందం అందించిన అమూల్యమైన మార్గదర్శకత్వం వనరులు మరియు అవకాశాలు అందించకపోతే ఈ అవార్డు సాధ్యం అయ్యేది కాదు అని పరిశోధన నైపుణ్యం మరియు ఆవిష్కరణలను పెంపొందించడంలో వారి నిబద్ధతకు ధన్యవాదాలు తెలిపారు. నేను సాగిస్తున్న పరిశోధనలు నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నప్పుడు జ్ఞానం మరియు శాస్త్రీయ పురోగతి ద్వారా భారతదేశాన్ని శక్తివంతం చేయాలని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నుండి నేను ప్రేరణ పొందాను అని ఈ అవార్డు విద్య మరియు శాస్త్రీయ సమాజానికి అర్థవంతంగా దోహదపడాలనే నా సంకల్పాన్ని బలపరుస్తారని అన్నారు. ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ మరియు నిరంతర ప్రేరణకు మూలంగా ఉన్న తల్లిదం డ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిభావంతులను గుర్తించి నిర్వహించిన మండలవాసి దుర్గ భవాని పరిశోధనలను గుర్తించిన ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం అవార్డు ప్రధానం చేశారు. ఈ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, రానున్న రో జుల్లో పరిశోధనలు నిర్వహించేందుకు ఈ పురస్కారం దోహదపడుతుందని ఆమె తెలిపారు.

## సలామ్ భారత్: గంటలో అమెరికాను తాకే బ్రహ్మాస్త్రం!





**హైదరాబాద్ : మార్చి 10**
భారత్ అద్భుతం చేసింది. 1500 కిలోమీటర్ల రేంజుతో గంటకు 12,144 కిలోమీటర్లవేగంతో దూసుకెళ్లే ఆధునిక బ్రహ్మాస్త్రాన్ని రూపొంది ంచింది. ఢిల్లీ నుంచి వాషింగ్టన్కు ఇది గంటలో చేరుకోగలదు. ఈ లాంగ్ రేంజ్ యాంటీ షిప్ మిస్సైల్ 2023, నవంబర్ 16న డి ఆర్ డిఓ విజయవంతంగా పరీక్షించింది. తాజాగా మరోసారి సత్తా చూపింది. ధ్వని కన్నా 10 రెట్లు అంటే సెకనుకు 3.37 కిలోమీటర్లు వెళ్లగలదు. ముంబై నుంచి కరాచీకి 5ని.ల్లో వెళ్తుంది. చైనా, యూఎస్ కన్నా ఇదే బెస్ట్.

## ఏసీ కిందే నిద్రిస్తున్నారా? మిమ్మల్ని వెంటాడే డేంజర్ జబ్బులు ఇవే.. జాగ్రత్త మరి!

వేసవి కాలం వచ్చిందంటే చాలు, ఉక్కపోత, అధిక వేడి. ఈ అధిక ఉష్ణోగ్రతల నుండి ఉపశమనం పొందడానికి చాలా మంది ఏసీ (ఎయిర్ కండీషనర్)ని ఆశ్రయిస్తారు. క్రమంగా ఏసీలకు అలవాటు పడిపోతాం. చల్లని గాలిలో హాయిగా నిద్రపోవడం ఎంతో ఉత్సాహంగా ఉంటుంది. కానీ, అదే పనిగా ఏసీ కిందే నిద్రపోవడం వల్ల కలిగే అనర్థాలు మీకు తెలుసా? ఈ విషయంపై అవగాహన పెంచుకోవడం చాలా అవసరం. ఎందుకంటే, ఏసీ వాడకం పెరిగే కొద్దీ, దానితో పాటు వచ్చే ఆరోగ్య సమస్యలు కూడా పెరుగుతున్నాయి. అవేంటో ఇక్కడ చూద్దాం..శ్వాసకోశ సమస్యలు:ఏసీ గాలి సహజమైన గాలిలా ఉండదు. అది చల్లగా, పొడిగా ఉండటం వలన ముక్కులోని శ్లేష్మ పొరలు ఎండిపోయి, ముక్కు దిబ్బడ ఏర్పడుతుంది. గొంతులోని సహజ తేమను ఏసీ గాలి పీల్చేయడం వలన గొంతు నొప్పి, గొంతులో గరగర వంటి సమస్యలు వస్తాయి. ఆస్తమా ఉన్నవారిలో ఏసీ వాడకం వలన లక్షణాలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది. చల్లని గాలి శ్వాసనాళాలను కుదించి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలిగిస్తుంది. ఏసీ ఫిల్టర్లలో దుమ్ము, ధూళి, పుప్పొడి వంటివి చేరి, అదే గాలి అలెర్జీలకు కారణమవుతాయి.ఏసీ గాలి చర్మంలోని సహజ తేమను హరించి, చర్మాన్ని పొడిగా మారుస్తుంది. దీని వలన దురద, చర్మం సాగడం వంటి సమస్యలు వస్తాయి. ఏసీ వాడకం వలన చర్మం పొడిబారడం, స్వేద గ్రంథులు మూసుకుపోవడం జరిగి, మొటిమలు వచ్చే అవకాశం ఉంది. ఎగ్జిమా వంటి చర్మ సమస్యలు ఉన్నవారికి ఏసీ వాడకం వలన చర్మం మరింత పొడిబారి, దురద, మంట ఎక్కువ అవుతాయి.కంటి సమస్యలు:ఏసీ గాలి కళ్ళలోని తేమను ఆవిరి చేయడం వలన కళ్ళు పొడిబారతాయి. దీని వలన కళ్ళు దురద, మంట, ఎరుపుదనం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఏసీ గాలిలో ఉండే దుమ్ము, ధూళి కంటికి చేరి కండ్లకలక వచ్చే ప్రమాదం ఉంది. ఏసీ గదిలో చల్లగా ఉండటం వలన దాహం వేయకపోవచ్చు.



## భోజనం చేశాక ఈ పనులు చేస్తున్నారా అయితే డేంజర్



ఆరోగ్యంగా ఉండాలంటే ఆహార నియమాలు పాటించాలి. ఆహారాన్ని ఏ సమయంలో తినాలి? ఎంత మొత్తంలో తినాలి? తిన్న తర్వాత ఏం చేయాలి? ఏం చేయకూడదు? అనేది ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలి. మనలో చాలామంది తిన్న తర్వాత ఏం చేయకూడదు అనేది తెలుసుకోకుండా ఏది పడితే అది చేస్తూ ఉంటాం. దీనివల్ల మన ఆరోగ్యం పాడవుతుంది.భోజనం చేశాక ఈ పనులు చెయ్యొద్దుభోజనం చేసిన తర్వాత మనం చేయకూడని పనులు చేస్తే అది మన జీర్ణ ప్రక్రియ పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే భోజనం తిన్న వెంటనే చేయకూడని కొన్ని పనులను ప్రస్తుతం మనం తెలుసుకుందాం. భోజనం తిన్న వెంటనే చాలామందికి కాఫీ, టీ తాగే అలవాటు ఉంటుంది. ఇలా తిన్న తర్వాత కాఫీలు, టీలు తాగడం ఏమాత్రం మంచిది కాదు.ఈ విధంగా చేస్తే మన శరీరంలో మనం తీసుకునే ఆహారంలో ఉన్న పోషకాలు శరీరం గ్రహించే శక్తి క్షీణిస్తుంది. భోజనం చేసిన తర్వాత చాలామంది నిద్రపోతారు. ఇక భోజనం చేసిన తర్వాత నిద్రపోతే ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీని వల్ల అజీర్ణం, గుండెలో మంట, నిద్రలేమి వంటి సమస్యలు వచ్చి ఇబ్బంది పడతారు. ఇక చాలామంది భోజనం చేసిన వెంటనే నీళ్లు తాగుతారు. ఇది కూడా మంచిది కాదు.భోజనం చేసిన వెంటనే ఈ పనులతో డేంజర్భోజనం చేసిన అరగంట తర్వాత నీళ్లను తాగితే మంచిది. తిన్న వెంటనే నీళ్లు తాగితే ఆహారం జీర్ణం కావడానికి మన బాడీలో సహకరించే ఎంజైమ్స్ తక్కువగా ఉత్పత్తి అవుతాయి. దీనివల్ల ఆహారం సరిగ్గా డైజెస్ట్ కాదు. ఇక చాలామందికి తిన్న తర్వాత స్నానం చేసే అలవాటు ఉంటుంది.

## చలో పిఠాపురం జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకు పోస్టర్ విడుదల చేసిన గరుగుబిల్లి జనసేన పార్టీ నాయకులు



**పిఠాపురం :మార్చి 10, :** పార్వతీపురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం,2025 మార్చి 14 తేదీన పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవ వేడుక శుభ సందర్భంగా, చలో పిఠాపురం పోస్టర్ ను ఖడ్గవలస జంక్షన్ వద్ద జనసేన పార్టీ గరుగుబిల్లి మండలం అధ్యక్షులు బోను శివ కుమార్, ఉపాధ్యక్షులు అక్కేన శంకర్ రావు, మండల సీనియర్ నాయకులు మరపు రవి కుమార్, లీగల్ సెల్ మెంబర్ కేతిరెడ్డి అశోక్ కుమార్, చంద్రశేఖర్, పత్తిగుల ధర్మ, వెంకటానాయుడు ఆధ్వర్యంలో రిలీజ్ చేయడం జరిగింది. చలో పిఠాపురం పోస్టర్ ఉద్దేశించి అధ్యక్షులు బోను శివ కుమార్ మాట్లాడుతూ.. జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. గతంలో పోరాటం చేశాం , ఇప్పుడు పండగ చేసుకుందాం అని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

## 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



**మద్దూరు, (ఫిబ్రవరి 10) :** కొత్తపల్లి మండల పరిధిలో ఆదివారం అర్ధరాత్రి తర్వాత పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనం అటు రాగా ఆ వాహనాన్ని పోలీ సులు తనిఖీ చేయగా 28 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా కర్ణాటక కు తరలి స్తున్నారని తెలుసుకున్న పోలీసులు వాహనంతో పాటు నర్సాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ పరశురాం యజమాని దుబ్బ శ్రీనివాసును మద్దూరు పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.

## మద్దూరు మున్సిపాలిటీకి శాశ్వత కమిషనర్ ను నియమించాలని కలెక్టర్ కు వినతి పత్రం

**మద్దూరు, (ఫిబ్రవరి 10)** :ఇటీవల నూతనంగా ఏర్పడిన మద్దూరు మున్సిపాలిటీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాశ్వత కమిషనర్ ను నియమించాలని ప్రజావాణిలో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ శిక్తా పట్నాయక్ కు వినతిపత్రం అందజేసినట్టు మద్దూరు మున్సిపాలిటీకి చెందిన శంకర్, తలారి సాయిలు, జి శ్రీనివాస్, రఘు చారి తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మద్దూరు మున్సిపాలిటీలో వీధి రోడ్లు, మురుగునీటి కాలువలు, తాగునీటి సరఫరా, విద్యుత్ మరియు వీధి దీపాల వంటి సమస్యలు ఉన్నాయని, వీటి సత్వర పరిష్కారానికై మద్దూరు ము న్సిపాలిటీకి ప్రస్తుతమున్న ఇన్చార్జి కమిషనర్ స్థానంలో శాశ్వత కమిషనర్ ను నియమించాలని కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు చేయాలన్నారు.

# నీ ఆత్మకు శాంతి చేకూరాలి మిత్రుడా నీవు లేని లోటు ఎప్పటికీ పూడ్చలేం!

**మిత్రుడు కుమ్మరి కృష్ణకి ఇదే మా ఘన నివాళి**



**షాద్ నగర్ మార్చ్10:** మనమందరం తీరని శోకంలో ఉన్నాం. బీసీ వర్గాల హక్కుల కోసం పాటుపడిన యువనాయకుడు, మన ప్రియమైన మిత్రుడు కుమ్మరి కృష్ణ అకాల మరణం నిజంగా అపారమైన లోటు అని బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ అన్నారు కృష్ణ నివాసానికి వొచ్చి పూల మాల వేసి నివాళులు అర్పించారు ఆయనతో పాటు బీసీ సేన నియోజక వర్గ అధ్యక్షుడు కత్తి చంద్ర శేఖరప్ప, మహిళా అధ్యక్షులు బాస వరలక్ష్మి,పరుఖ్ నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం రవి,అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్, 18 వార్డ్ అధ్యక్షులు సురేందర్ గౌడ్, మహిళా ప్రధాన కార్యదర్శి అవుసుల సౌజన్య,ప్రచార కార్యదర్శి మమత పద్మశాలి, నివాళులు అర్పించారు ఆయనలో ఉన్న నిస్వార్థ సేవా భావం, ప్రజల కోసం నిరంతరం కృషి చేసే తీరు ఎప్పటికీ మరచిపోలేనిది.కృష్ణ సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో, బీసీ వర్గాల ప్రగతికి తన జీవితాన్ని అంకితం చేశారు. ప్రతి సందర్భంలోనూ ప్రజల సమస్యలకు న్యాయం జరిగే వరకు పోరాడిన మహనీయుడు. ఇలాంటి గొప్ప వ్యక్తి ఇక మన మధ్య లేరనే వార్తను నమ్మడం చాలా బాధాకరం.కృష్ణ ఆకస్మిక మరణం మనందరికీ తీరని లోటు అయినప్పటికీ, ఆయన ఆశయాలు, ఆయన చూపిన మార్గం మనకు ఎల్లప్పుడూ స్పూర్తిగా నిలుస్తాయి. మనం కృష్ణ సేవలను గౌరవించాలంటే, ఆయన నమ్మిన సిద్ధాంతాలను కొనసాగించాలి, ఆయన కలలుగన్న సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలి.ఈ బాధను తట్టుకునే శక్తిని ఆయన కుటుంబానికి భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మిత్రుడా, నీ ఆత్మకు శాంతి కలగాలి ఓం శాంతిః

# అడవి పంది దాడిలో గాయపడిన గిరిజన యువకుడికి మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలి

**ఐటిడిఏ పిఓ రాహుల్ కి వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి**



**మణుగూరు** :సోమవారం నాడు అడవిలో తునికిపండ్ల సేకరణకు వెళ్లి అడవి పంది దాడిలో తీవ్రంగా గాయపడిన మణు గూరు మండలం బుగ్గ గ్రామస్తుడు గిరిజన యువకుడు కొమరం సూరిబాబుకు ప్రభుత్వం మెరుగైన వైద్య సౌకర్యం అందజేయాలని తన ప్రాణాలను కాపాడాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి సోమవారం నాడు భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ (ఐఏఎస్)గారికి వినతి పత్రం అందజేసినట్లు నాగుల జ్యోతి విలేకరులకు తెలిపారు. ప్రమాద సంఘటన తెలిసిన వెంటనే పిఓ గారిని కలిసి సమస్యను వివరించారని వారు కూడా సానుకూలంగా స్పందించారని ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్య సౌకర్యాలు అందుతున్నాయని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలియజేస్తూనే సూరిబాబుకు మెరుగైన వైద్యం అందేలా చూస్తామని భరోసా ఇచ్చారని ఆమె తెలిపారు.

# జెన్సీ ప్రాంతాల్లో బెల్ట్ షాపు సిండికేట్ లపై కఠిన చర్యలు చేపట్టాలి

**ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ కి ఫిర్యాదు చేసిన మణుగూరు సామాజిక సేవకులు కర్నే బాబురావు**



**మణుగూరు** :ఏజెన్సీ ప్రాంతా లలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులు సిండికేట్లపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టాలని కోరుతూ మణుగూరు ప్రాంత సామాజిక సేవకులు కర్నే బాబురావు సోమ వారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి బి. రాహుల్ కి ఫిర్యాదు చేసినట్లు మణుగూరు ప్రాంత సామాజిక సేవకులు విలేక రులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాది కొత్తగూడెం జిల్లా పరిధిలోని మణుగూరు మండల శేషగిరి నగర్ గ్రామ నివాసిని పినపాక ఏజెన్సీ ఏరియాలో బెల్ట్ షాపులకు సిండికేటుకు ఎటువంటి అనుమతులు లేవని ఎక్సైజ్ సూపర్డెంట్ నేను పెట్టిన ఆర్టిఏ లెటర్ కి రిప్లై ఇచ్చారు. కానీ ఏజెన్సీలో మద్యం ఏర్లై పారుతుంది గతంలో తమరి దృష్టికి కూడా ఈ విషయాన్ని పలుమార్లు తీసుకొచ్చాను25-08-2024, 28-082024,08-10-2024, 24-8-2024 తేదీన ప్రజావాణి కార్యక్రమంలో తమరికి నేరుగా వినతి పత్రం అందజేశాను. అదేవిధంగా సింగరేణి కోల్ మైన్స్ జిఎం కి మణుగూరు సబ్ డివిజన్ అధికారికి, ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ కి కూడా వినతి పత్రం అందజేశాను కానీ బెల్ట్ షాపుల మీద సిండికేట్ మీద ఈరోజు మట్టికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు, అదికాక బడి లేదు,
గుడి లేదు, ఆసుపత్రికి సింగరేణి కోల్ మైనింగ్ పరిధిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పెట్టి పచ్చని కుటుంబంలో చిచ్చులు లేపు తున్నాయి బెల్ట్ షాపులు సిండికేట్ వ్యవస్థ మీద తగు చర్యలు తీసుకోవాలని అలాగే సంబంధిత అధికారులకు తెలియజేసిన కాపీలను కూడాబి. రాహుల్ కి అందజేసినట్లు కర్నే బాబురావు తెలిపారు

# 28 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత



**నారాయణపేట జిల్లా :**మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి అక్రమంగా దేవరకద్ర నుండి కర్ణాటక రాష్ట్రానికి బొలెరో వాహనంలో 28 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ తరలిస్తుంటే పెట్రోలింగ్ నిర్వహిస్తున్న మద్దూర్ పోలీసులు బునేడు గ్రామ శివారులో అర్ధరాత్రి బొలెరో వాహనాన్ని పట్టుకొని విచారించి పోలీస్ స్టేషన్ కు తరలించి డిటి ఆనంద్ పంచనామా అనంతరం పిడిఎస్ రైస్ ఓనర్ దుబ్బ శ్రీనివాసులు మరియు డ్రైవర్ పరుశురాంపై కేసు నమోదు చేయడం జరిగిందని మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు. మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పిడిఎఫ్ రైస్ ని నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరులకు అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం

**రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లులు నిర్మిస్తాం అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక :**పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సహకారం అవుతుందని,రాజకీయాలకతీతంగా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తామని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలం భూపాలపట్నం గ్రామంలో సోమవారం ఆయన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని, ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని సూచించారు.ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి దశలవారీగా 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. మొదటి దశలో పునాదులు తీసి బేస్ మెంట్ నిర్మిస్తే లబ్ధిదారులకు లక్ష రూపాయలు అందజేస్తుందని, బేస్ మెంట్ దశలో రూ. లక్ష, గోడలు కట్టిన తరువాత రూ.1. 25 లక్షలు, స్లాబ్ పూర్తయ్యాక రూ.1.75 లక్షలు, ఇల్లు పూర్తయిన తరువాత రూ.లక్షను ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళల సంక్షేమం, సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. బీఆర్ఎస్ డబుల్ బెడ్రూం ఇళ్లంటూ తొమ్మిదిన్నరేళ్లలో ఈ ప్రాంతంతో ఏ ఒక్కరికీ ఇళ్లు కేటాయించకుండా మోసం చేసిందని, ప్రజాపాలనలో పేదలకు లబ్ధిచేకూరేలా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఇందిరమ్మ కమిటీలు, అధికారులు సమన్వయంతో పథకాన్ని ముందుకు తీసుకుపోతామన్నారు. ఇంటి ఇల్లాలి ముఖంలో సంతోషం ఉంటే ఆ ఇల్లు బాగున్నట్టేనని, అందుకే ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే ఇస్తామన్నారు. ఇప్పటికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉచిత బస్సు సౌకర్యం మహిళల పేరిట కల్పించామన్నారు. కుల గణన విజయవంతంగా పూర్తి చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి శంకర్, తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్, సీఐ వెంకటేశ్వర్లు, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఎస్సై రాజ్ కుమార్, ఏపీవో వీరభద్ర స్వామి, విద్యుత్ శాఖ ఏఈ వేణు, హౌసింగ్ ఏఈ సత్యనారాయణ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నాయకులు కొర్స బాలకృష్ణ, ఆనంద్, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కృష్ణంరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**కలెక్టర్ జితేష్ పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శాఖల వారీగా అధికారులను ఆదేశించారు.
గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు ఇలా ఉన్నాయి. లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామానికి చెందిన వనపర్తి వీరభద్రం గోపయ్య వ్యవసాయం సరిగా కలిసి రావట్లేదని కుటుంబం గడవడం చాలా కష్టంగా ఉన్నదని తనకు 68 సంవత్సరాలు వచ్చాయని వృద్ధాప్య పెన్షన్ ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డి ఆర్ డి ఓ కి ఎండార్స్ చేశారు. పాల్వంచ శ్రీనగర్ కాలనీ ఐదో వార్డుకు చెందిన ప్రజలు శ్రీనగర్ కాలనీలో ఇంతకుముందు రెండువైపులా సిమెంట్ రోడ్డు వేశారని ఈ రోడ్డుల మధ్య కలవర్టర్ నిర్మించలేదని దీనివలన శ్రీనగర్ కాలనీ విద్యార్థులు స్కూలుకు కొత్తగూడెం వెళ్లే వాళ్ళు చాలా ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ ఏఈ వచ్చి కొలతలు వేసుకొని వెళ్లినారని ఇంతవరకు పని మొదలు పెట్టలేదని రెండు సిమెంట్ రోడ్ల మధ్య కల్వర్టరు నిర్మించాల్సిందిగా కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కు ఎండార్స్ చేశారు.
అన్నపురెడ్డిపల్లి మండలం తొట్టి పంపు గ్రామంలో నివాసము ఉంటున్న రైతులు సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద భూములు పైన తమకు నష్టపరిహారం కింద ప్రభుత్వం ఇచ్చినటువంటి సొమ్మును గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు బ్యాంక్ సిబ్బంది కలిసి నిరక్షరాసులైన తమను మాయమాటలు చెప్పి పోడు భూములకు పట్టాలిపిస్తాం పోడు భూముల్లో బోరు వేయిస్తాం వాటికోసం మీరు బ్యాంకుల్లో సంతకాలు చేయాలని నమ్మబలికి బ్యాంకు వద్దకు తీసుకువెళ్లి తమకు ప్రభుత్వం ద్వారా వచ్చిన నష్టపరిహారం డబ్బును వారి యొక్క వ్యక్తిగత ఖాతాలకు పదలాయింపు చేసుకున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమ సొమ్మును తమకు ఇప్పించవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా ఎస్పీకి ఎండార్స్ చేయడం జరిగింది. బూర్గంపాడు మహా మండలం దుర్గంపాడులో నివాసం ఉంటున్న తోకల నాగులు తోకల పిచ్చయ్య బూర్గంపాడు గ్రామంలో సర్వేనెంబర్ 14/1 మూడు ఎకరాల 22 కుంటలు రేగడిగిన ఇనం పట్టా భూమి తన తండ్రి గారైన తోకల పిచ్చయ్య వారి పేరు మీద ఉన్నదని మా తండ్రి చనిపోయారని కావున భూమి యొక్క కుల పత్రమును తన పేరు మీదకు మార్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు ఈ సెక్షన్ సూపర్డెంట్ కు ఎండార్స్ చేశారు.
చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీలో నివాసం ఉంటున్న దేగల తిరుపతి మల్లయ్య 20 సంవత్సరాల క్రితం మణుగూరు సమితి సింగారం గ్రామంలో మూడు సెంట్ల స్థలంలో రేకుల కప్పు తోటి ఉన్న ఇంటిని కొనుగోలు చేశానని ఇప్పుడు ఆ ఇంటి పక్కన ఉంటున్న కొంతమంది దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. స్థలంలో ఉన్నటువంటి రేకుల ఇంటిని కూల్చి నూతనంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని ఎందుకు అని ప్రశ్నించగా భయభ్రాంతులకు చేస్తున్నారని దయచేసి యొక్క ఆస్తిని నాకు ఇప్పించగలరని చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు అయితే అధికారికి ఎండార్స్ చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఓ మిర్చి రైతు కష్టార్జితం నిప్పుల పాలు

- **కారకుల్ని శిక్షించాలి గ్రామస్తులు ఆగ్రహం**
- **పోలీస్ జాగిలం సహాయంతో దర్యాప్తు వేగవంతం**



**పినపాక :**ఓ మిర్చి రైతు కష్టార్జితం నిప్పుల పాలయ్యింన సంఘటన పినపాక మండలంలో చోటు చేసుకుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం వెంకట్రావుపేటలో కల్లంలో ఆరబెట్టిన మిర్చిని గుర్తుతెలియని దుండగులుతగలబెట్టారు. ఈ ఘటనలో సుమారు 70 క్వింటాల మిర్చి దగ్ధమైనట్లు రైతు పురుషోత్తం ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఎవరు చేశారో.. ఎందుకు చేశారో తెలియదని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట అగ్నికి ఆహుతి అయిందని రైతు, రైతు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం సుమారు 11 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే అక్కడికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలు అదుపులోకి తెచ్చారు. భారీగా మిర్చి దగ్ధం అవడంతో ఆ ఘాటుకి ఊర్లో జనం కొన్ని గంటల పాటు అతలాకుతులమయ్యారు. దేశానికి అన్నం పెట్టే రైతును ఇలా చేయడం ఏంటి ఎవరు చేశారో ఆ దుండగులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.
గ్రామానికి చెందిన రైతు పురుషోత్తం లక్షల రూపాయల అప్పులు చేసి కౌలుకు తీసుకొని ఆరు ఎకరాల మిర్చి పంటను సాగు చేశాడని పంటను కోసి తోటకు సమీపంలో అదే గ్రామంలో ఎండబెట్టగా ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పంటకు నిప్పు పెట్టడంతో 70 క్వింటాల పంట దగ్ధమైందని స్థానికులు అధికారులకు తెలియజేశారు .ఈ బయ్యారం పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోలీస్ జాగిలం సహాయంతో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ రాజకుమార్ దర్యాప్తు వేగవంతం చేశారు. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలియజేశారు. సంఘటనా స్థలానికి చేరుకున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు దగ్ధమైన పంటను పరిశీలించి పంచనామా నిర్వహించారు. సంఘటనా స్థలాన్ని తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్ కుమార్, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు పరిశీలించారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: రాజ్ కుమార్ రెడ్డి

**-మహిళా పారిశుద్ధ్య కార్మికులకు, మహిళలకు సన్మానం, చీరల అందజేత**
**-సేవారంగంలో ముందుకు సాగాలని మహిళల ప్రశంసలు**



**నారాయణపేట్ జిల్లా :**మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించాలని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణపేట మున్సిపాలిటీలో పని చేస్తున్న మహిళా పారిశుద్ధ్య కార్మికులను, గిరిజన మహిళలను, మహిళలను నారాయణపేటలో శాలువలతో ఘనంగా సత్కరించి చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా తమ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో పారిశుద్ధ్య కార్మికులకు స్వెట్టర్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీనిచ్చారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా పారిశుద్ధ్య కార్మికులను, మహిళలను సన్మానించడం అభినందనీయమని మహిళా పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు అన్నారు. భీష్మరాజ్ ఫౌండేషన్ సేవారంగంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, మన్నె గోపాల్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, నర్సింహులు, శివరాజ్, గోపాల్ గౌడ్, ఎం.సంతోష్, వెంకటరావు, వై.సంతోష్, నర్సింహులు, కృష్ణ, నగరి నాగురావు, మేంగ్జీ నందుకుమార్, బసుదే అశోక్ కుమార్, అధిక సంఖ్యలో పారిశుద్ధ్య కార్మికులు, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బాలశక్తి కార్యక్రమం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు







**తేదీ, మార్చి 10, నిర్మల్:-**పట్టణంలోని సోమవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో బాలశక్తి కార్యక్రమానికి హైదరాబాద్ కు చెందిన స్మార్ట్ విజన్ కంటి హాస్పిటల్ డాక్టర్ జి హర్షవర్ధన్ రెడ్డి అందించిన వాహనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ, మహెూన్నతమైన బాలశక్తి కార్యక్రమానికి ఈ వాహనం, విద్యార్థుల సంక్షేమానికి, ఆరోగ్య సంరక్షణకు, విద్యా ప్రోత్సాహానికి మరింత తోడ్పాటుగా నిలుస్తుందనే నమ్మకం ఉందని అన్నారు. ఈ సేవా కార్యక్రమానికి తగిన విధంగా సహకారం అందించిన దాతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వాహనాన్ని సమర్థవంతంగా వినియోగించి, విద్యార్థులకు విద్యా, వైద్యం, ఆర్థిక అక్షరాస్యత వంటి మెరుగైన నైపుణ్యాలు, అవకాశాలు, శిక్షణలు, అందేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ పి. రామారావు, డిఎం అండ్ ఎచ్ ఓ డా. రాజేందర్, డిఆర్ డిఓ విజయలక్ష్మి, విద్యా, వైద్య శాఖ అధికారులు, ఎంఈ ఓలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# "సిపిఆర్ చేసి నవజాత శిశువును ప్రాణం కాపాడిన నర్వ 108 సిబ్బంది



,10/3/2025/" నారాయ ణపేట జిల్లా :నర్వ మండలం లోని,రా యికోడు గ్రామానికి చెందిన అఖిల' తన మొదటి కాన్పు కోసం నర్వ ప్రభుత్వా సుపత్రికి వచ్చింది తనకు మొదటి కాన్పులో మగ శిశువు ఆస్పత్రిలోనే జన్మించిన తరు వాత ఆ నవజాత శిశువు కదలికలు లేకపోవడం, శ్వాస లేకపోవడం, మరియు పుట్టగానే ఏడవకపోవడం తల్లి కడుపులోనే ఉమ్మ నీరు మింగడంతో, ఆనవజాత శిశువు చనిపోయిందని భావించిన తరుణంలోనే వెంటనే ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న నర్సు తో పాటు బంధువులు 108 అంబులెన్సుకి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న నర్వ అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని,అప్పుడే పుట్టిన నవజాత శిశువును ఆసుపత్రిలో నుంచి అంబులెన్స్ లోకి తీసుకొని, ఈ ఆర్ సి పి డాక్టర్ శివ మరియు మౌనిక గారి సూచనలతో "సి పి ఆర్ " చేస్తూ మరియు నవజాత శిశువుకు ఆక్సిజన్ మరియు మందులు అందిస్తూ, వారి సూచనలతో 108 ఈఎంటి రాజకుమార్ " ప్రథమ చికిత్స " చేయడం వల్ల నవజాత శిశువును బ్రతికించగలిగారని మహబూబ్నగర్ జిల్లా ఆస్పత్రి చిన్న పిల్లల వైద్యురాలు , డాక్టర్ మమతా , నర్వ 108 అంబులెన్స్ సిబ్బందిని బంధువులు, జీవీకే, ఈఎంఆర్ఐ, సంస్థ అధికారులు, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ సిబ్బందిని అభినందించారు

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను సందర్శించిన పోలీస్ అధికారులు



**సిద్దిపేట పట్టణం:** సిద్దిపేట పట్టణంలో ఉన్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షా కేంద్రాలను సందర్శించిన టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యా సాగర్, ఇతర పోలీస్ అధికారులుఈ సందర్భంగా బందోబస్తు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. పేపర్ ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది క్వశ్చన్ పేపర్ తీసుకొని వచ్చేటప్పుడు మరియు ఆన్సర్ పేపర్లు తీసుకొని వెళ్లేటప్పుడు ఎస్కార్ట్ ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. మరియు ఎగ్జామ్ సెంటర్ చుట్టూ పరిసర ప్రాంతాలను కూడా గమనిస్తూ ఉండాలని సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

# మహిళలు క్రీడా పోటీలలో పాల్గొని ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు



**తేదీ, మార్చి 10, 2025 నిర్మల్:-** పట్టణంలో సోమవారం కొండాపూర్ సమీపంలోని నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీలో జిల్లా యువజన సర్వీసులు, క్రిడల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్రీడా పోటీల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ,క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్న మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి మహిళ తన సామర్థ్యాన్ని ప్రదర్శించి విజయాలను సాధించాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో మాహిళలు సమాన హక్కులు పొందాలని, క్రీడల్లోనూ వారిది విశేషమైన స్థానం అని అన్నారు. ఆరోగ్యంగా, ఆనందంగా జీవించేందుకు క్రీడలు ఎంతో మేలు చేస్తాయని, మహిళా శక్తిని అన్ని రంగాల్లో ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్ మహిళలతో కలిసి చెస్, క్యారం, టెన్నిస్ ఆటలను ఆడారు. వివిధ క్రీడా విభాగాల్లో అధిక సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రమణ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మహిళలు, నిర్మల్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్స్ నందకుమార్, పోతన్న, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై మహిళలందరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు




**తేదీ, మార్చి 10, 2025-నిర్మల్:-**పట్టణంలోనే సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని కలెక్టర్ అభిలాష్ అభినవ్ ప్రారంభించారు. మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంచడానికి, అలాగే వారి సంక్షేమాన్ని మెరుగుపరచడానికి వైద్య శిబిరం ఎంతో సహాయపడుతుందని కలెక్టర్ అన్నారు. బీపీ, కంటి, రక్తపరీక్షలు, వైద్య సేవలు అందించడం మహిళా ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణలో కీలకమైనవని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో మహిళల సాధారణ ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వైద్యులు కలెక్టర్ కు బిపి, రక్త పరీక్షలు నిర్వహించారు.

అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ మహిళా శక్తి క్యాంటీన్లో వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టి స్టాల్ కలెక్టర్ సందర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. రాజేందర్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు అశోక్ కుమార్, శంకరయ్య, డి పి ఆర్ ఓ విష్ణువర్ధన్, డిసిఎచ్ ఎస్ డా. బి సురేష్, ఏవో సూర్యారావు, అధికారులు, సిబ్బంది తదితరులు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు





**తేదీ, మార్చి 10, 2025 -నిర్మల్ :-** పట్టణంలోనే సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమం ఆమె పాల్గొ న్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ అభిలాష్ అభినవ్ మాట్లాడుతూ ప్రజా సమస్యల అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమ స్యలను సత్వరమే పరిష్కరించాలని అధికా రులను ఆదేశించారు. రెవెన్యూ, భూ సంబ ంధిత, అటవీ, వ్యవసాయం, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పెన్షన్, రేషన్ కార్డులు వంటి దరఖాస్తులను పరిష్కరించాలని ప్రజలు అర్జీలను సమర్పి ంచా రు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రత్న కళ్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అండగా జగ్గన్నపేట గ్రామ పార్టీ నాయకులు



**ములుగు** :రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు...దనసరి సూర్య జగ్గన్నపేట గ్రామ పంచాయితీ కార్మికుడు సాంబయ్య కూతురు వివాహానికి ఆర్థిక సాయం చేసిన జగ్గన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్య క్రమంలో అరెం నారాయణ, ఎట్టి బుషన్ గారు, నాంపల్లి సుమన్,ఆరెం ప్రవీణ్, కన్నెబోయిన తిరుపతి, కవ్వంపల్లి సతీష్, ఆరెం రాజేష్, కురెందుల సునీల్, పెదం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణికి 15 ఫిర్యాదులను త్వరగా పరిష్కారించె విధంగా చొరవ తీసుకోవాలి కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట్ జిల్లా** :ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్లు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడి అదనపు కలెక్టర్ సచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల ఆర్. డి. ఓ. రాంచందర్,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్యా ప్రదాత సావిత్రిబాయి.తెలుగు ఉపన్యాసాలు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్



**ఉట్కూర్ మండలం** : మహిళల హక్కులు,విద్య కోసం సమా జంలో సరికొత్త చైతన్యాన్ని మేలుకొలిపిన సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే నని తెలుగు ఉపన్యాసకులు, సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ అన్నారు. సోమ వారం మండల పరిధిలో జక్లేర్ న్యూ శాంతినికేతన్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలని స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారినని కొనియాడారు.సమాజం స్త్రీ వల్లే మారుతుందని విశ్వసించి ఆ లక్ష్యం కోసం జీవితాన్ని అర్పించిన సావిత్రిబాయి పూలే ఆదర్శం ఆచరణీయమన్నారు.సామాజిక రుగ్మతలను,మూఢాచారాలను రూపుమాపడానికి తన భర్త జ్యోతిరావు పూలే తోడ్పాటుతో సావిత్రిబాయి పూలే ఎనలేని కృషి చేశారన్నారు .సమాజంలో అసమానతలు,లింగ వివక్ష లేకుండా అందరిని పారదర్శకత్వలో చూసే సబ్బండవర్గాల ప్రగతికి బీజాలు వేసిన పూలే దంపతుల కృషి చిరస్మరణీ యమన్నారు.వారి ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని మహేష్ గౌడ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు రామేశ్వరి ప్రణీత హరినాథ్ గౌడ్, శివ ప్రసాద్,శశికాంత్ గౌడ్,భానుప్రసాద్,ఖలీల్, జశ్వంత్,శ్రీకాంత్, నందీశ్వర్,సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట ట్రాఫిక్ పోలీసుల వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 09 మందికి 14,000/- వేల రూపాయల జరిమానా




**సిద్దిపేట** : సిద్దిపేట ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 09 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి 09 మందికి ? 14,000/- వేల రూపాయల జరిమాన విధించారుఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# స్త్రీలపై వేధింపులు, సైబర్ నేరాల పై అవగాహన పెంచుకోవాలి షీ టీం ఎస్ ఐ విద్యాసాగర్




**హనుమ కొండ** :పాఠశాలలు, కళాశాలల్లోని విద్యార్థులు, యువత మహిళల పట్ల దాడులపై, సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని వరంగల్ షీ టీం ఎస్ ఐ విద్యాసాగర్ అన్నారు. వరంగల్ పోలీసు కమీషనర్ ఆదేశాల మేరకు సోమవారం షీ టీమ్ వరంగల్ పట్టణంలోని కాకతీయ పారామెడికల్ కాలేజీలో మహిళపై హింస, డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. షీ టీమ్ సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలని, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఎటిఎం కార్డ్ వివరాలు, ఒటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, అపరిచితులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దని, మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని అన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. మహిళపై వేధింపులకు 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు. ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే వరంగల్ షీ టీం ఫోన్ నెంబర్ 8712685142 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని, వ్యక్తిగత ఫోటోలను వాట్సాప్ డి.పి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడిపి ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించవద్దని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని, పుట్టిన.తేదీలను, ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దని సూచించారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాకతీయ పారామెడికల్ కళాశాల సిబ్బంది, షీ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ, మహిళా కానిస్టేబుల్ పూర్ణ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ పవర్ కుంఫు అకాడమీ ద్వారా స్వరక్షణ, యుద్ధ నైపుణ్యం సాధ్యం

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
**కొత్తూరులో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ షిప్**
**విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన అంజయ్య యాదవ్**
**న్యూ పవర్ కుంఫు అకాడమీ మాస్టర్స్ బాలరాజ్ అహ్మద్ ఖాన్**



**షాద్ నగర్ మార్చ్ 10:**న్యూ పవర్ కుంఫు అకాడమీ ద్వారా స్వరక్షన, యుద్ధ నైపుణ్యం పెంపొందుతుందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం కొత్తూరు మండల కేంద్రంలో నిర్వహించిన ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిన న్యూ పవర్ కుంఫు అకాడమీ విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసిన అనంతరం మాట్లాడారు. ప్రాచీన కాలం నాటి నుంచి కుంఫు మరియు కరాటే తో మానవునికి సంబంధాలు ఉన్నాయని, ఒక్కో దేశంలో ఒక్కో పేరుతో కుంఫు మరియు కరాటే లో శిక్షణ పొందుతుంటారని చెప్పారు. నేటితనం చిన్నారులు, యువత కచ్చితంగా కుంఫు మరియు కరాటే లో ప్రావీణ్యం ఉండాలని, చదువుతోపాటు కుంఫులో కూడా శిక్షణను పొందాలని సూచించారు. కుంఫు మరియు కరాటే పై వివిధ ప్రాంతాలలో, గ్రామాలలో శిక్షణ ఇవ్వడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బాలబాలికలు ఈ విద్యలో శిక్షణ పొందుతే స్వీయ రక్షణ తో పాటు సంపూర్ణ ఆరోగ్యాన్ని సాధించుకోవచ్చని తెలిపారు. కొత్తూరు మండల కేంద్రంలో కుంఫు మరియు కరాటే పోటీలో నిర్వహించడం సంతోషకరమని, నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, ఎమ్మె సత్యనారాయణ, నతరాజ్, కౌన్సిలర్లు రాజేందర్ గౌడ్, యాదయ్య, బాలరాజు, శ్రీశైలం, రవి నాయక్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నకు తోడ్పాటుగా నిలిచిన కాంగ్రెస్ సర్కార్

- రైతుబాంధవుడిగా, రైతన్నకు చేయూతగా "ఎమ్మెల్యే పాయం కృషి"
- సీతారామప్రాజెక్టు నుండి దోమలవాగుకు నీరు విడుదల
- సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందించేందుకు శ్రీకారం



**అశ్వాపురం** :బూర్గంపహాడ్ పరిధిలోని సదురు రైతాంగం విజ్ఞప్తిమేరకు... సాగునీటి రంగంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకే తలమానికమైన సీతారామ ప్రాజెక్టు నుండి బూర్గంపహాడ్ మండల పరిధిలోని దోమలవాగుకు నీటిని తరలించి తద్వారా మండల పరిధిలోని సుమారు 500 ఎకరాలకు సాగునీరు అందించే బహొత్తర కార్యక్రమానికి శ్రీకారంచుడుతూ సంబధిత ఇరిగేషన్ అధికారులు, స్థానిక మండల నాయకులు రైతుల సమన్వయంతో అత్యాధునిక మోటర్ల వినియోగంతో నీటిని విడుదలచేస్తూ రైతన్నల చిరకాల ఆకాంక్షను నెరవేర్చేందుకు తానే ఓ రైతుభాంధవుడిగా, అపరభగీరధుడిగా నిలుస్తూ నేడు దోమలవాగుకు నీటిని విడుదలచేసేందుకు కృషిచేస్తున్న గౌరవ ఎమ్మెల్యే పాయం గారి కృషి, రైతుల చిత్తశుద్ధిపై అభినందనలు తెలుపుతూ హర్షంవ్యక్తంచేస్తున్న మండల రైతాంగం మరియు మండల ప్రజానీకం. ఈ కార్యక్రమంలో నీటి పారుదల సంబధిత శాఖ సీఈ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ తెల్లం వెంకటేశ్వర్లు,డీఈ శ్రీనివాస్, ఏఈ గణేష్, మండల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, మండల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ శ్రేణులు,స్థానిక రైతులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు పాల్గొన్నారు

# చాహల్‌తో ఉన్న అమ్మాయి ఎవరో తెలుసా.. అందుకే భార్యకు విడాకులా..?



టీమిండియా క్రికెటర్ చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. దుబాయ్ వేదికగా జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్‌లో చాహల్ తళుక్కున మెరిశాడు.అయితే ఇందులో విచిత్రం ఏముందని అనుకుంటున్నారా..?. ఇక్కడే ఉంది అసలు మ్యాటర్. మనోడి సింగిల్‌గా వచ్చి మ్యాచ్ చూస్తే ఎటువంటి సమస్య ఉండేది కాదు.చాహల్ ఓ అమ్మాయితో కలిసి మ్యాచ్‌ను చూడటానికి వచ్చాడు.దుబాయ్‌లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో, చాహల్ స్టాండ్స్‌లో ఒక మహిళతో కనిపించాడు.ఇదే ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. చాహల్‌తో కనిపించిన ఆ మిస్టరీ గర్ల్ ఎవరా అని నెటిజన్లు ఆరా తీయగా, ఆమె ఓ ఆర్జేగా తెలుస్తోంది.సదరు యువతి పేరు ఆర్జే మహవాష్. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్, యూట్యూబర్ , రేడియో జాకీగా మహవాష్ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె ప్రాంక్ వీడియోలతో బాగా పాపులర్ అయ్యారు.యుజ్వేంద్ర చాహల్తో ఆమె కనిపించడం వలన ఆమె వార్తల్లో నిలిచారు. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్ లో వీరిద్దరూ కలిసి కనిపించారు. వీరిద్దరి మధ్య డేటింగ్ జరుగుతోందని పుకార్లు వచ్చాయి, అయితే మహవాష్ వాటిని ఖండించారు.ప్రముఖ నటుడుతో క్రికెటర్ భార్య ఎఫైర్.. పెళ్లికి ముందే ప్రెగ్నెంట్ఇదిలా ఉంటే తనిష్క కపూర్ అనే హీరోయిన్‌తో చాహల్ డేటింగ్ చేస్తోన్నట్టు ప్రచారం జరుగుతోంది.తనిష్క కపూర్ కన్నడలో రెండు సినిమాల్లో నటించింది. ధనశ్రీతో పరిచయం కాకముందే వీరిద్దరూ డేటింగ్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. అప్పట్లో ఈ వార్తలను చాహల్ ఖండించాడు. పెళ్లి అయిన తర్వాత కూడా తనిష్క కపూర్‌తో చాహల్ సీక్రెట్ అఫైర్ నడిపించాడని, దాంతో ధనశ్రీతో గొడవలు మొదలయ్యాయనే వాదను కూడా తెరపైకి వచ్చింది. చాహల్ వ్యవహారం నచ్చకనే ధనశ్రీ వర్మ విడాకులు ఇచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.భార్య ధనశ్రీ వర్మతో విడాకుల కేసు నడుస్తున్న సమయంలో చాహల్ ఇలా తనిష్క కపూర్‌తో కనిపించడం సంచలనంగా మారింది. చాహల్ తనిష్క కపూర్‌తో కనిపించడంపై నెటిజన్లు రకరకాలుగా రియాక్ట్ అవుతున్నారు.చాహల్ కొత్త ప్రియురాలు ఈమె అంటూ కొందరు కామెంట్స్ చేస్తుంటే, భార్యకు విడాకులిచ్చి, కొత్త ప్రియురాలను సెట్ చేసుకున్నాడని మరి కొందరు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.ఈ అమ్మాయి కారణంగానే ధనశ్రీ వర్మ చాహల్‌కు విడాకులిచ్చి ఉంటుదనే అభిప్రాయాన్ని మరికొందరు వ్యక్తం చేస్తున్నారు. చాహల్ ఇటీవలే తన భార్య ధనశ్రీ వర్మకు విడాకులిచ్చాడు.చాహల్,ధనశ్రీ వర్మల మధ్య అభిప్రాయభేదాలు రావడంతో ఈ జంట విడాకుల బాట పట్టారు.వీరి విడాకులపై తొలుత పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. మొదట చాహల్ తన భార్య ధనశ్రీతో ఉన్న ఫొటోలన్నింటినీ తొలగించాడు. ధనశ్రీ కూడా చాహల్‌ను సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేసింది. అంతకు ముందు ధనశ్రీ వర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో తన పేరు నుంచి భర్త పేరుని తొలగించింది. దీంతో అప్పటి నుంచి వీరి విడాకుల గురించి పుకార్లు చేశాయి.ఇప్పుడు ఇద్దరూ ఒకరినొకరు అన్‌ఫాలో చేయడంతో వీరు విడాకులు తీసుకోనున్నట్లు ప్రచారం జరిగింది. ఈ ప్రచారానికి తగ్గట్టుగానే వీరు విడాకులు తీసుకున్నారు.తమ విడాకుల గురించి ఈ జంట అధికారికంగా ప్రకటించారు. ధనశ్రీ వర్మతో విడిపోయిన తర్వాత చాహల్ తనిష్క కపూర్‌తో రిలేషన్ మెయిన్‌టైన్ చేస్తున్నారు. దీనిలో భాగంగానే ఇండియా, న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్‌కు ఆమెను తీసుకువచ్చాడని తెలుస్తోంది. మరి ఈ ప్రచారంపై చాహల్ ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి.

# టోర్నీ వారిదే.. ప్రజంటేషన్ కూ దూరం.. పాక్ కు ఏడుపే తక్కువ..




దాదాపు 30 ఏళ్ల తర్వాత స్వదేశంలో ఒక ఐసీసీ టోర్నీ నిర్వహించామన్న సంతోషం లేదు.. తమ దేశంలో ఇక ఏ జట్టయినా పర్యటించవచ్చు.. అన్న ఉత్సాహమూ లేదు.. పాకిస్థాన్ జట్టుకు మిగిలిందంతా కేవలం ఒక ఏడుపే.. తాజాగా ముగిసిన చాంపియన్స్ ట్రోఫీ ప్రజంటేషన్ కు ఆతిథ్య దేశం అయినప్పటికీ ఆ దేశం నుంచి ఒక్క ప్రతినిధి కూడా వెళ్లింది లేదు. దీన్నంతటినీ చూసి అసలు పాకిస్థాన్ చాంపియన్స్ ట్రోఫీని హెూస్ట్ చేసిందా లేదా? అనే సందేహం వ్యక్తం అవుతోంది.భారత్ విజేతగా నిలిచిన చాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్ మ్యాచ్, ప్రజంటేషన్ కూడా దుబాయ్ లోనే జరిగిన సంగతి తెలిసిందే. అయితే, అధికారికంగా టోర్నీ పాకిస్థాన్ లోనే జరిగినందున ఆ దేశం నుంచి ప్రైజ్ ప్రజంటేషన్ కు ఎవరో ఒకరు రావాలి. కానీ, ఆతిథ్య పాక్ నుంచి ఏ ఒక్క ప్రతినిధి కూడా కనిపించలేదు. దీంతో విస్మయం వ్యక్తమవుతోంది.సహజంగా ఏదైనా పెద్ద టోర్నీ జరిగితే అది ఆ దేశానికి గర్వకారణం. ప్రపంచ కప్ లాంటి వాటి ముగింపునకు అయితే దేశ అధ్యక్షులు హాజరవుతుంటారు. కానీ, చాంపియన్స్ ట్రోఫీ ప్రజంటేషన్ కు మాత్రం పాకిస్థాన్ ప్రతినిధులు వ్యక్తిగత కారణాలతో గైర్హాజరైనట్లు సమాచారం.బోర్డు చైర్మన్ కూ వీలులేదా?పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మోసిన్ నక్వీ కూడా చాంపియన్స్ ట్రోఫీ ప్రజంటేషన్ కు రాలేదు. కారణం.. ఆయన పార్లమెంటు సమావేశాలకు హాజరు కావాల్సి ఉండడమేనట. ఇంకా విచిత్రం ఏమంటే పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ అహ్మద్ దుబాయ్ లోనే ఉన్నా రాలేదట. దీంతో పీసీబీ తీరుపై మాజీ పేస్ బౌలర్ షోయబ్ అక్తర్ విమర్శలు గుప్పించాడు.పాకిస్థాన్ ఆతిథ్య దేశమే అయినా చాంపియన్స్ ట్రోఫీలో భారత్ తో మ్యాచ్ కోసం దుబాయ్ వచ్చింది. గ్రూప్ దశలో వరుసగా రెండు మ్యాచ్ లు ఓడి అందరికంటే ముందే టోర్నీ నుంచి ఔట్ అయింది. దీంతోనే పాక్ లో చాలామంది అభిమానులకు ఆనందం ఆవిరైంది. దీనికితోడు భారత జట్టు అజేయంగా కప్ కొట్టింది.వాస్తవానికి టీమ్ ఇండియా సెమీఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడితే ఫైనల్ లాహెూర్ లో జరిగేది. కానీ, మన జట్టు ఫైనల్ చేరడంతో ఫైనల్ కూడా దుబాయ్ లోనే నిర్వహించారు. దీంతో పాక్ కు ఫైనల్ నిర్వహణ ఆశ కూడా లేకపోయింది. ఆపై టీమ్ ఇండియా విజేతగా నిలవడంతో మన జట్టుకు కప్పు అందించడం ఇష్టం లేక పాక్ బోర్డు నుంచి ఒక్కరూ ఆ వేడుకలో పాల్గొనలేదనే అభిప్రాయం వినిపిస్తోంది.కప్ ప్రదానంలో పోడియం మీదకు వవరిని ఆహ్వానించాలో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) నిర్ణయిస్తుంది. పీసీబీ సీవోవో సమైర్ దుబాయ్ లోనే ఉన్నప్పటికీ ఆయనకు ఆహ్వానం దక్కలేదని సమాచారం. ఐసీసీకి, సమైర్ కు సరైన సమాచారం లేదని, అందుకే ఇలా జరిగిందనే కథనాలు వస్తున్నాయి. ప్రజంటేషన్ లో ఐసీసీ చైర్మన్ జై షా, బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి దేవజిత్ సైకియా, ట్వోజ్ పాల్గొన్నారు.

# ఒక ఆట ఆడుకొంటున్నారు..

న్యూఢిల్లీ, మార్చి 10: దుబాయి వేదికగా జరిగిన చాంపియన్స్ ట్రోఫీ – 2025 విజేతగా రోహిత్ శర్మ సారథ్యంలోని భారత్ జట్టు విజయం సాధించింది. భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ బాడీపై తీవ్ర విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షమా మహమ్మద్.. ఈ విజయంపై సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. చారిత్రాత్మక విజయంపై రోహిత్‌తోపాటు అతని బృందాన్ని షమా అభినందనలు తెలిపారు. ఈ ట్రోఫీ గెలుపొందడంలో భారత్ జట్టు అత్యంత ప్రతిభా పాటవాలు ప్రదర్శించిందన్నారు. ఈ సందర్భంగా భారత్ జట్టుపై ప్రశంసల జల్లు కురిపించారు. అయితే ఇటీవల భారత్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ బాడీతోపాటు ఆయన ఫిట్‌నెస్‌పై తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.మరి ముఖ్యంగా రోహిత్ శర్మపై కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షమా మహమ్మద్ చేసిన విమర్శలు పెద్ద దుమారాన్ని రేపాయి. ఇంకా చెప్పాలంటే.. రోహిత్ బాడీ షేమింగ్‌ను లక్ష్యంగా చేస్తుకొని .. షమా మహమ్మద్ తీవ్ర విమర్శలు గుప్పించింది. అయితే ఈ ఛాంపియన్స్ ట్రోఫీ



సాధించడం ద్వారా రోహిత్ శర్మ అందరి నోళ్లు మూయించినట్లు అయింది. మరి ముఖ్యంగా ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు షమా మహ్మమద్‌ను పరోక్షంగా జవాబు చెప్పినట్లు అయింది. అదేవిధంగా విజయంలో కీలక పాత్ర పోషించి 76 పరుగులు చేసిన రోహిత్ శర్మకు హ్యాట్స్ ఆఫ్ చెప్పింది.ఇకమిడిల్ ఓవర్లలో మ్యాచ్‌ని నిలబెట్టిన శ్రేయాస్ అయ్యర్,కేఎల్ రాహుల్‌ని ఆమె అభినందించింది.ఇటీవల రోహిత్ శర్మ ఓ స్పోర్ట్స్ మ్యాన్ ఇంత ఫ్యాట్‌గా ఉంటాడా! ఆయన బరువు తగ్గాల్సిన అవసరం ఉంది! టీమిండియా కెప్టెన్లలో అత్యంత ఆకట్టుకోలేకపోయినా కెప్టెన్ రోహిత్ శర్మనే" అంటూ ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ స్టేజ్ అనంతరం టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై షమా మహమ్మద్ బాడీ షేమింగ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ షమా మహమ్మద్ వ్యాఖలపై బీజేపీ స్పందించింది. ఆమెను లక్ష్యంగా చేసుకునొ సోషల్ మీడియలో పోస్టులు పెట్టింది. అలాగే బీసీసీఐ సైతం స్పందించింది. ఇక రోహిత్ శర్మపై గతంలో అలా.. తాజా విజయం అనంతరం షమా మహమ్మద్ ఇలా స్పందించడంతో.. నెటిజన్లు తమదైన శైలిలో ఆమెపై ట్రోలింగ్‌కు తెర తీశారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి షమా మహమ్మద్‌ను నెటిజన్లు ఓ ఆట ఆడుకొంటున్నారు.
దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్స్‌లో టీమిండియా తన సత్తా చాటింది. తొలుత బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్‌ను 251 పరుగులకే టీమిండియా బౌలర్లు కట్టడి చేశారు.

# నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

దేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా ఒత్తిడికి లోనవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ నిర్ణయాలు సహా పలు అంశాల నేపథ్యంలో పసిడి రేట్లలో మార్పు వస్తుంది. ఈ నేపథ్యంలో నేటి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.భారతదేశంలో బంగారం ధరలు గత కొన్ని రోజులుగా హెచ్చుతగ్గులు అవుతున్నాయి. కానీ వెండి ధరలు మాత్రం కొంత స్థిరంగా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో నిర్ణయాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తాయి. ముఖ్యంగా అమెరికా డాలర్ విలువ పెరగడం, వడ్డీ రేట్ల మార్పు వంటి అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలో నేడు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.ఈరోజు గోల్డ్ రేట్లు..బంగారం, వెండి ధరలు ప్రతి రోజు కూడా మారుతుంటాయి. గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం ప్రస్తుతం 2025 మార్చి 10న తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్టణంలో



# కుల్దీప్‌ను మళ్లీ తిట్టిన కోహ్లీ.. మ్యాచ్ అయ్యాక కూడా..



టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ మరోసారి కల నెరవేర్చుకున్నాడు. ఐసీసీ ట్రోఫీ విన్నింగ్ టీమ్‌లో భాగమవ్వాలని అనుకున్న చైనామన్ బౌలర్.. ఏడాది గ్యాప్‌లో తన డ్రీమ్‌ను రెండోసారి నిజం చేసుకున్నాడు. టీ20 వరల్డ్ కప్–2024 గెలిచిన భారత జట్టులో భాగమైన కుల్దీప్.. తాజాగా చాంపియన్స్ ట్రోఫీ–2025ని కైవసం చేసుకున్న టీమిండియా తుదిజట్టులోనూ కీలక పాత్ర పోషించాడు. అయితే ఇంత చేసినా అతడికి తిట్లు మాత్రం తప్పడం లేదు. అసలు కుల్దీప్‌కు ఈ పరిస్థితి రావడానికి కారణమేంటి అనేది ఇప్పుడు చూద్దాం..త్రో అందుకోలేక..చాంపియన్స్ ట్రోఫీ–2025లో కుల్దీప్ పెద్దగా రాణించలేదు. వికెట్లు తీయకపోగా భారీగా పరుగులు సమర్పించుకొని టీమ్‌కు భారమయ్యాడు. అయినా అతడి టాలెంట్, అనుభవంపై నమ్మకం ఉంచిన రోహిత్.. కివీస్‌తో ఫైనల్ మ్యాచ్‌లోనూ ఆడించాడు. కసి మీదున్న కుల్దీప్.. టైటిల్ ఫైట్‌లో 2 కీలక వికెట్లతో చెలరేగాడు. అయితే ఎప్పటిలాగే ఫీల్డింగ్ మిస్టేక్స్‌తో మళ్లీ హిట్‌మ్యాన్‌కు దొరికిపోయాడు. తన బౌలింగ్‌లో విరాట్ కోహ్లీ వేసిన త్రోను అందుకోలేక తిట్లు తిన్నాడు.ఆ మాత్రం తెలియదా..కుల్దీప్ బౌలింగ్‌లో టామ్ లాథమ్ ఆఫ్ సైడ్ కొట్టిన బంతిని కోహ్లీ వెంటనే అందుకున్నాడు. నాన్ స్ట్రయికర్ ఎండ్‌కు విసిరాడు కింగ్. కానీ వికెట్లకు దూరంగా ఉన్న కుల్దీప్.. బంతిని అందుకోకుండా దూరం నుంచి చూస్తూ ఉండిపోయాడు. అతడు గనుక స్టంప్స్ దగ్గరకు వచ్చి బాల్‌ను పిక్ చేసుకొని కొట్టేసి ఉంటే లాథమ్ రనౌట్ అయ్యేవాడు. కానీ కుల్దీప్ నిర్లక్ష్యంతో బతికిపోయాడు. ఇది చూసిన రోహిత్, కోహ్లీ సీరియస్ అయ్యారు.ఎందుకు పట్టుకోలేదు..బంతిని ఎందుకు పట్టుకోలేదంటూ కుల్దీప్ వైపు చూస్తూ విరాట్ ఏదో అన్నాడు. ఆ వీడియో చూస్తే బూతులు తిడుతున్నట్లే ఉందని నెటిజన్స్ అంటున్నారు. కుల్దీప్ తప్పిదం చూసిన గంభీర్ కూడా అలా మిస్ అయ్యిందేంటి అనేలా ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. రోహిత్ అయితే ఏం చెప్పాలో తెలియక తల మీద చేతులు పెట్టుకొని సైలెంట్ అయిపోయాడు. కాగా, సెమీస్‌లో ఆసీస్‌తో మ్యాచ్‌లోనూ కుల్దీప్ ఇలాగే బంతిని అందుకోకుండా దూరం నుంచి తమాషా చూడటంతో రోహిత్–కోహ్లీ ఇద్దరూ బూతుల దండకం అందుకున్నారు. ఇకపోతే, మ్యాచ్ టైమ్‌లో తిట్టుకున్నా కప్పు గెలిచాక కుల్దీప్‌ను రోహిత్–విరాట్ హగ్ చేసుకున్నారు. అతడితో కలసి సంబురాలు చేసుకున్నారు.

# పాక్ కెప్టెన్ ఒళ్లు బలిసిన వ్యాఖ్యలు.. లెజెండ్ అని చూడకుండా..




భారత్ పేరు చెబితే భగ్గుమనే పాకిస్థాన్.. ఎప్పుడూ మన మీద పడి ఏడుస్తూ ఉంటుంది. టీమిండియా ఏం చేసినా విమర్శలు చేయడం వాళ్లకు పరిపాటిగా మారింది. భారత జట్టుతో పాటు ఆటగాళు ్ల, కామెంటేటర్లు.. ఆఖరికి సీనియర్ క్రికెటర్లను కూడా పాక్ వదలడం లేదు. తాజాగా లెజెండ్ సునీల్ గవాస్కర్‌ను టార్గెట్ చేసుకొని విమర్శలకు దిగాడో పాక్ మాజీ కెప్టెన్. గవాస్కర్‌పై అతడు ఒళ్లుబలిసే వ్యాఖ్యలు చేశాడు. ఈ వివాదం గురించి మరింతగా తెలుసుకుందాం..మీ వల్ల కాదుచాంపియన్స్ ట్రోఫీ–2025కి ఆతిథ్యం ఇచ్చిన పాకిస్థాన్ వరుస ఓటములతో గ్రూప్ దశలోనే ఇంటిదారి పట్టింది. భారత్‌తో పాటు ఇతర జట్ల చేతుల్లో చిత్తుగా ఓడింది. దీంతో గవాస్కర్ ఆ టీమ్ పరువు తీశాడు. ఇండియా–బీ జట్టు మీద కూడా రిజ్వాన్ సేన గెలవలేదన్నాడు. ఈ వ్యాఖ్యలపై పాక్ మాజీ కెప్టెన్ ఇంజమాముల్ హక్ సీరియస్ అయ్యాడు. గవాస్కర్ ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. ఊరుకునేది లేదు'భారత్ బాగా ఆడింది. వాళ్లు మ్యాచ్ గెలిచారు. అంతవరకు ఓకే. కానీ గవాస్కర్ అలా మాట్లాడాల్సింది కాదు. ఆయన ఒకసారి రికార్డులు చూసుకోవాలి. పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడకుండా తప్పించుకునేందుకు ఆయన షార్జాకు పారిపోవడం మర్చిపోయారా.. గవాస్కర్ మా కంటే సీనియర్. కాబట్టి ఆయనకు రెస్పెక్ట్ ఇస్తాం. అంతమాత్రాన ఇలా మాట్లాడితే ఊరుకోం' అని ఇంజమామ్ చెప్పుకొచ్చాడు. ఈ కామెంట్స్ విన్న నెటిజన్స్.. గవాస్కర్‌ను అన్ని మాటలు అంటావా అని ఇంజమామ్ మీద సీరియస్ అవుతున్నారు. భారత బీ టీమ్ కాదు, సీ టీమ్ చేతుల్లోనూ పాక్ ఓడుతుందని కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి చిల్లర వేషాలు మానుకోవాలని సూచిస్తున్నారు. గవాస్కర్ ముందు మీరెంత అని దుయ్యబడుతున్నారు.

# ఐపీఎల్‌కు కేంద్రం షాక్.. క్యాష్ రిచ్ లీగ్‌లో అవి బంద్




చాంపియన్స్ ట్రోఫీ–2025 ఎట్టకేలకు ముగిసింది. 3 వారాల పాటు అందర్నీ అలరించిన మెగా టోర్నీ భారత్–న్యూజిలాండ్ మధ్య జరిగిన సండే ఫైట్‌తో కంప్లీట్ అయింది. దీంతో ఇక అందరి ఫోకస్ క్రమంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ కొత్త సీజన్ వైపు మళ్లుతోంది. ఇప్పటికే అన్ని జట్లు నయా సీజన్ కోసం ప్రిపరేషన్స్ స్టార్ట్ చేశాయి. ఈ తరుణంలో క్యాష్ రిచ్ లీగ్ నిర్వాహకులకు బడా షాక్ తగిలింది. దాని గురించి మరింతగా తెలుసుకుందాం..ఆ యాడ్స్‌పై బ్యాన్ఐపీఎల్‌కు బిగ్ షాక్ ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. క్యాష్ రిచ్ లీగ్ మ్యాచుల ప్రసారం సమయంలో వచ్చే పొగాకు, మద్యం అడ్వర్టయిజ్‌మెంట్ల మీద బ్యాన్ విధించాలని స్పష్టం చేసింది. ఈ మేరకు ఐపీఎల్ చైర్‌పర్సన్‌కు లేఖ రాసింది కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ. సరోగసీ యాడ్స్‌ను కూడా టెలికాస్ట్ చేయొద్దని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ సింగ్ ధుమాల్‌కు రాసిన లేఖలో హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ అతుల్ గోయల్ స్పష్టం చేశారు.బోర్డు ఏం చేస్తుందో..బీసీసీఐ నిర్వహించే టోర్నమెంట్లు, బోర్డుకు సంబంధించిన స్పోర్ట్స్ ఫెసిలిటీ సెంటర్లలో టొబాకో, ఆల్కహాల్, సరోగసీకి సంబంధించిన యాడ్స్‌ను ప్రదర్శించొద్దని కేంద్రం పేర్కొంది. ఐపీఎల్‌లో పాల్గొనే ఆటగాళ్లతో పాటు కామెంటేటర్లు కూడా అలాంటి ప్రొడక్ట్స్‌ను ప్రమోట్ చేయకుండా అడ్డుకోవాలని ఆరోగ్య మంత్రిత్వ శాఖ కోరింది. క్రికెటర్లు యూత్‌కు రోల్ మోడల్స్ అని తెలిపింది. దేశంలో అతిపెద్ద క్రీడా సంబురమైన ఐపీఎల్ మీద సామాజిక బాధ్యత ఉందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని.. పొగాకు, ఆల్కహాల్ ఉత్పత్తుల యాడ్స్ మీద బ్యాన్ విధించాలని రిక్వెస్ట్ చేసింది. కాగా, మార్చి 22 నుంచి ఐపీఎల్ కొత్త సీజన్ షురూ కానుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కోర్టు బోనెక్కబోతున్న బాలీవుడ్ స్టార్స్



రోల్ మోడల్స్ గా ఉండాల్సిన సినీ తారలు... రూల్స్ బ్రేక్ చేస్తున్నారు. దేశంలో యథేచ్ఛగా సాగుతున్న పాన్ గుట్కా మసాలా వినియోగంపై అవగాహన కల్పించాల్సింది పోయి.... అమాయక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కేవలం డబ్బుల కోసం బాధ్యతను మరిచిపోయి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పైగా కాన్సర్ కారకాలకు దూరంగా ఉండాలని చెప్పాల్సిన బడా స్టార్లు.... ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుకోవడంపై ఆవేదన చెందిన జైపూర్ నివాసి యోగేంద్ర సింగ్ బడియాల్ కోర్టులో పిటిషన్ వేశాడు. దీంతో బాలీవుడ్? హీరోలకు బిగ్ షాక్ తగిలింది. అజయ్ దేవగన్ లకు న్యాయస్థానం లీగల్ నోటీసులు జారీ చేసింది. నిషేధిత, అనారోగ్యం కలిగించే పాన్ మసాలాకు మద్దతుగా ప్రచారం చేసిన ఈ ముగ్గురు హీరోలు విచారణకు హాజరు కావాలని స్పష్టమైన అదేశాలు జారీ చేసింది. లేకపోతే కఠిన చర్యలు తప్పవని కోర్టు వార్నింగ్ ఇవ్వడం బీ టౌన్ లో కలకలం రేపుతోంది. మార్చి 19వ తేదీన జరిగే కోర్టు విచారణకు హాజరు కావాలని సూచించింది. గుట్కా లో కుంకుమపువ్వు వినియోగిస్తున్నట్లు ముగ్గురు హీరోలు అడ్వర్టైజ్‌మెంట్ లో చెప్పడంతో బడియాల్ కోర్టు ను ఆశ్రయించాడు. కుంకుమ పువ్వు ధర కిలో దాదాపు నాలుగు లక్షల దాకా ఉంటుందని... అలాంటిది ఐదు రూపాయాలకు లభించే మసాలా యాడ్ లో ఎలా ఇస్తున్నారని ఫిర్యాదులో ప్రశ్నించాడు. ఇలా ప్రజలను మభ్య పెట్టేలా యాడ్స్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొగాకు ఉత్పత్తులకు స్టార్ హీరోలు ఇలా ప్రచారం చేయడం వల్ల అమాయ ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారని సూచించాడు. విచారణ చేపట్టిన వినియోగదారుల ఫోరం చైర్మన్ గైర్సిలాల్ మీనా, సభ్యురాలు హేమలత అగర్వాల్ పాన్ మసాలా నోటీసులు జారీ చేశారు.

## జపాన్ లో కలెక్షన్స్ పరంగా టాప్ 5 ఇండియన్ మూవీస్ ఏవి? 'దేవర' బీట్ చేయగలదా ?

తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా చాటిచెబుతూ.. టాలీవుడ్ ని నెక్ట్స్ లెవెల్ కి తీసుకెళ్లారు దర్శకధీరుడు రాజమౌళి. ప్రభాస్ నటించిన బాహుబలితో విదేశాల్లో తెలుగు సినిమాలకు అదిరిపోయే మార్కెట్ క్రియేట్ చేయగలిగారు జక్కన్న. ప్రస్తుతం మన ఇండియన్ సినిమాలకు విదేశాల్లో ఎంతటి క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ముఖ్యంగా జపాన్ లో మన సినిమాలకు బ్రహ్మరథం పడుతుంటారు.ముందుగా జపాన్‌లో రజనీకాంత్‌కు ఊహించని క్రేజ్ ఉంది. 1995 సంవత్సరంలో ముత్తు రిలీజై ప్రభంజనం కొనసాగించింది. ముత్తు సినిమా కలెక్షన్ల వర్షం కురిపించింది. అప్పటి నుంచి రజనీకి విశేషమైన అభిమానగణం అక్కడ ఏర్పాటైంది. రజనీకాంత్ సినిమా రిలీజైందంటే.. అక్కడ కూడా ఖచ్చితంగా హడావిడి ఉంటుంది. ఆ తర్వాత బాలీవుడ్ హీరోలు బాగా పాపులర్ అయ్యారు. ఇక బాహుబలి తర్వాత నుంచి టాలీవుడ్ హీరోలవంతు వచ్చింది.ఎంట్రీ ఇవ్వడమే లేట్ అన్నట్టు నాటి నుంచి తెలుగు హీరోలు అక్కడ కలెక్షన్స్ ని కుమ్మేస్తున్నారు. ప్రస్తుతం జపాన్ లో అత్యధిక వసూళ్లను రాబట్టిన టాప్ 5 ఇండియన్ సినిమాల లిస్ట్ పరిశీలిస్తే.. ఆర్ఆర్ఆర్ 2400 మిలియన్ల జపనీస్ డాలర్స్ ని కలెక్ట్ చేసి నెంబర్ 1 స్థానంలో ఉంది. ఆ తర్వాత 305 మిలియన్ డాలర్లతో బాహుబలి2 రెండవ స్థానంలో ఉంది. 131 మిలియన్ డాలర్లతో మగధీర మూడవ స్థానం, 130 మిలియన్ డాలర్లతో మగధీర చిత్రం 4వ స్థానం.. 75 మిలియన్ డాలర్లతో బాహుబలి 5వ స్థానంలో ఉన్నాయి.




సినిమాతో జపాన్ లో రామ్ చరణ్, ఎన్టీఆర్ లకు భారీ క్రేజ్ ఏర్పడింది. రీసెంట్ గానే ఆయన నటించిన రంగస్థలం సినిమా రిలీజ్ అయ్యి 40 మిలియన్ డాలర్లు కలెక్షన్స్ రాబట్టింది. దాంతో ఇప్పుడు ఎన్టీఆర్ కూడా తన 'దేవర' చిత్రాన్ని జపాన్ లో విడుదల చేయడానికి రెడీ అయ్యారు. ఈ నెల 28న దేవర సినిమాను జపాన్ లో రిలీజ్ చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమాకి సంబంధించిన అడ్వాన్స్ బుకింగ్స్ కూడా మొదలయ్యాయి. ఎన్టీఆర్ సైతం పలు జపాన్ టీవీ చానెల్స్ కి ఇంటర్వ్యూస్ కూడా ఇస్తున్నారు.మరి దేవర చిత్రంతో ఎన్టీఆర్ ఆ రేంజ్ కలెక్షన్స్ సాధిస్తారా.. ఆ సినిమాలను బీట్ చేసి టాప్ లో నిలబడతారా అన్నది చూడాలి. ఇక తెలుగులో దేవర చిత్రం రిలీజ్ అయ్యి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఆ చిత్రం.. టాక్ తో సంబంధం లేకుండా బాక్సాఫీస్ దగ్గర భారీ వసూళ్లను రాబట్టింది. అలానే ఎన్టీఆర్ చేతిలో ప్రస్తుతం భారీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. హృతిక్ రోషన్ తో కలిసి 'వార్ 2' మూవీలో నటిస్తున్నారు. ఇది బాలీవుడ్ డెబ్యూ కావడంతో ఎదురుచూస్తున్నారు.

# చిరంజీవి మూవీ ప్లేస్ లో పవన్ సినిమా



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'హరిహరవీరమల్లు' సినిమా విడుదలతేదీ మరోసారి వాయిదా పడబోతోంది. ఈ విషయాన్ని ఇంకా నిర్మాత ఎం. దయాకర్ రావు అధికారికంగా ప్రకటించలేదు కానీ ఫిల్మ్ నగర్ లో ఈ వార్త విశేషంగా చక్కర్లు కొడుతోంది. బ్రిటీషర్స్, మొగలాయి చక్రవర్తుల కాలానికి సంబంధించిన చారిత్రక కథతో ఎ.ఎం. రత్నం సమర్పణలో 'హరిహర వీరమల్లు' తెరకెక్కుతోంది. రెండు భాగాలుగా రాబోతున్న ఈ సినిమా షూటింగ్ తొలి భాగం దాదాపు పూర్తయ్యింది. అయితే పవన్ కళ్యాణ్ పై ఓ కీలక ఘట్టాన్ని రాజస్థాన్ లో చిత్రీకరించాల్సి ఉందని తెలుస్తోంది. దానికి పవన్ కళ్యాణ్ డేట్స్ ఇవ్వలేకపోవడంతో అనివార్యంగా ఈ సినిమా విడుదలను వాయిదా వేయబోతున్నారని సమాచారం. ఆ ఎపిసోడ్ లేకుండానే సినిమాను విడుదల చేయాలని కూడా మేకర్స్ భావించారట. అయితే... అత్యంత కీలకమైన ఆ ఘట్టం లేకుండా విడుదల చేస్తే... అభిమానులు నిరాశ పడే ఆస్కారం ఉందని భావించి, దానికంటే విడుదలను వాయిదా వేయడమే బెటర్ అని అనుకున్నారట. ఇప్పటికే పోస్ట్ ప్రొడక్షన్ పనులను కూడా దాదాపుగా పూర్తి చేసిన బృందం ఈ చిత్రాన్ని ఇప్పుడు ముందు అనుకున్న మార్చి 28న కాకుండా మే 9న విడుదల చేస్తుందట.ఒకరికి మోదం... ఒకరికి ఖేదం! నిజానికి కొంతకాలంగా 'హరిహర వీరమల్లు' సినిమా మార్చి 28న రాకపోవచ్చుననే ప్రచారం జరుగుతోంది. అందుకే ఆ తేదీలలో నితిన్ 'రాబిన్ హుడ్' సంగీత్ శోభన్ 'మ్యాడ్ స్క్వేర్' మూవీస్ ను ఆ చిత్రాల నిర్మాతలు విడుదల చేయడానికి సిద్ధపడ్డారని తెలిసింది. కానీ మొన్నటి వరకూ 'హరిహర వీరమల్లు' చిత్ర సమర్పకులు ఎ.ఎం. రత్నం మార్చి 28న తమ చిత్రం వస్తుందనే పోస్టర్స్ ద్వారా తెలిపారు. మార్చి చివరి వారంతో ఈ రెండు తెలుగు సినిమాలతో పాటు మోహన్ లాల్, పృథ్వీరాజ్ మలయాళ చిత్రం 'ఎంపరాన్', విక్రమ్ తమిళ చిత్రం 'వీరధీర శూరన్2' కూడా తెలుగులో డబ్ అయ్యి విడుదల కాబోతున్నాయి. ఇప్పుడు 'హరిహర వీరమల్లు' విడుదల వాయిదా పడిందని తెలియడంతో వీరందరూ హ్యాపీ.మరిన్ని సినిమా వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి అయితే... 'హరిహర వీరమల్లు' సినిమా మే 9న విడుదల కాబోతోందనే వార్తలలో నిజం ఉంటే మాత్రం... ఇప్పటికే ఆ డేట్ ను బ్లాక్ చేసుకున్న ఇద్దరు నిర్మాతలు కాస్తంత ఇబ్బంది పడాల్సిందే. సంక్రాంతి బరిలోకి 'విశ్వంభర' దిగాల్సిన మెగాస్టార్ చిరంజీవి తన కొడుకు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'కు దారి ఇచ్చి... తన చిత్రాన్ని వాయిదా వేసుకున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు అనుకున్న సమయంలో పూర్తి కాకపోవడంతో 'విశ్వంభర' మేకర్స్ తమ చిత్రాన్ని మే9 కి వాయిదా వేశారు. ఎందుకంటే మే 9 చిరంజీవి కలిసొచ్చిన రోజు. ఆయన నటించిన 'జగదేకవీరుడు అతిలోకసుందరి', 'గ్యాంగ్ లీడర్' చిత్రాలు అదే తేదీన విడుదల అయ్యి, ఘన విజయాలను సొంతం చేసుకున్నాయి. అయితే... ఇప్పుడు తమ్ముడు పవన్ కళ్యాణ్ కోసం చిరంజీవి ఏర్పడింది.

## మళ్ళీ రిపీట్ అవుతున్న 'సీటీమార్' కాంబో




ప్రముఖ నిర్మాత శ్రీనివాస చిట్టూరి మరో కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సమంత తో 'యూ టర్న్' మూవీని తెలుగులో పునర్ నిర్మించిన ఆయన ఆ తర్వాత 'సీటీమార్, వారియర్, కస్టడీ, స్కంద, నా సామిరంగ' వంటి చిత్రాలను నిర్మించారు. ఊర్వశీ రౌతేలా నాయికగా ఆయన నిర్మించిన 'బ్లాక్ రోజ్' విడుదల కావాల్సి ఉంది. ఇదిలా ఉంటే... తన 'సీటీమార్' కథానాయకుడు గోపీచంద్ తోనే శ్రీనివాస చిట్టూరి ఇప్పుడీ సినిమా తీస్తున్నారు. దీనికి పవన్ కుమార్ సమర్పకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు 'ఘాజీ' జాతీయ స్థాయిలో గుర్తింపును, అవార్డును పొందిన సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్నారు. 'ఘాజీ' ఘన విజయం తర్వాత సంకల్ప్ రెడ్డి తెరకెక్కించిన 'అంతరిక్షం' హిందీ సినిమా 'ఐబి 71' ఆశించిన స్థాయిలో ఆడలేదు.ఇప్పుడు గోపీచంద్, సంకల్ప రెడ్డి కాంబోలో భారీ స్థాయి హిస్టారికల్ ఎపిక్ మూవీని నిర్మించబోతున్నట్టు శ్రీనివాస చిట్టూరి తెలిపారు. ఈ చిత్ర ప్రారంభోత్సవానికి మూవీ కోర్ టీమ్, ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. గతంలో వాటర్ బ్యాక్ డ్రాప్ లో 'ఘాజీ'ని, స్పేస్ బ్యాక్ డ్రాప్ లో 'అంతరిక్షం'ను, స్కై బ్యాక్ డ్రాప్ లో 'ఐ.బి. 71' చిత్రాలను రూపొందించిన సంకల్ప్ రెడ్డి ఇప్పుడీ తాజా ప్రాజెక్ట్ లో ఫైర్ ఎలిమెంట్ ని క్రియేటివ్ గా ఎక్స్ ఫ్లోర్ చేయబోతున్నట్టు చెప్పారు. భారతీయ చరిత్రలోని కీలకమైన, మర్చిపోలేని ఓ సంఘటనను విజువల్ వండర్ గా ప్రజెంట్ చేయబోతున్నట్టు తెలిపారు. 7వ శతాబ్దంలో జరిగిన ఓ ప్రధానమైన, ఇంకా అన్వేషించబడని చారిత్రక సంఘటన ఆధారంతో ఈ సినిమా రూపుదిద్దుకుంటోందని అన్నారు. భారతీయ వారసత్వం మర్చిపోయిన అధ్యాయానికి ఇది జీవం పోస్తుందని చెప్పారు. మణికంథన్ ఎస్ డీవోపీగా వర్క్ చేయబోతున్న ఈ సినిమాకు పృథ్వీ మాస్టర్ యాక్షన్ కొరియోగ్రాఫర్.

# 18 యేళ్ళ తర్వాత




ఒకప్పుడు షాహిద్ కపూర్ కరీనా కపూర్ అంటే బాలీవుడ్ లో సూపర్ క్రేజ్ ఉండేది. వారు కలిసి నటించిన పలు చిత్రాలు మంచి విజయాన్ని కూడా అందుకున్నాయి. "చుప్ చుప్ కే, ఫిదా, 36 చైనా టౌన్" చిత్రాలలో నటించిన వీరు చివరగా 'జబ్ వియ్ మెట్' జంట కట్టారు. ఆ సినిమా 2007లో జనం ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఆ సమయంలో వీరిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యాన్ని చూసి చాలామంది త్వరలో షాహిద్, కరీనా పెళ్ళి చేసుకుంటారని భావించారు. వీళ్ళు కూడా కలిసి పలు కార్యక్రమాలకు హాజరు కావడం, సినిమా వేడుకల్లో పాల్గొనడం చేశారు. దాంతో వీరి మధ్య బలమైన ప్రేమ బంధం ఉందని, అది వివాహానికి ఖచ్చితంగా దారితీస్తుందని అంతా అనుకున్నారు. కానీ ఏం జరిగిందో ఏమో... కరీనా కపూర్, షాహిద్ కపూర్ మధ్య దూరం పెరిగింది. 'జబ్ వియ్ మెట్' తర్వాత మళ్ళీ కలిసి నటించలేదు. కరీనా... అప్పటికే పెళ్ళై, విడాకులు తీసుకున్న సైఫ్ అలీ ఖాన్ ను 2012లో పెళ్ళి చేసుకుంది. షాహిద్ కపూర్ 2015లో మీరా రాజ్ పుత్ ను పెళ్ళాడాడు. ఇక అప్పటి నుండి ఎవరికి కెరీర్ వారు కొనసాగిస్తున్నారు.లవ్ బ్రేకప్ జరిగిన తర్వాత ఇటు కరీనా కపూర్, అటు షాహిద్ కపూర్ ఇద్దరూ కలిసి ఏనాడు, ఏ వేదిక పంచుకోలేదు. కనీసం సినిమా రంగానికి చెందిన ఫంక్షన్స్ లోనూ కలిసి ఒక్క ఫోటో కూడా దిగలేదు. అలాంటి వీరిద్దరూ దాదాపు 18 సంవత్సరాల తర్వాత ఇప్పుడు ఐఫా వేడుకలో కలిసి స్టేజ్ షేర్ చేసుకున్నారు. వీరిద్దరి చేతుల మీదగా నిర్వాహకులకు కొన్ని అవార్డులను ఇవ్వడానికి స్టేజ్ పైకి పిలిచారు. ఆ సమయంలో ఒకరితో ఒకరు మాట్లాడుకుండా, ఎడముఖం పెదముఖంగా వ్యవహరించారు. చెరొక దిక్కు చూస్తుండిపోయారు. అస్సలు పరిచయమే లేని వ్యక్తుల్లా వ్యవహరించారు. చివరకు కరీనా కపూర్ చొరవ తీసుకుని, షాహిద్ భుజాన్ని తట్టి అతన్ని పలకరించింది. ఓ విషయమై ఆరా తీసింది. దాంతో షాహిద్ ముఖం వెయ్యి వాల్ట్స్ బల్బులా వెలిగిపోయింది. ఆమెకు నవ్వుతూ బదులిచ్చాడు. కరీనా కపూర్ కూడా తరచి తరచి అతన్ని ప్రశ్నలు వేసి జవాబును రాబట్టింది. ఈ వీడియోను చూసిన లేకుండా ఉంది.

## పెళ్ళి రోజు సందర్భంగా భర్తకు గుండు!



నటి ఖుష్బూ బాలనటిగా కెరీర్ ప్రారంభించి, కథానాయికగా ఎదిగింది. ఇప్పుడు క్యారెక్టర్ ఆర్టిస్టుగా రాణిస్తోంది. బహుభాషా నటిగా పేరు తెచ్చుకున్న ఖుష్బూకు తెలుగులోనే కాదు... తమిళంలోనూ ఎంతోమంది అభిమానులు ఉన్నారు. ఆమెపై విపరీతమైన ప్రేమను పెంచుకున్న తమిళ అభిమానులు ఏకంగా అప్పట్లో గుడి కూడా కట్టారు. నటిగా రాణిస్తున్న సమయంలోనే దర్శకుడు సుందర్ సి ని ఖుష్బూ ప్రేమ వివాహం చేసుకుంది. వారికి ఇద్దరు పిల్లలు.సామాజిక కార్యక్రమాలలోనూ బిజీగా ఉండే ఖుష్బూ రాజకీయ రంగప్రవేశం చేసి, ప్రత్యక్షరాజకీయాల్లోనూ పాల్గొంది. డీఎంకే పార్టీతో రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి, ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరింది. ప్రస్తుతం ఖుష్బూ బీజేపీలో ఉంది. ఆమె భర్త దర్శకుడు సుందర్ సినిమాలను తెరకెక్కిస్తూనే, కీలక పాత్రలూ పోషిస్తున్నారు. అలానే సొంత బ్యానర్ లో చిత్రాలను నిర్మిస్తున్నారు. ఓ పక్క సినిమాల్లో నటిస్తూ, పాలిటిక్స్ లో యాక్టివ్ గా ఉంటూ కూడా ఖుష్బూ ఈ సినిమా నిర్మాణ వ్యవహారాలను చక్కదిద్దుతూ ఉంటారు. ఆ మధ్య సుందర్ నిర్మించిన 'అరణ్మనై-4' వంద కోట్ల గ్రాస్ ను సాధించింది. తెలుగులోనూ 'బాక్' పేరుతో డబ్ అయ్యి, ఇక్కడ మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఈ యేడాది సంక్రాంతి కానుకగా సుందర్ సి గతంలో తెరకెక్కించిన 'మదగజరాజా' విడుదలైంది. ఈ సినిమా కూడా పొంగల్ బరిలో తన సత్తాను చాటింది. ప్రస్తుతం సుందర్ సి. నయనతార నాయికగా 'మూకుత్తి అమ్మన్' మూవీకి సీక్వెల్ చేస్తున్నారు.

# నందినీ రెడ్డితో సమంత మరోసారి...



స్టార్ హీరోయిన్ సమంత లేడీ డైరెక్టర్ నందిని రెడ్డి ది హిట్ కాంబినేషన్. కృష్ణవంశీ పాటు పలువురి దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేసిన నందినీ రెడ్డి ఆ తర్వాత దర్శకురాలిగా మారి పలు విజయవంతమైన చిత్రాలను రూపొందించారు. 'అలా మొదలైంది'తో దర్శకురాలిగా కెరీర్ ప్రారంభించిన నందినీ రెడ్డి స్టార్స్ వెనక పడకుండా, కథకు ప్రాధాన్యమిచ్చి సినిమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. సిద్ధార్థ్, సమంత జంటగా గతంలో 'జబర్ దస్త్' మూవీని తెరకెక్కించారు నందినీరెడ్డి. ఆ సినిమా పెద్దంతగా ఆడలేదు. అయితే ఆ తర్వాత వచ్చిన 'ఓ బేబీ' ఘన విజయం సాధించింది. అంతేకాదు... నటీమణులు లక్ష్మీ సమంతలకు, నాగశౌర్య తేజ సజ్జా రావు రమేశ్ లకు మంచి పేరునూ తెచ్చిపెట్టింది. ఇప్పుడు మరోసారి సమంత నాయికగా తానో సినిమా చేయబోతున్నానని నందినీ రెడ్డి తెలిపింది.నాగచైతన్య నుండి విడిపోయిన తర్వాత కొంతకాలం ఆరోగ్యంపై దృష్టిపెట్టిన సమంత నిదానంగా కోలుకుంది. వెబ్ సీరిస్ లతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంటూనే సొంత నిర్మాణ సంస్థనూ స్థాపించింది. తన సొంతబ్యానర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను సమంత నిర్మిస్తోంది. ఇవాళ మహిళలకు చిత్రసీమలో తగిన ప్రాధాన్యం లేదనేది వాస్తవం. అలానే వేతనాల విషయంలోనూ ఎంతో వ్యత్యాసం ఉంది. ఇలాంటి వాటికి తావు ఇవ్వకుండా సమంత తన సొంత చిత్రంలో అందరికీ సమానవేతం, గౌరవం అందిస్తోందని నందినీ రెడ్డి తెలిపింది. ఈ సినిమా తర్వాత తాను సమంతతో ఓ సినిమా చేయబోతున్నానని వెల్లడించింది. అయితే అది సమంత ఓన్ బ్యానర్ లో ఉంటుందా? లేకపోతే... వేరే నిర్మాణ సంస్థ వీరితో మూవీ చేస్తుందా? అనేది తెలియాల్సి ఉంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861